# నినాదం

శనివారం 25 జూలై 2026

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


### అక్షర యోధుల ఆపద్బాంధవుడు..

# అండగా నిలిచే 'ఆధ్యుడు'

**నేడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా జన్మదినం**

**జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతర పోరాటం**

**సమాజ సేవలో విశిష్ట ముద్ర**

**నాయకత్వానికి ఆదర్శంగా నిలిచే నేతగా ప్రశంసలు**

పదవిని ప్రతిష్ఠగా కాకుండా బాధ్యతగా భావించినప్పుడు నాయకత్వానికి అసలైన అర్థం తెలుస్తుంది.జర్నలిస్టుల సమస్యను తన సమస్యగా స్వీకరించడం, ఆపదలో ఉన్న సహచరులకు ధైర్యంగా అండగా నిలవడం,సంఘ బలోపేతం కోసం నిరంతరం శ్రమించడం,ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం,సమాజ సేవలో ముందుండడం ఈ లక్షణాలన్నింటినీ తన వ్యక్తిత్వంలో మేళవించుకున్న గొప్ప నాయకుడు టీయూడబ్ల్యూజే లాయక్ పాషా.ఈ సందర్భంగా శనివారం ఆయన జన్మదినం పురస్కరించుకొని జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులు,యూనియన్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, సామాజికవేత్తలు, అభిమానులు ఆయనను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.






**వేములవాడ జూలై 24 ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్,ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ అయిన లాయక్ పాషా ప్రస్తుతం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) జాతీయ కౌన్సిల్ సభ్యుడు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు,జిల్లా అధ్యక్షుడు,జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు,వేములవాడ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

**జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం..**

జర్నలిస్టు కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ముందుగా స్పందించడం లాయక్ పాషా ప్రత్యేకత. ముఖ్యంగా జర్నలిస్టులకు ప్రమాదాలు,అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందులు,వృత్తిపరమైన సమస్యలు,ఏ పరిస్థితి ఎదురైనా సహచరులకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటారు. మీడియా అకాడమీ ద్వారా అందే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు చేరేలా స్వయంగా పర్యవేక్షించడం ఆయన సేవా నిబద్ధతకు నిదర్శనం.

**ఆపదలో భరోసా... కష్టకాలంలో చేయూత**

ఇటీవల అకాల మరణం చెందిన టీవీ9 రిపోర్టర్ గారదాసు ప్రసాద్ కుటుంబానికి అవసరమైన పత్రాలను సిద్ధం చేయించి సంక్షేమ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవడం ఆయన మానవీయ దృక్పథాన్ని చాటింది. బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా నిలిచిన తీరు జర్నలిస్టు సమాజం ప్రశంసలను అందుకుంది.

**సంఘాన్ని బలోపేతం చేసిన సమన్వయ కర్త**

జిల్లాలోని ప్రతి మండలానికి యూనియన్ కార్యకలాపాలను విస్తరించి సభ్యత్వ నమోదును విజయవంతంగా నిర్వహించారు. యువ జర్నలిస్టుల్లో సంఘ చైతన్యాన్ని పెంపొందిస్తూ,వేములవాడలో జిల్లా మహాసభను ఘనంగా నిర్వహించి మూడు జిల్లాల నాయకత్వాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడం ఆయన సమర్థ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది.

**ప్రజల పక్షాన కలం...సమాజం కోసం సేవ**

ప్రజా సమస్యలను కథనాల రూపంలో వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు వారధిగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ,చెట్ల పెంపకం,పరిశుభ్రత కార్యక్రమాలు,సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

**రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనం**

ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా భావిస్తూ వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసి అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్నారు. విభేదాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయకత్వం ఆయన ప్రత్యేకత.

**'ఆపదలో ఆదుకునే అన్న'గా చిరస్థాయి గుర్తింపు**

"సంఘం అంటే పదవి కాదు... సేవ" అనే భావనతో నిరంతరం శ్రమిస్తున్న లాయక్ పాషా జర్నలిస్టుల హక్కులు,గౌరవం,సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారు. అందుకే సహచర పాత్రికేయులు ఆయనను ప్రేమగా "ఆపదలో ఆదుకునే లాయక్ భాయ్",అక్షర యోధుల ఆపద్బాంధవుడు",జర్నలిస్టుల నాయకుడు"గా అభివర్ణిస్తుంటారు. వృత్తి విలువలను కాపాడుతూ సేవా స్ఫూర్తిని చాటుతూ యువతకు మార్గదర్శకుడిగా,సహచరులకు ధైర్యంగా అండగా నిలుస్తున్న లాయక్ పాషా మరెన్నో విజయ శిఖరాలు అధిరోహించాలని,ఆయురారోగ్యాలతో ప్రజాసేవను మరింత విస్తరించాలని జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులు,యూనియన్ నాయకులు,అభిమానులు హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# దొరగారి పల్లె.. సమస్యల మయం

**డ్రైనేజీ, నీటి సమస్యలతో ఇబ్బందులు**





**మంచిర్యాల, జులై 24(నినాదం):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 1 వ డివిజన్ దొరగారి పల్లెలో డ్రైనేజీలు లేక దుర్భరంగా మారింది. అభివృద్ధి మాటల్లోనే మిగిలి, గ్రామంలో మురుగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేక వీధులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. అడుగు బయటపెట్టాలంటే దుర్వాసన, దోమల బెడద, అపరిశుభ్ర వాతావరణం ప్రజలను నిత్యం వేధిస్తోంది. వర్షం కురిసిన ప్రతిసారీ పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. వీధులన్నీ మురుగునీటితో నిండిపోవడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల ఇళ్ల ముందే మురుగునీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావడానికే ఇబ్బంది పడుతున్నారు. మురుగునీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు ఆ నీటిలో ఆడుకోవడంతో అంటువ్యాధులు సోకే అవకాశం కూడా పెరుగుతోంది. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించినప్పటికీ సమస్య మాత్రం అలాగే కొనసాగుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది కూడా క్రమం తప్పకుండా శుభ్రత పనులు చేపట్టకపోవడంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయి. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, నిల్వ నీటిని తొలగించాలని, ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**నేతకాని వాడలో..నీటి కోసం నడవాల్సిందే..!**

దొర గారి పల్లెలో నేతకాని వాడలో 23 కుటుంబాలు జీవిస్తాయి. వారికి ఒకే ట్యాంకు ద్వారా నీటిని సరఫరా జరుగుతుంది. మోటర్ మరమ్మతుల గురైతే చాలు చేతిలో బిందెలు, భుజాన కుండలతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు నీటి కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సిన పరిస్థితి. తాగునీటి కోసం పడుతున్న ఈ కష్టాలు ఎన్నో గ్రామాల్లో నిత్యకృత్యంగా మారాయి. సరిపడా తాగునీటి వసతి లేక ప్రజలు బోర్లు, వ్యవసాయ బావులు లేదా దూరంలోని నీటి వనరులపై ఆధారపడుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ఒక బిందె నీటి కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. మహిళలు ఇంటి పనులు, పిల్లల సంరక్షణ పక్కన పెట్టి నీటి కోసం రోజూ ఎన్నో కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది. చిన్నారులు కూడా చదువుకు వెళ్లే ముందు లేదా పాఠశాల నుంచి వచ్చిన తర్వాత నీరు తీసుకురావడంలో తల్లిదండ్రులకు సహాయం చేస్తున్నారు. నీటి సమస్య వల్ల ప్రజల ఆరోగ్యం కూడా ప్రమాదంలో పడుతోంది. అందుబాటులో ఉన్న నీరు పరిశుభ్రంగా లేకపోవడంతో అనేక నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. తాగునీటి సమస్యతో గ్రామస్తుల జీవన ప్రమాణాలు రోజురోజుకూ దిగజారుతున్నాయి.ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్త బోర్లు ఏర్పాటు చేయడం, పైప్‌లైన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందినప్పుడే గ్రామీణ ప్రజల దాహార్తికి శాశ్వత పరిష్కారం లభిస్తుంది

**మిషన్ భగీరథ ఉన్న నీరు రాదు..**

నేతకాని వాడలో కొందరికి మిషన్ భగీరథ పైపులు వేసినప్పటికీ నీటి సరఫరా జరగడం లేదు. మరికొందరికి పైపులు వేయలేదు. వాటర్ ట్యాంక్ ఒకటి ఉండడంతో తరచు మరమ్మత్తులకు గురవుతుంది. దీంతో చేసేదేమీ లేక దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకొంటున్నారు. మిషన్ భగీరథ నీరు సైతం రావడం లేదు. అధికారులు స్పందించి శాశ్వత ప్రతిపాదికన ప్రతిరోజు నీరు అందేలా చర్యలు తీసుకోగలరని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజలకు మర్యాదే పోలీసుల తొలి విధి

### రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా




**మంచిర్యాల, జూలై 24 (నినాదం):** ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ప్రతి పోలీసు అధికారికి అత్యంత ముఖ్యమైన బాధ్యత అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల జోన్ పరిధిలోని తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ దేవయ్యలు పుష్పగుచ్ఛం అందించి కమిషనర్‌కు స్వాగతం పలికారు. అనంతరం పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన కమిషనర్ కార్యాలయ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ ట్రయల్ కేసుల సీడీ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ముఖ్యంగా పోక్సో వంటి అత్యంత సున్నితమైన కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నిందితులకు కఠిన శిక్షలు పడేలా ఆధారాలను పకడ్బందీగా సేకరించాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీసు అధికారి ప్రవర్తించాలని సూచించారు. నేరాల నియంత్రణ కోసం రాత్రివేళల్లో ప్రివెంటివ్ పెట్రోలింగ్, వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. సమస్యలు తలెత్తిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే గుర్తించి నివారించే చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆధునిక పోలీసింగ్‌లో సాంకేతికత కీలకమవుతున్న నేపథ్యంలో సీసీటీఎన్ఎస్, సమాచార సాంకేతికత, డిజిటల్ దర్యాప్తు పద్ధతులపై ప్రతి అధికారి పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో సాంకేతిక వినియోగం మరింత పెరుగుతుందని, ప్రమోషన్లతో బాధ్యతలు పెరిగే కొద్దీ సాంకేతిక నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషనర్‌తో మర్యాదగా, ఓర్పుతో వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి చట్ట పరిధిలో సాధ్యమైనంత సహాయం అందించాలని ఆదేశించారు. ప్రజలకు నిష్పాక్షికంగా న్యాయం చేయడమే ప్రతి పోలీసు అధికారికి అత్యున్నత బాధ్యత అని స్పష్టం చేశారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి



**మంచిర్యాల, జులై 24 (నినాదం):** నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్‌వీ విద్యార్థి విభాగం, బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో, నస్పూర్‌లో శుక్రవారం మహా ధర్నా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన కేంద్ర ప్రభుత్వం దీనికి పూర్తి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని నాయకులు నినాదాలు చేశారు. బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుల మధు కుమార్, కార్పొరేషన్ యువజన విభాగం ఇన్‌చార్జి కాటంరాజు, యువజన నాయకుడు మండల క్రాంతి మాట్లాడుతూ నీట్ లీకేజీ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల సమయంలో యువతకు కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, కానీ నిరుద్యోగ సమస్య మాత్రం రోజురోజుకూ పెరుగుతోందని విమర్శించారు. ఉద్యోగాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్‌కుమార్, మాజీ మండల అధ్యక్షుడు వంగ తిరుపతి, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, బండి రమేష్, పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, పడాల రవీందర్, ఎర్రోళ్ల నరేష్, మహమ్మద్ సాజిద్, శ్రీకాంత్, మహమ్మద్ సోహెల్, నోముల నరేందర్‌రెడ్డి, జాడి భానుచందర్, నక్క తిరుపతి, రావుల శ్రవణ్, కామర అరుణ్‌కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.


# నీట్ పేపర్ లీకేజీపై సిర్పూర్‌లో నిరసన

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 24(నినాదం) :** నీట్ పేపర్ లీకేజీ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లాలోని సిర్పూర్‌లో బుద్ధుని విగ్రహం వద్ద విద్యార్థులు, నిరుద్యోగ యువకులు శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయశాఖ పట్టభద్రుడు దుర్గం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ, సంబంధిత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన తప్పులను ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు అని, విద్యార్థులు, యువకులతో చెలగాటం ఆడొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే లాఠీచార్జ్‌కు బాధ్యులపై కేసులు నమోదు చేయాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విశాల్ తాడే మాట్లాడుతూ విద్యార్థి, యువజన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షకీల్, మాజీ ఎంపీటీసీ దుర్గం విక్రం, మాజీ సర్పంచ్ కీజర్ హుస్సేన్, వార్డు సభ్యుడు ఇఫ్ఫత్ హుస్సేన్, సీనియర్ నాయకుడు షేక్ చాంద్, పలువురు సామాజికవేత్తలు పాల్గొని విద్యార్థులు, నిరుద్యోగ యువకులకు మద్దతు తెలిపారు. మండలంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువకులు పెద్ద సంఖ్యలో హాజరై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిసింది.



### భూగర్భ జలాల సంరక్షణకు

# చర్యలు వేగవంతం చేయాలి





### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**నిర్మల్ ప్రతినిధి, జూలై 24 (నినాదం):** ప్రభుత్వ బడుల విద్యార్థులకు అందించే యూనిఫామ్ ల తయారీ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సిఎస్ సంజయ్ జాజు శుక్రవారం సాయంత్రం హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లతో యూనిఫామ్ ల తయారీ, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, జిల్లాల వారీగా స్కూల్ యూనిఫామ్ తయారీ వివరాలను సమీక్షించారు. తయారీ పూర్తయిన వెంటనే దుస్తులను పిల్లలకు అందించాలన్నారు. ఇటీవలి కురిసిన వర్షాలు, వాతావరణ పరిస్థితులపై సమీక్షించారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి జలసిరి కార్యక్రమంలో పనులను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను తెలుసుకున్నారు. రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో ఈ నెల 27, 28, 29 తేదీలలో విత్తన మేళాలు నిర్వహించాలని అన్నారు.

జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి ఈ వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో ఆయన మాట్లాడుతూ, భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి ప్రజల్లో మరింత విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. పెద్ద ఎత్తున ఫామ్ పాండ్ ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. యూనిఫామ్ ల తయారీ వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీసీలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఈవో భోజన్న, డిఎంహెచ్ఓ రాజేందర్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, సిపివో గంగారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్, నీటిపారుదల ఈఈలు సందీప్, అనిల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

### సమస్యల పరిష్కారంలో

# శ్రీరాంపూర్ ఏరియా అగ్రస్థానంలో నిలవాలి



**మంచిర్యాల, జులై 24(నినాదం):** శ్రీరాంపూర్ పర్సనల్ విభాగం ఉద్యోగుల సమస్యలు , క్లెయిమ్స్ పరిష్కారంలో సింగరేణిలోనే ప్రథమ స్థానంలో నిలపాలని డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియా పర్సనల్ విభాగం సమీక్షా సమావేశం నిర్వహించారు. జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగం డీవై పీఎంలు, సీనియర్ పీఓలతో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. పెండింగ్ ఎంక్వైరీలు, కారుణ్య నియామక ఉద్యోగాల భర్తీ ప్రక్రియ, గ్రాట్యూటీ చెల్లింపులు తదితర అంశాలపై సమీక్షించారు. అన్ని రకాల ఎంక్వైరీలను త్వరితగతిన పూర్తిచేసి వీలున్నంత త్వరగా నిర్ణయాలు తీసుకునేలా వ్యవహరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కారుణ్య నియామక ఉద్యోగాల కల్పనలో సైతం ఎలాంటి తాత్సారం లేకుండా వీలున్నంత త్వరగా బాధితులకు ఉద్యోగం లేదా ఇతర బెనిఫిట్స్ అందేలా చూడాలని కోరారు. వీటితో పాటు రిటైర్డ్ ఉద్యోగుల గ్రాట్యూటీ , ఇతర టెర్మినల్ బెనిఫిట్స్ విషయంలోనూ నిబద్ధతతో చెల్లింపులు జరిగేలా సహకరించాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీవై పీఎంలు రాజేష్, క్రాంతి కుమార్, కిరణ్ కుమార్ లు , సీనియర్ పీఓ మురళి, సంక్షేమ అధికారులు సంతన్, వెంకన్న, హరికృష్ణ, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

### చింతలమానేపల్లి జీపీలో

# ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ



**చింతలమానేపల్లి, జులై 24(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల కేంద్ర గ్రామపంచాయతీలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణీ చేశారు. సర్పంచ్ మేకల పోషక్క ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన మొక్కలను ప్రతి ఇంటి వద్ద నాటి సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. అలాగే ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో మురుగు నీరు, వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. "ఇంటి పరిశుభ్రతే ఊరి పరిశుభ్రత" అనే భావనతో ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ పరిశుభ్రత పాటించి, నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హరితహారం కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయడంతో పాటు పంపిణీ చేసిన ప్రతి మొక్కను సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. హరితహారం లక్ష్యాల సాధనకు ప్రజల సహకారం ఎంతో అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

శనివారం, తెలంగాణ
25 జులై 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## ఆత్మకూరులో జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం



**అమరచింత, జూలై 24, (నినాదం):** పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జూనియర్ కళాశాలల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాఘవ, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జుబేర్ ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల తరగతులను బహిష్కరించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ చౌరస్తా వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యా వ్యవస్థను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గత 2016 నుండి నేటి వరకు 150 సార్లు పేపర్లు లీక్ అయ్యాయని ఆరోపించారు. పోటీ పరీక్షల పేపర్లను లీక్ చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్రంలోని విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ప్రొటెస్ట్ చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడానికి వారు తీవ్రంగా ఖండించారు. విద్యార్థులపై ఇలాంటి చారి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్‌లు సరికాదు

బోయిని మొగులప్ప భాజపా మండల ప్రధాన కార్యదర్శి




**కొడంగల్, జులై 24(నినాదం):** భాజపా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన రాహుల్ గాంధీ దిష్టబొమ్మ దహనం కార్యక్రమాన్ని పసిగట్టిన కొడంగల్ పోలీసులు మండలంలోని భాజపా నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బోయిని మొగులప్ప మాట్లాడుతూ అక్రమ అరెస్ట్ లు సరికాదని హెచ్చరించారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరగుతున్న నిరసనలో విద్యార్థుల ముసుగులో రాహుల్ గాంధీ దేశ వినాశనానికీ పాల్పడుతున్నాడనీ ఆరోపించారు. ఈకార్యక్రమంలో సర్వేష్, పాండు, శ్రీను, మహేష్, సాయి, దత్తాత్రేయ, పరమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


## నీట్ పేపర్ లీకేజీపై భగ్గుమన్న విద్యార్థి నేతలు

విద్యాసంస్థల బంద్ విజయవంతం



**ఆమనగల్లు, జూలై 24(నినాదం):** ఆమనగల్లు లో ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా కొనసాగింది. నీట్ పేపర్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఎన్టిఎ రద్దు చేయాలని ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి యండి ఫరీద్ డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీపై నిర్బంధ చర్యలను ఖండించిన నాయకులు, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో పలువురు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**గుండాల, జూలై 24 (నినాదం):** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు ఒకరికి ఒకరు కేక్ తినిపించుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు సూచన మేరకు మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, యువత సాధికారత, ఐటీ రంగ విస్తరణ, పారిశ్రామిక ప్రగతికి కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రతి ఏడాది కేటీఆర్ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పార్టీ ఆనవాయితీగా కొనసాగుతోందని నాయకులు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని కేటీఆర్ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం సందర్భంగా పార్టీ ఐక్యతను చాటుతూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి టి. రాము, యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పార్టీ ముఖ్య నాయకులు జాడి ప్రభాకర్, తాటి కృష్ణ, పొంబోయిన సుధాకర్, బొమ్మెర్ల శ్రీను, గోగ్గల రమేష్, బొమ్మర్ల పద్మారావు, బొమ్మెర్ల సతీష్, గాంధార్ల కిరణ్, గుగులోతు కాలు, జి. రాంబాబు, బొమ్మెర కృష్ణ, గుగులోతు వీరు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బీజేపీ పోరాటం

జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**లక్ష్మీదేవిపల్లి జూలై 24 (నినాదం):** రాష్ట్రంలోని విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు. కొత్తగూడెం మండలం లక్ష్మీదేవిపల్లిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ. 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఇందులో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 3,500 కోట్లు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 11,500 కోట్ల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. బకాయిలు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నాయని, దీంతో అనేక కుటుంబాలు అప్పుల పాలవుతూ విద్యార్థుల చదువులు మధ్యలోనే నిలిచిపోయే పరిస్థితులు



ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ఢిల్లీలో గత ఐదు రోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలను ప్రస్తావిస్తూ, విద్యార్థుల ముసుగులో విదేశీయులు, దేశద్రోహులు, సంఘవిద్రోహులు, హిందూ మత వ్యతిరేక శక్తులు చేరి అల్లర్లకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని,



లేనిపక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, జిల్లా కార్యదర్శి పుణ్య నాయక్, మీడియా కన్వీనర్ రామారావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, యువ మోర్చా అధ్యక్షుడు జుజ్జూరు మోహనకృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాకేష్‌బాబు, ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు స్వాతి, చుంచుపల్లి మండలాధ్యక్షుడు బలగం శ్రీధర్, లక్ష్మీదేవి పల్లి మండలాధ్యక్షుడు నవీన్, పాల్వంచ మండల అధ్యక్షుడు రాపాక రమేష్, బీజేవైఎం సభ్యులు వంశీ, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత సామాజిక వర్గాలకు అన్ని రంగాల్లో 15% శాతం రిజర్వేషన్ కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు
- తెలంగాణ రాష్ట్రంలో దళితులకు రాజకీయ అవకాశాలు పెంచాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం

**లక్ష్మీదేవిపల్లి జూలై 24(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని దళిత అభ్యర్థులకు 15% రిజర్వేషన్లు అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చాపలమడుగు రాకేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ బీజేపీ ఎస్సీమోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ సూచన మేరకు ఈ వినతిపత్రాన్ని అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2009లో ఎస్సీ జనాభా కి అనుగుణంగా రిజర్వేషన్లు వర్తింపజేసిందని తెలిపారు. అలాగే2026 లో కూడా ఎస్సీ జనాభా కి అనుగుణంగా రిజర్వేషన్లు వర్తింపజేయాలని నిర్ణయించిందన్నారు. తద్వారా ఎస్సీ సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో అమలు చేస్తున్న పాలసీ ప్రకారం. ఎస్సీలకు 15% రిజర్వేషన్లు రాజకీయరంగంలో వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం అంతా ఇదే పాలసీ అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తుందని వివరించారు. భారత రాజ్యాంగం సామాజిక న్యాయం, సమానత్వం, బలహీన వర్గాల సాధికారతను లక్ష్యంగా చేసుకొని రూపొందించబడిందన్నారు. రాష్ట్రంలో దళిత జనాభాకు అనుగుణంగా



రాజకీయ ప్రాతినిధ్యం లభించాలంటే 15% రిజర్వేషన్లు సముచితంగా అమలు చేయడం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. రాజకీయ రంగంలో తగిన ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా దళితుల సమస్యలు ప్రజాప్రతినిధుల ద్వారా సమర్థవంతంగా ప్రభుత్వ దృష్టికి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా సామాజిక న్యాయం సాధించడానికి దోహదపడుతుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అందువల్ల, తెలంగాణ రాష్ట్రంలో దళితులకు రాబోయే అన్ని ఎన్నికల్లో 15% రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టరు ద్వారా సిఫార్సు చేయవలసిందిగా తెలియజేయ్యడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కర్యదర్శి జటోత్ వెంకన్న నాయక్, మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రీ, చుంచుపల్లి మండల అధ్యక్షులు బలగం శ్రీధర్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, మంగిలాల్, ఎస్సీ మోర్చ నాయకులు చంటి, సాత్విక్, మనీష్, రాజీవ్, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నేటి నుండి గీతా పారాయణం

**వికారాబాద్ జూలై 24(నినాదం ):** వికారాబాద్లో నేటి నుండి గీతా పారాయణం నిర్వహిస్తున్నట్లు గీతా వాహిని అధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ టి. శ్రీదేవి తెలిపారు. వికారాబాద్ పట్టణంలో గీతా వాహిని సభ్యులతో కలిసి ఆమె మాట్లాడుతూ, మొదటి రోజు 25వ తేదీ శనివారం అనంతగిరిలోని అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో నిర్వహిస్తామన్నారు. 26న వెంకటేశ్వర కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో, 27న మదన్ పల్లి లోని సంగమేశ్వర ఆలయంలో, 28న ఆలంపల్లి లోని బోనమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా 29న న్యూ గంజ్ లోని హనుమాన్ మందిరంలో , 30న రామయ్యగూడ (ఎంఐజి)లోని హనుమాన్ దేవాలయంలో, 31న ఎన్నెపల్లి లోని కార్తికేయ కాలనీ లోని వీర శైవ బసవ భవనంలో నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు మొదటి తేదీన కొత్రేపల్లి లోని హనుమాన్ దేవాలయం లో, రెండో తేదీన చివరగా మారుతీ నగర్ లోని వైభవ లక్ష్మి ఆలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గీతా వాహిని ప్రధాన కార్యదర్శి జయశ్రీ మాట్లాడుతూ, గత 9 సంవత్సరాల నుండి గీతా పారాయణం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఆషాడ మాసంలో 9 రోజుల



పాటు గీతా పారాయణం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గీతా వాహిని ఉపాధ్యక్షురాలు కె. విజయలక్ష్మి, సభ్యులు ఎస్ మాధవి, ఆర్ ఝాన్సీ రాణి, పి వరలక్ష్మి, ఎల్ సరళ, కె నీరజ, పి సంజీవరాణి, ఎం స్వాతి, పి నాగరాణి, ఎం జ్యోత్స్న, ఆర్ లక్ష్మి, పి రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో ఎక్సైజ్ వేలం

వాహనాలు విక్రయం, నాటుసారా ధ్వంసం



**ఆమనగల్లు, జూలై 24(నినాదం ):** ఆమనగల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను, నాటుసారా, నల్ల బెల్లం, పటిక మద్యం బాటిళ్లను ఎక్సైజ్ అధికారులు వేలం వేసి, ధ్వంసం చేశారు. ఎక్సైజ్ వేలం రంగారెడ్డి డివిజన్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు, సిఐ బద్యనాథ్ చౌహాన్ ఆధ్వర్యంలో డిపిఈఓ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. వేలంలో ప్రభుత్వ నిర్ణీత ధర రూ. 89,000/- కాగా, అత్యధికంగా రూ. 1,22,130/- పలికింది. మొత్తం 34 కేసులకు సంబంధించిన 88. 7 లీటర్ల నాటుసారా, 3283 కేజీల నల్ల బెల్లం, 348. 4 కేజీల అల్లం, 4. 1 లీటర్ల మద్యం, 5. 2 లీటర్ల బీరును ఆమనగల్లు సురసముద్ర చెరువులో ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్యూచర్ సిటీ ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కృష్ణ ప్రసాద్, ఎస్ఐ అరుణ్ కుమార్, ఎస్ఐ స్వప్న, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## గుండాలలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

నీట్ వ్యవహారంపై కేంద్రాన్ని నిలదీసిన విద్యార్థి సంఘాలు



**గుండాల, జూలై 24 (నినాదం):** నీట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్‌ను ఖండిస్తూ గుండాలలో శుక్రవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ, పీవైఎల్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే షాహిద్, పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రేమ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు బొబ్బిలి పవన్ కళ్యాణ్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి పర్శిక రవి, జిల్లా అధ్యక్షుడు పూణె మంగయ్య మాట్లాడుతూ, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్‌కు సంబంధించిన సమస్యలపై న్యాయం కోరుతూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు విమర్శించారు. నీట్ వ్యవహారంలో జరిగిన పరిణామాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, నీట్ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు వారు పేర్కొన్న కారణాల వల్ల మరణించిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 1 కోటి నష్టపరిహారం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, యువజనులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించినందుకు సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే దేశవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్కే నాసిర్, యశ్వంత్, షబ్బీర్, అజ్మత్, పీడీఎస్‌యూ నాయకులు షాహిద్, రాహుల్, హర్ష, రామకృష్ణ, పీవైఎల్ నాయకులు సనప కుమార్, కల్తీ సుదర్శన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అణచివేతకు వ్యతిరేకంగా ఇందిరా పార్క్ ధర్నాలో పాల్గొన్న గోలి శ్రీనివాస్ రెడ్డి



**ఆమనగల్లు, జూలై 24(నినాదం):** ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న అణచివేత, దమనకాండ విధానాలను నిరసిస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

శనివారం, తెలంగాణ
25 జులై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## నీట్ పేపర్ లీక్ నిరసనలో భాగంగా...
## ప్రభుత్వ పాఠశాలల బంద్



**కోహెడ, జూలై 24 (నినాదం) :** నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తూ AIYF,AISF విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహించారు. బంద్‌లో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను విద్యార్థి సంఘాల నాయకులు బంద్ చేయించారు. నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అలాగే, ఈ అంశంపై నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కందుకూరి మహేష్, చిట్యాల రాజు, అందే స్వామి, చోటు, రాకేష్, రమేష్, సాగర్ తదితర విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు- అప్రమత్తంగా ఉండండి

### టీజీఎస్ ఆర్టీసీ అద్దె బస్సు యజమానులకు యాజమాన్యం విజ్ఞప్తి.
### ప్రభుత్వ ఆదేశాల మేరకే పారదర్శక నిర్ణయాలు,
### అసత్య ప్రచారాలు నమ్మకూడదు.



**కుత్బుల్లాపూర్, జూలై 24 (నినాదం):** టీజీఎస్ ఆర్టీసీ పరిధిలో సేవలు అందిస్తున్న అద్దె బస్సు యజమానులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. ఆర్టీసీలో అద్దె బస్సుల కొనసాగింపు, నిర్వహణకు సంబంధించిన అన్ని నిర్ణయాలు ప్రభుత్వ ఆదేశాలకు, సంస్థ నిబంధనలకు లోబడి అత్యంత పారదర్శకంగా తీసుకోబడతాయని తెలిపింది. యజమానులు ఎటువంటి అభద్రతాభావానికి గురికావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో కొందరు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అద్దె బస్సు యజమానులను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు వ్యాప్తి చేయడంతో పాటు ప్రభుత్వం, ఆర్టీసీ లో అధికారులను మేనేజ్ చేయడానికి డబ్బు అవసరమని, అద్దె బస్సు యజమానుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నట్లు యాజమాన్యం దృష్టికి వచ్చింది. ఇటువంటి వదంతులు, దుష్ప్రచారాల వల్ల యజమానుల ప్రయోజనాలకే తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉందని టిజిఎస్ ఆర్టీసీ వి సి, ఎండి వై నాగిరెడ్డి హెచ్చరించారు. ఆర్టీసీలో అన్ని నిర్ణయాలు అత్యంత పారదర్శకంగా తీసుకోవడం జరుగుతుందని, అద్దె బస్సు యజమానులందరూ అప్రమత్తంగా ఉండాలని, అనధికారిక ప్రచారాలను, సంఘాల మాటలను నమ్మి ఎవరూ మోసపోవద్దని సవినయంగా కోరారు. సంస్థ అధికారికంగా విడుదల చేసే సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా పరిగణించాలని సూచించారు. అనవసర ప్రచారాలకు లొంగి సంస్థ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే దానికి సంబంధిత వ్యక్తులే బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుచేస్తూ, ప్రశాంత వాతావరణంలో సంస్థతో సహకరించాలని టీజీఎస్ ఆర్టీసీ ఎండి వై నాగిరెడ్డి కోరారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన
## మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు, జూలై 24 (నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పెబ్బేరు మున్సిపాలిటీ నాలుగో వార్డులోని లబ్ధిదారురాలు ముంత గోవిందమ్మ ఇంటి నిర్మాణానికి శుక్రవారం మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, నాలుగో వార్డు కౌన్సిలర్ జమ్మలమ్మ, వార్డు ఆఫీసర్ జి. విష్ణు, స్థానిక నాయకులు పెద్ద రాముడు, రాజశేఖర్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా స్ఫూర్తితో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు..

### మొక్కలు నాటిన బీఆర్ఎస్ యువజన నాయకులు



**అశ్వాపురం, జూలై 24(నినాదం):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అశ్వాపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువజన నాయకులు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి డివైడర్‌పై వివిధ రకాల మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. అనంతరం కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ మాట్లాడుతూ, కేటీఆర్ పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా మొక్కలు నాటి జన్మదినాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు చల్లా రాజేష్, నాయకులు నజీర్ సోను, చెట్టుపల్లి శేఖర్, మురికిపూడి అశోక్, అరసవల్లి పవన్, జరుప్పుల నరేష్, మడిపల్లి రమేష్, కొమ్ము రాంబాబు, మందా రాంబాబు, కొమ్ము వెంకన్న, తోకల వెంకటేశ్వర్లు తదితర బీఆర్ఎస్ యువజన నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**గుండాల, జూలై 24 (నినాదం):** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు ఒకరికి ఒకరు కేక్ తినిపించుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు సూచన మేరకు మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, యువత సాధికారత, ఐటీ రంగ విస్తరణ, పారిశ్రామిక ప్రగతికి కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రతి ఏడాది కేటీఆర్ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పార్టీ ఆనవాయితీగా కొనసాగుతోందని నాయకులు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని కేటీఆర్ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం సందర్భంగా పార్టీ ఐక్యతను చాటుతూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి టి. రాము, యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పార్టీ ముఖ్య నాయకులు జాడి ప్రభాకర్, తాటి కృష్ణ, పొంబోయిన సుధాకర్, బొమ్మెర్ల శ్రీను, గోగ్గల రమేష్, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర్ల సతీష్, గాంధార్ల కిరణ్, గుగులోతు కాలు, జి. రాంబాబు, బొమ్మెర కృష్ణ, గుగులోతు వీరు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురంలో విజయవంతమైన విద్యాసంస్థల బంద్

### నీట్ లీకేజీ ఘటనపై సమగ్రవిచారణ జరపాలి.. ఏఐఎస్ఎఫ్ డిమాండ్



**అశ్వాపురం, జూలై 24(నినాదం):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ (యూజీ) పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఇచ్చిన విద్యా సంస్థల బంద్ పిలుపు విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఈనపల్లి పవన్ సాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ జరగడం దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసిందని అన్నారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించి, కుట్రలో పాల్గొన్న వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శకమైన, విశ్వసనీయమైన పరీక్షల నిర్వహణ వ్యవస్థను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపార వస్తువుగా కాకుండా ప్రతి విద్యార్థి హక్కుగా గుర్తించి, వారి భవిష్యత్తును పరిరక్షించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతాయని ఈనపల్లి పవన్ సాయి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, మండల నాయకులు ఈనపల్లి గణేష్, ఉపేందర్, నిఖిల్, గజినీ, కార్తీక్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన తహసీల్దార్ మద్దినేని మురళిని కలిసిన

## ప్రజాప్రెస్ క్లబ్ కార్యవర్గం..



**శాలువాతో ఘన సత్కారం...**

**దమ్మపేట, జూలై 24(నినాదం):** మండలంలో ఇటీవల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన గ్రూప్-1 అధికారి ట్రైని కలెక్టర్ మద్దినేని మురళిని స్థానిక ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్కే దస్తగీర్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులతో కలిసి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన తహసీల్దార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్కే దస్తగీర్ మాట్లాడుతూ.. ఒక సాధారణ కానిస్టేబుల్ స్థాయి నుండి కష్టపడి చదివి, పట్టుదలతో గ్రూప్-1 సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన మద్దినేని మురళి ప్రస్థానం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతమైన దమ్మపేట మండలంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నిరుపేద ఆదివాసీల, రైతుల భూ సమస్యలను పరిష్కరించడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. పారదర్శకమైన, నిజాయితీతో కూడిన సేవలను అందిస్తూ మండల ప్రజల మనసులు గెలుచుకోవాలని, ఈ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.



**తహసీల్దార్ మద్దినేని మురళి స్పందిస్తూ..**

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతలు, ప్రభుత్వ నిబంధనలకు లోబడి పారదర్శకమైన పరిపాలన అందించడానికి తమ వంతు కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా సహకారం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రెస్ క్లబ్ వైస్ చైర్మన్ మేకల ఉపేంద్ర, ట్రెజరర్ నీలం రాజేశ్వరి, కార్యదర్శి నడ్డి సాయికుమార్, ప్రచార కార్యదర్శి ఎండి సాలర్, పందూరి కిరణ్, తాళ్ల సాయికృష్ణ, ఎస్కే ఖాసీం, ఎస్కే ఇమ్రాన్ నజీర్, బేతి ఆనంద్, బొబ్బిలి రాకేష్, బొబ్బిలి శివాజీ, చాడే శ్రీనివాసరావు, శిలారపు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పెబ్బేరు సంతలో కోట్ల రూపాయల గోల్‌మాల్

## టెండర్ లేకుండానే సంత వసూళ్లు



**పెబ్బేరు, జూలై 24 (నినాదం) :** పెబ్బేరు వారాంతపు సంతలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ, 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు పురపాలక సంఘం టెండర్ నిర్వహించకపోయినా కొందరు కాంట్రాక్టర్లు పురపాలక సంఘం పేరుతో రసీదులు ముద్రించి, అధికారులకు సంబంధంలేకుండా సంతలో అక్రమంగా రుసుములు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి శనివారం జరిగే వారాంతపు సంతలో రోజుకు రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని, గత ఏడాదిన్నర కాలంలో సుమారు రూ.10.82 కోట్ల మేర వసూళ్లు జరిగినట్లు పేర్కొన్నారు. ఇందులో పురపాలక సంఘానికి జమ కావాల్సిన సుమారు రూ.5.50 కోట్లు ప్రభుత్వ ఖజానాకు చేరకుండా దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు. సంత నిర్వహణ పేరుతో భారీ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే విచారణ జరిపి, ప్రభుత్వానికి నష్టం కలిగించిన మొత్తాన్ని పూర్తిగా రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు సీపీఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులను కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మండ్ల రాజు, జిల్లా కమిటీ సభ్యుడు పరమేశ్వర చారి, మాజీ ఎంపీటీసీ జి. బాలయ్య, పార్టీ నాయకులు ఊసన్న, మన్యం తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు..



**అశ్వాపురం, జూలై 24:** (నినాదం) తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలను అశ్వాపురం మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే లిలిరేగా కాంతారావు ఆదేశాల మేరకు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి, కొల్లు మల్లారెడ్డిలిలి, ఈదర సత్యనారాయణ, దైదా నారాయణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, చిలక వెంకటరమయ్య, మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, గొల్లగూడెం సర్పంచ్ కోండ్రు సోమయ్య, కల్యాణపురం సర్పంచ్ లకావత్ రామారావు, నెల్లిపాక సర్పంచ్ మండ్రు రామకృష్ణ, ఆనందాపురం సర్పంచ్ ముర్రం సమయ్య, ఉపసర్పంచ్‌లు చల్లా రాజేష్(మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు), గాడిద మహేష్, నాయకులు గుంపెన శ్రీను, గొర్రెముచ్చు వెంకటరమణ, కదారి వేణు, మందా హుస్సేన్, నజీర్ సోను, శెట్టిపల్లి శేఖర్, మురికిపూడి అశోక్, నరేష్, పవన్ తదితర నాయకులు, యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టికి వినతి

### కనకం సూరిబాబు



**కొత్తగూడెం జూలై 24 (నినాదం):** కొత్తగూడెం ప్రాంతంలో విస్తరిస్తున్న రాపిడో (రాపిడి ) వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కనకం సూరిబాబు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో వినతిపత్రం అందజేశారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నాడు కొత్తగూడెంకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రిని బంగ్లోస్ విశ్రాంతి భవన్‌లో కలిసి, రాపిడో వ్యవస్థ కారణంగా స్థానిక ఆటో డ్రైవర్లు తీవ్ర ఉపాధి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని సూరిబాబు వివరించారు. ఇప్పటికే పెరుగుతున్న ఇంధన ధరలు, వాహనాల నిర్వహణ ఖర్చులు, ఫైనాన్స్ రుణాల భారం వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లకు రాపిడో వ్యవస్థ మరింత నష్టాన్ని కలిగిస్తోందని ఆయన తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలను శ్రద్ధగా విన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు కనకం సూరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చల్లంగి శ్రీనివాస్, నాయకులు రాజు, సర్వయ్య, రమేష్, శ్రీనివాస్, మౌలాలి, గట్టయ్య, పాషా, గంగులు తదితరులు పాల్గొన్నారు.

## మరకత శ్రీ లక్ష్మీ గణపతికి విశేష పూజలు



**అల్వాల్, జూలై 24 ( నినాదం):** కానాజిగూడ డైరీ రోడ్లో వెలసినమరకత శుక్రవారం సువర్ణ పుష్పార్చన గావించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఆలయ అభివృద్ధికి భక్తుల సహాయ సహకారాలు అందించాలని భక్తులను కోరారు అన్న ప్రసాద వితరణకు విరాళాలు వస్తు రూపేనా ధన రూపేనా అందించవచ్చని భక్తులను కోరారు

## నేలకొండపల్లిలో
## విద్యా సంస్థల బంద్ ప్రశాంతం..



**పాలేరు జూలై 24( నినాదం):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలోని గ్రామాల్లో విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు పిలుపు మేరకు యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ లో ఆయా పాఠశాలకు వెళ్లి బంద్ విజయవంతం చేయాలని కోరారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీ వివాదానికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు..అదే విధంగా విద్యార్థులకు తరుపున ప్రశ్నించే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు... కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.. కోనాయిగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటేశ్వర్లు చెరుకుపల్లి రాజేష్, మందడి నాగ శ్రీను, నరసింహారావు, కాస్తల నాగరాజు, కొత్తపల్లి నవీన్, కర్ల అశోక్, అనం వెంకట్ రెడ్డి, బోయిన కొండలు, వడ్లమూడి నరసయ్య, మేకల అర్జున్, తోట సురేష్, కుమ్మరి నాగమణి తదితరులు పాల్గొన్నారు. కోరుట్లగూడెంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు జెర్రీ పోతుల అంజనీ,నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ
## సర్వసభ్య సమావేశం..



**పాలేరు జూలై 24( నినాదం):** నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం చైర్మన్ వెన్నపూసల సీతారాములు అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో మూడు నెలల ఆదాయం ఖర్చులు మార్కెట్ సెక్రటరీ శ్రీమతి వీ నాగేశ్వరి చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తూ రైతులు అందరికీ అందుబాటులో ఉండేందుకు రెండు గోదాములు నిర్మించడానికి ప్రపోజల్ చేసినారు ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు సూరేపల్లి రవి మొక్క ఉపేంద్ర చాట్ల సత్యనారాయణ తిప్పని సరోజిని బానోత్ సైదా నాయక్ పిఏసి చైర్మన్ తన్నీరు కృష్ణయ్య సీతయ్య మీసా నాగేశ్వరావు, మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

శనివారం, తెలంగాణ
25 జులై 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## వెంకటాపురంలో ఇంటింటికి మొక్కల పంపిణీ



**తొర్రూరు, జూలై 24(నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మండలం వెంకటాపురం గ్రామం లో గ్రామ సర్పంచ్ ధరావత్ విజయ రవి ఆధ్వర్యంలో పచ్చదనంపరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఉప సర్పంచ్ మొగుళ్ళ లింగన్న తో కలిసిగ్రామంలోని ప్రతి ఇంటికి ఒక మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని,మొక్కలే జీవకోటికి ప్రాణదారం అని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూమొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అన్నారు. గ్రామఅభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గడ్డం లక్ష్మి మృతికి మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ నివాళి



**భీమదేవరపల్లి జూలై 24 (నినాదం):** హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ వ్యక్తిగత సహాయకుడు గడ్డం మోహన్ తల్లి శ్రీమతి గడ్డం లక్ష్మి మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం లక్ష్మి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ధర్మారం గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని గడ్డం లక్ష్మికి ఘనంగా నివాళు లర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## టీఎస్ యుపిఎస్ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభం



**వలిగొండ, జూలై 24 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు ఎంఈఓ సుంకోజు భాస్కర్ ఆధ్వర్యంలో టీఎస్ యుపిఎస్ ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ తరగతుల ఏర్పాటు చేసిన కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ నాయక్ పాల్గొని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ఈ శిక్షణ ద్వారా బోధన నైపుణ్యాలు మరింత మెరుగుపడి విద్యార్థుల అభ్యాస స్థాయిలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. వలిగొండ మండలంలోని టీఎస్ యుపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులకు మూడు రోజుల ఫౌండేషనల్ లెర్నింగ్ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) రీమిడీయేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంధని, ఈ శిక్షణ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్ గా ఎంఈఓ వ్యవహరిస్తున్నారని, ఈ శిక్షణలో భాగంగా ఆలకుంట్ల శ్రీనివాస్, కృష్ణమూర్తి, రమేష్‌లు వనరుల వ్యక్తులుగా పాల్గొని తెలుగు, ఆంగ్లం, గణిత బోధనలో సమర్థవంతమైన బోధన పద్ధతులు రీమిడీయేషన్ వ్యూహాలు విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నారని తెలిపారు.

## రామేశ్వర్‌పల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం..

## రూ.5 లక్షలతో పనుల ప్రారంభం



**భిక్కనూరు, జూలై 24 (నినాదం):** భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లి గ్రామంలో రూ. 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఎంపీ ప్రత్యేక నిధుల ద్వారా మంజూరైన నిధులతో ఈ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని శ్రీ రామాలయ నిర్మాణం తుది దశకు చేరుకుని త్వరలో ప్రతిష్ఠాపన జరగనున్న నేపథ్యంలో, ఆలయ ప్రాంగణంలోని రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పూర్తిగా దెబ్బతింది. ఈ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కార్ ప్రత్యేక నిధుల నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేయించగా, ఆ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు గ్రామ అవసరాన్ని గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ గొల్లపల్లి వినోద్ కుమార్ గౌడ్, వీడీసీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి, వార్డు సభ్యుడు శశికుమార్, గ్రామ కార్యదర్శి శ్యామ్, నాయకులు నాగర్తి మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవు

### మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మత్తమాల భాగ్యవతి



**కామారెడ్డిప్రతినిధి, జూలై 24(నినాదం):** పరిసరాల పరిశుభ్రతతో ఎలాంటి వ్యాధులు దరి చేరకుండా చెక్ పెట్టవచ్చని, ఎల్లారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మత్తమాల భాగ్యవతి అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలో పలు వార్డుల్లో "ఫ్రైడే -- డ్రైడే" కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని 7వ వార్డులో చైర్ పర్సన్ మున్సిపల్ కమిషనర్ జె. జగ్జీవన్ , వార్డు అధికారులు, సిబ్బందితో కలిసి వార్డులో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దోమ లార్వా దశలు ఉన్న నీటి వనరులను తొలగించారు. ప్రతి ఇంటిలో నిల్వ ఉంచిన నీటి వనరులను తప్పనిసరిగా మూతలు పెట్టి ఉంచాలని, దోమలు గుడ్లు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. టైర్లు, ఖాళీ కుండీలలో ఉన్న పాత నీటిని తొలగించి, కొట్టనీటిని నింపాలని సూచించి, స్వయంగా కుండీలో నీ నీటిని చైర్ పర్సన్ తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మత్తమాల భాగ్యవతి మాట్లాడుతూ.... ప్రజలు తమ ఇంటి తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు రావని అన్నారు. మున్సిపల్ వారి చెత్త బండిలో ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి వేయాలని, రోడ్లపై వేయరాదని తెలిపారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండాతగిన జాగ్రత్తలు తీసుకో వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఫ్రైడే డ్రైడే గా పాటిద్దాం.... దోమలను నివారిద్దాం... అని పిలుపు నిచ్చారు. అలాగే 2వ వార్డులో కౌన్సిలర్ తమ్మల గాయత్రి , 6వ వార్డులో కౌన్సిలర్ సయ్యద్ గఫార్ లు కాలనీ ప్రజలకు డ్రైడే...ఫ్రైడే గురించి వివరించారు.



పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజశీ

అలాగే 8వ వార్డులో కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా సైతం కాలనీ వాసులకు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతోందని అన్నారు. పిదప కమిషనర్ మాట్లాడు తూ.... ప్రజలు స్వచ్ఛ మున్సిపాలిటీ కోసం భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

**ఇంకుడు గుంతలు నిర్మిద్దాం...వాన నీటిని ఒడిసి పట్టుదాం**

తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృశ్య నీటి ఎద్దడి తలెత్తకుండా రెయిన్ రూఫ్ హార్వెస్టింగ్ లో భాగంగా ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకుని, వాన నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంచుదాం అని కమిషనర్ జగ్జీవన్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మత్తమాల భాగ్యవతి, కౌన్సిలర్లు సిద్ధి శ్రీధర్ గుప్తా, సయ్యద్ గఫార్, తమ్మల గాయత్రి, ఆశావర్కర్లు, కాలనీ వాసులు,పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీపీఎం



**తల్లాడ, జూలై 24(నినాదం ):** సీపీఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లాడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాల్లోసర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ మాట్లాడుతూ తల్లాడ మండలంలో సుమారు 60 వేల మంది జనాభా ఉండగా, మండల విస్తీర్ణం అధికంగా ఉండటంతో ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని అన్నారు. దీంతో అనేక మంది ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందనిపేర్కొన్నారు. మండలానికి మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సర్వేలో రెండు డాక్టర్ పోస్టులకు గాను ఒక్క డాక్టర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. అలాగే ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టు, ఇతర టెక్నికల్, నాన్-టెక్నికల్ పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదన్నారు. ప్రతిరోజూ 100 నుంచి 150 మంది వరకు రోగులు ఆసుపత్రికి వస్తున్నప్పటికీ, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని చెప్పారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మధుమేహ రోగులకు అవసరమైన ఇన్సులిన్ కొరత ఉందని, అన్ని రకాల మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తల్లాడలోని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పోస్టు ఖాళీగా ఉండటంతో ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని, వెంటనే వైద్యుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో సీపీఎం తల్లాడ మండల కార్యదర్శి అయినాలరా మలింగేశ్వరరావు, పులికృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, రాజబోయిన సైదులు, వంగూరు సుందర్‌రావు, కిషోర్, నరసింహారావు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నా

# భీమదేవరపల్లి మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**భీమదేవరపల్లి జూలై 24 (నినాదం):** నీట్ పేపర్ లీక్ ఘటనపై ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రజాతీయ విద్యార్థి సంఘం పిలుపు మేరకు భీమదేవరపల్లి మండలంలోని అన్ని విద్యాసంస్థల బంద్ శుక్రవారం విజయవంతంగా జరిగింది. జాతీయ విద్యార్థి సంఘం, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలను బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ ఘటన దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందని, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి పక్షాన నిలబడతామని తెలిపారు. పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు, మంత్రి రాజీనామా చేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్



యాదవ్, జాతీయ విద్యార్థి సంఘం నాయకుడు ఆదరి మహేందర్ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు చిట్కూరి అనిల్, గుడిగందుల రాజు, ఆదరి రాజేందర్ యాదవ్, గిరబోయిన అఖిల్ యాదవ్, చిట్కూరి నితిన్, తాళ్ల అరవింద్ గౌడ్, మర్రి దేవరాజు, వేణు, నిఖిల్, తాళ్లపల్లి ప్రవీణ్, తాళ్ల అరవింద్, చిట్టంపల్లి స్వామి, లడ్డ, కూకట్ల కౌశిక్ యాదవ్ తదితరులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# నిధులు మంజూరు చేయించిన కొలను హనుమంత రెడ్డి

### కొలన్ హన్మంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన క్రైస్తవ సంఘ నాయకులు

**కుత్బుల్లాపూర్, జూలై 24 (నినాదం):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని క్రైస్తవ స్మృతి వనాల (క్రిస్టియన్ బురియల్ (గ్రౌండ్స్) అభివృద్ధి, సుందరీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి రూ. 126. 75 లక్షల పరిపాలనా అనుమతులు మంజూరు చేయించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన క్రైస్తవ సంఘ ప్రతినిధులు, సంఘ పెద్దలు శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, క్రైస్తవ సోదర సోదరీమణుల అవసరాలకు అనుగుణంగా స్మృతి వనాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం అధ్యక్షులు సిద్దునోళ్ళ సంజీవ్ రెడ్డి,రేవ్ గోడి శేఖర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కల్లోజి రవి కుమార్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గౌట్ కోఆర్డినేటర్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, ప్రెసిడెంట్, సెక్రటరీస్ పాస్టర్స్ క్రిస్టియన్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**నారాయణపేట ప్రతినిధి, జూలై 24, (నినాదం):** రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట తారక రామారావు 50వ జన్మదిన వేడుకలు నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాల యం లో పట్టణ అధ్యక్షులు విజయ్ సాగర్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేస్తూ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు నారాయణపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వ హించుకో వడం జరిగిందని అన్నారు. ఈ సంద ర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లా డుతూ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం నిత్యం పనిచేసే నాయకుడు కేటీఆర్, అధికారంలో ఉన్న ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తి చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వానికి నిరంతరం గుర్తు చేసి ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో నారాయణపేట నియోజక వర్గంలో బి ఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే పేద ప్రజల సమ స్యలను పరిష్కరించేందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం తో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ముందుండి సైనికుల్లా పనిచేస్తారని అన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇస్తామని చెప్పి కొందరికే నిరుపేద అర్హులైన వారికి ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించేం దుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సి లర్ కాకర్ల



నారాయణమ్మ, నడేపల్లి భరత్, పార్టీ ముఖ్య నాయకులు చెన్నారెడ్డి, సుదర్శన్ రెడ్డి కన్నా జగదీష్, ప్రతాప్ రెడ్డి, గురులింగప్ప, బోయ లక్ష్మణ్, రాంరెడ్డి, దేవరాజ్, పళ్ళ వెంకట్ రాములు, ఆనంద్, రఘు, శ్రీనివాస్, శరత్ కుమార్, శేఖర్, అప్పి గురు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జిల్లా వైద్య ఆరోగ్య సేవల సమన్వయకర్త



**కామారెడ్డిప్రతినిధి, జూలై 24(నినాదం):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య సేవల సమన్వయకర్త డాక్టర్ ఎం. శ్రీనివాస్ శుక్రవారం కలెక్టరెట్లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బాన్సువాడ ఏరియా ఆసుపత్రి మాతా-శిశు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగంతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు.

### కాంగ్రెస్ ఆందోళనలు

## రాజకీయ ప్రేరేపితమే: బీజేపీ



**భీమదేవరపల్లి జూలై 24 (నినాదం):** భీమదేవరపల్లిలో కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చేపట్టిన ఆందోళనలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ విమర్శించారు. పార్లమెంట్‌లో ప్రజా సమస్యలను ప్రస్తావించకుండా బయట నిరసనలు చేపట్ట డం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. పరీక్షల అంశాన్ని నెలల తర్వాత తెరపైకి తేవడం కేంద్ర ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇబ్బంది పెట్టడానికేనని ఆరోపించారు. రాష్ట్రంలో హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైం దని, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే బీజేపీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## నషా ముక్త్ యువ వికసిత్ భారత్ గోడ పత్రిక ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి జూలై 24 (నినాదం):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహించే నషా ముక్త్ యువ వికసిత్ భారత్ కార్యక్రమ గోడ పత్రికను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ఈనెల 28 నాడు ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నల్లగొండ నందు ఈ కార్యక్రమం నిర్వహించబడును యువతకు 8 రకాల కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కాంపిటీషన్స్‌లో యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుంది. కాంపిటీషన్స్. డాన్స్, మ్యూజిక్, వ్యాసరచన, పోయట్రీ, పెయింటింగ్, స్లోగన్స్, రీల్స్, నూకడ్ నాటక్, నిర్వహించడం జరుగుతుంది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మై భారత్ కేంద్ర జిల్లా అధికారి గౌతమ్ రెడ్డి, డి వై ఎస్ ఓ అక్బర్ అలీ, ఎం కె నాయక్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాల కొరకు ఈ కింది చరవానిని సంప్రదించగలరు. 9848666536, 9059798602

## మధ్యాహ్న భోజన కార్మికులకు గుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలి

### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 24 (నినాదం) :** మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు గుడ్లను ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని, లేదంటే గుడ్డు ధరకు ప్రభుత్వం చెల్లిస్తున్న మొత్తాన్ని పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజన ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం డీఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఒక్కో గుడ్డుకు రూ. 6 మాత్రమే చెల్లిస్తుండగా మార్కెట్లో గుడ్డు ధర రూ. 8 నుంచి రూ. 9 వరకు ఉందన్నారు. దీంతో ప్రతి విద్యార్థికి గుడ్డు అందించేందుకు కార్మికులు తమ సొంత డబ్బు నుంచి అదనంగా రూ. 2 నుంచి రూ. 3 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని చెప్పారు. వారానికి మూడు రోజులు గుడ్లు అందించాల్సి ఉండటంతో అప్పులు చేసి గుడ్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన గుడ్లను నేరుగా సరఫరా చేయాలని, అది సాధ్యం కాకపోతే గుడ్డుకు చెల్లించే మొత్తాన్ని మార్కెట్ ధరకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు వారానికి ఒక రోజు గుడ్డు స్థానంలో అరటిపండు అందించేందుకు అనుమతించాలని కోరారు. అదేవిధంగా పలు మండలాల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన పథకం మెనూ ధరలను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు నెలకు కనీసం రూ. 26 వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం వస్తోందని, అలాంటి నిర్ణయం కార్మికుల ఉపాధికి తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. కార్మికుల జీవనోపాధికి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, జిల్లా నాయకులు హరిశంకర్, సుజాత, పర్వవ, సావిత్రి, గిరీష్, శ్రీనివాస్‌తో పాటు వివిధ మండలాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

శనివారం , తెలంగాణ
25 జులై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఎల్‌నినో ప్రభావం వల్ల ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి...

మండల వ్యవసాయ అధికారి శేరి వైష్ణవ్ వెల్లడి...



**ఆర్మూర్ జూలై 24 ( నినాదం ):** ఎల్‌నినో ప్రభావంతో ఈ వానాకాలంలో వర్షాలు తగ్గే అవకాశం ఉండడంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్ సూచించారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం శుక్రవారం రోజున మండల కేంద్రమైన ఎర్గట్ల రైతువేదిక వద్ద ఎల్‌నినో ప్రభావం పైన రైతులకి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏ.వో. మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు సాంప్రదాయ పద్ధతిలో వరి సాగుపై ఆధారపడకుండా,ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలని సూచించారు. తక్కువ నీటి వసతి ఉన్న పంటలను పండించి దిగుబడులు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ మాట్లాడుతూ,ఆకుకూరలు, పూలమొక్కలు, పామ్ ఆయిల్ పంటలను ప్రత్యామ్నాయంగా సాగు చేసుకోవాలని అందులో సాగు మెళుకువలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని మనీషా, ఉద్యాన విస్తరణ అధికారి సునీల్, మండల రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎలుగుబంటి మృతి కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్..




**తల్లాడ, జూలై 24(నినాదం ):** తల్లాడ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని లోకారం అడవుల్లో కొందరు వేటగాళ్లు అడవి జంతువులను వేటాడే క్రమంలో ఎలుగుబంటి మృతి చెందిందని, వాటికి కారణమైన వేటగాళ్లను అరెస్టు చేసి కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు తల్లాడ ఫారెస్ట్ రేంజర్ ఉమా తెలిపారు. శుక్రవారం తల్లాడలో ఆమె నిందితులను అరెస్టు చేసి మాట్లాడుతూ ఈనెల 23న విశ్వసనీయ సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు లోకవరంలో అటవీ ప్రాంతాన్ని పరిశీలించగా ఎలుగుబంటి మృతి చెందింది, ఘటన స్థలములు 2.20 కిలోల బైండింగ్ వైర్ తాయిలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి బాధ్యులైన వారిలో ముగ్గురిని అరెస్టు చేశామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అటవీశాఖ 1972 చట్టాల కింద కేసు నమోదు చేసి సత్తుపల్లికి రిమాండ్ చేసినట్లు వెల్లడించారు. వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యుత్ లైన్ల ద్వారా వేట, విష ప్రయోగం, ఉచ్చులు ఏర్పాటు చేయడం వంటి అక్రమ చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో అటవీ అధికారులు ఉన్నారు.

## రిజర్వేషన్ల పరిరక్షణకు బహుజన సేన కరపత్రం విడుదల



**ఆమనగల్లు, జూలై 24(నినాదం):** ఛత్రపతి సాహు జీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని "రిజర్వేషన్ డే" సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లిలో బహుజన సేన జిల్లా అధికార ప్రతినిధి వర్కాల శేఖర్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. భారతదేశంలో అణచివేయబడ్డ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు నిర్వీర్యం చేయబడుతున్నాయని, వివిధ రాష్ట్రాలలో విభిన్న పద్ధతుల్లో వాటిని తగ్గించారని, ఈడబ్ల్యూఎస్ పేరుతో బహుజన వర్గాలకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల పితామహుడైన ఛత్రపతి సాహు మహారాజ్, డాక్టర్ బాబాసాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ కృషి వల్లే నేడు బహుజనులు గౌరవంగా జీవిస్తున్నారని తెలిపారు. జూలై 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సభకు విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల రాములు యాదవ్, బాణావత్ హనుమంత్ నాయక్, మహమ్మద్ అఫ్జల్ రఫీ, శివ, అలివేలు, నాగలక్ష్మి, జంగమ్మ, శివాలీల తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయండి..

సర్ ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు.



**చేవెళ్ళ జూలై 24( నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని అంతారం, హస్తేపూర్, కౌకుంట్ల, తంగడపల్లి గ్రామాల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పని గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఎస్ఐఆర్ ప్రక్రియను జరుగుతున్న సర్ ప్రక్రియను పరిశీలించారు. సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి బి ఎల్ ఏ లకు సూచించారు ఈ కార్యక్రమంలో గుండిమల్యాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బీ-బ్లాక్ మాజీ అధ్యక్షుడు పడాల ప్రభాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి,సర్పంచులు రామస్వామి, రాములు, భూపాల్, ఉపసర్పంచ్లు వెంకటేష్,జనాయత్ హరీశ్వర్ రెడ్డి, కృష్ణ గౌడ్ ఆయా గ్రామాల బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు..

# కె.వి రంగారెడ్డి సేవలు చిరస్మరణీయం

మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం.





**చేవెళ్ళ జూలై 24( నినాదం):** కొండా వెంకట రంగారెడ్డి జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అనంతరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం స్థానిక నాయకులతో కలిసి, వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, ప్రజాహిత నాయకుడు కొండా వెంకట రంగారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం మనందరికీ గౌరవప్రదమైన విషయం..కొండా వెంకట రంగారెడ్డి సేవలు ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ప్రజల హక్కుల కోసం, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి. నిజాం పాలనలోని అన్యాయాలకు ఎదురు నిలిచి, ప్రజల్లో చైతన్యం నింపిన ధైర్యవంతుడైన నాయకుడు. ఆయన స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, విద్య, సామాజిక న్యాయం, రైతుల సంక్షేమం కోసం కూడా విశేషంగా కృషి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ఉప ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించిన ఆయన పరిపాలనలో ప్రజాహితం, నిజాయితీ, విలువలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన ఆయన సేవలకు గుర్తింపుగా నేటి రంగారెడ్డి జిల్లా ఆయన పేరుతో ఏర్పాటు చేయబడింది..ప్రస్తుత తరం కొండా వెంకట రంగారెడ్డి గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. అధికారం కోసం కాదు, ప్రజా సేవ కోసం రాజకీయాలు చేయాలనే సందేశాన్ని ఆయన జీవితం మనకు అందిస్తోంది. నిజాయితీ, నిబద్ధత, సేవాభావం ఉంటేనే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవవచ్చని ఆయన నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీశైలం,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వైభవరెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎర్రవల్లి అశోక్,చేవెళ్ల మున్సిపల్ జనరల్ సెక్రటరీ చేగూర్ ప్రవీణ్ రెడ్డి,మున్సిపల్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, తెలుగు శ్రీనివాస్,బీజేవైఎం నాయకులు బండారు చంద్రశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,పడ్డే గణేష్, అయసింహారెడ్డి,పద్మ అక్షయ్, రాఘవేంద్ర చారి, బిజెపి నాయకులు పాగా వెంకటేష్ పాల్గొన్నారు.

## 28న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నానుజయప్రదంచేయండి




**తల్లాడ, జూలై 24(నినాదం):** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26000 ఉండే విధంగా జీవోను తయారుచేసి సమగ్ర చట్టం ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తారీఖున ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ తల్లాడ మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రగతిశీల తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ మిల్లులలో పనిచేస్తున్న గుమస్తా, ఆపరేటర్ (మేస్త్రీ), దినసరి కూలీలు, లబ్ధి పైన పని చేసే మహిళా కూలీలు , వాచ్మెన్లకు కూడా చట్టబద్ధ హక్కులు అమలు కావటం లేదు. రైస్, దాల్, ఆయిల్, ఫ్లోర్, విత్తనశుద్ధి, స్పిన్నింగ్, జిన్నింగ్, డిస్టిలరీస్ బ్రేవరీస్, మార్కెట్లు లాంటి మిల్లులు, సంస్థల్లో, షాపుల్లో పనిచేసే కార్మికులకు చట్టాలన్నీ వర్తిస్తాయని ప్రభుత్వం చెబుతున్నది. ఫ్యాక్టరీస్ యాక్ట్ పి.ఎఫ్.. ఇ.ఎస్.ఐ., గ్రాట్యుటీ, ప్రమాద నష్టపరిహార చట్టం, బోనస్ లాంటి చట్టాలు వీరికి ఖచ్చితంగా అమలు చేయాలి. 10 మంది కార్మికులు పని చేసే సంస్థ ఈఎస్ఐ అమలు చేయాలి. 20 మంది దాటితే పి.ఎఫ్. వర్తిస్తాయి. లేబర్ వెల్ఫేర్ ఫండ్ చెల్లించాలి. మస్టర్ రోల్స్ పాటించాలి. కానీ ఇవేవి యజమానులు అమలు చేయడం లేదు. వీటిని అమలు చేయాల్సిన ప్రభుత్వం వాటి గురించి పట్టించుకోవడం లేదు. కార్మికులు సంఘటితంగా సంఘాలు స్థాపించుకున్న చోట మాత్రమే కొన్ని చట్టాలు అమలు చేయించుకో గలుగుతున్నారు. కార్మికులకు చైతన్యం లేనిచోట యజమానులు ఇష్టారాజ్యమే కొనసాగుతున్నది. కావున నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో చాలీచాలని వేతనా లతో మిల్లు కార్మికులు, హమాలీ కార్మికుల కుటుంబాల బ్రతుకులు వెళ్లదీస్తున్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం పై డిమాండ్లు పరిశీలించి వాటి అమలుకు చర్యతీసుకోవాలని డిమాండ్ చేసారు కావున వివిధ రంగాలలో పని చేసే హమాలీ అండ్ మిల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు . ఈ కార్యక్ర మంలో టి యు సి ఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా హమాలీ కార్మికులు జి కృష్ణ జి సర్వరావు డి నరేష్ శ్రీనివాస్ రాంబా బు లక్ష్మీనారాయణ వెంకటేశ్వర్లు రాఘవ నారాయణ తదితరులు పాల్గొన్నారు

### ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..



**ఆర్మూర్ జూలై 24 ( నినాదం) :** టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు (కేటీఆర్) 50 వ జన్మదినం సందర్భంగా బి.ఆర్.ఎస్.పార్టీ, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ శాసనసభ్యులు అశన్న గారి జీవనన్న ఆదేశాల మేరకు, బి.ఆర్.ఎస్. పార్టీ ఆర్మూర్ సమన్వయకర్త అశన్న గారి రాజేశ్వర్ రెడ్డి సూచనల మేరకు, బి.ఆర్. ఎస్.పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ ఆధ్వర్యంలో, ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ, జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగం అయ్యేందుకు, అమెరికాలో ఉద్యోగాన్ని వదిలి 2004 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారన్నారు. 2004 పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి గెలిచిన తెలంగాణ ఏర్పాటుపై కేంద్రం నిర్లక్ష్యం చూపడంతో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటేందుకు 2006లో ఎంపీ పదవికి రాజీనామా చేసారు, అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో కేసీఆర్ 2లక్షల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. ఈ ఉప ఎన్నికల్లో కేటీఆర్ చురుకైన పాత్ర పోషించారు. 2008లో మరోసారి కేసీఆర్‌తో పాటు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఉప ఎన్నికల బరిలోకి దిగినప్పుడు సిరిసిల్ల నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో ప్రచారం చేసి తనదైన ముద్ర వేసుకున్నారు. 2009 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల నియోజకవర్గం నుంచి తొలిసారిగా పోటీచేసి, తన సమీప ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థి కే.కే.మహేందర్‌రెడ్డిపై 171 ఓట్ల మెజార్టీతో గెలుపొంది అసెంబ్లీలో అడుగు పెట్టారు. తెలంగాణ కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తిరిగి 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కే.కే. మహేందర్‌రెడ్డిపై 68,219 ఓట్ల భారీ మెజార్టీతో రెండోసారి గెలుపొందారు అని అన్నారు. ఈకార్యక్రమం లోబి.ఆర్.ఎస్‌పార్టీ కౌన్సిలర్ లు,పృథ్వీ రాజ్,నాటీమ్, సీనియర్ నాయకులు,సుంకరి రవి, దొండి శ్యామ్,మీరా శ్రవణ్, ఇందూర్ విజయ్‌బి.ఆర్.ఎస్.పార్టీ ఆర్మూర్ మండల యువజన అధ్యక్షులు అగ్గు క్రాంతి, ఎస్సీ సెల్ ఆర్మూర్ టౌన్ అధ్యక్షులు జస్సీపల్లి రంజిత్,వార్డ్ ఇంచార్జి లు, బోడమీడి నర్సయ్య, కళ్యాణ్, ఎంజే రాము,మైనార్టీ నాయకులు:- సత్తార్ భాయ్, లతీఫ్, హర్షద్, ఇమ్రాన్, షైఫ్, సలీమ్, బి. ఆర్.ఎస్. పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పేపర్ కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలి

పివైఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ




**ములకలపల్లి, జూలై 24 (నినాదం ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కోరస రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రం ధర్మేంద్ర ప్రధాన్ విద్యా శాఖ మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ డిమాండ్ చేశారు.కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని అని కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ లో భాగంగా ములకలపల్లి మండలంలో మొగరాలగుప్ప పాఠశాల బంద్ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ విద్యా రంగంలో పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు.దేశ విద్యార్థులు ఎంతో ఆశయ,ఆకాంక్షలతో డాక్టర్లు అవ్వాలని ఆశయంతో నీట్ రాసిన నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ ను లీక్ చేసి విద్యార్థుల భవిష్యత్తు ను గందరగోళం చేసారని అన్నారు.నీట్ పేపర్ లీకేజీ అయి రోజులు గడుస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం నేటికి నోరు మెదపకపోవడం సరైందికాదు న్నారు.కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వెంటనే చేయాలి అని నీట్ పేపర్ పరీక్ష పేపర్ లీక్ అయి దేశ వ్యాప్తంగా హత్యహత్య లు చెసుకున్న విద్యార్థుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్ టి ఏ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఢిల్లీ లోని విద్యార్థులు, యువత పై జరిగిన దాడులను పారదర్శకంగా విచారణ జరిపించాలని.వీబీఎస్ఏ బిల్లు ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు.విద్యార్థులపై పోలీ సుల అక్రమ దాడులు తక్షణమే ఆపాకపోతే దేశ యువత ఢిల్లీ నడి బొడ్డున కదం తొక్కుతారని అన్నారు.కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి అని ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశా రు.ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల ప్రజాసంఘ నాయ కులు పొట్ట రమేష్,కోర్సా రాంబాబు, కోర్సా శ్రీకృష్ణ,మడకం నవీన్,ఊకే శివ,కాక రామకృష్ణ, సాగర్,మార్క బాబు,కార్తీక్ రాజకుమార్ పాల్గొన్నారు.

## కీసరలో హౌస్ లోన్ పేరిట భారీ మోసం

8 మందికి అరెస్ట్ చేసిన పోలీసులు




**కీసర, జూలై 24, (నినాదం) :** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ స్థిరాస్తి పత్రాలతో వివిధ బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థను మోసం చేసిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. గృహ రుణాల పేరిట రూ.. 4.11 కోట్ల మోసం జరిగినట్లు దర్యాప్తులో వెల్లడయింది. ఈ కేసులో 8 మందిని అదుపులోకి తీసుకొని విచారించగా, నకిలీ పత్రాలతో రుణాలు పొంది కొంతకాలం ఈఎంఐలు చెల్లించి, అనంతరం చెల్లింపులు నిలిపివేసినట్లు పోలీసులు తెలిపారు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.

## ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేత యాలాల మహేశ్వర్‌రెడ్డి



**చేవెళ్ల, జూలై 24 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి, వారి గుర్తింపు ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి యాలాల మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు వారి కుటుంబాలకు సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27వ తేదీ (సోమవారం) జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యమకారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని యాలాల మహేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు.

## చెన్నూరు పట్టణ అధ్యక్షుడిగా లింగంపల్లి మహేష్ నియామకం



**చెన్నూర్ జూలై 24 (నినాదం):** చెన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా లింగంపల్లి మహేష్ నియమి తులయ్యారు. గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక సభ్యుడిగా ఉంటూ, పార్టీ బలోపేతానికి ఆయన నిరంతరం కృషి చేశారు. ప్రస్తుతం యూత్ కాంగ్రెస్ చెన్నూరు మండల వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించిన మహేష్, విద్యార్థి విభాగం నుండి పార్టీ కోసం ఎంతగానో కష్టపడ్డారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతూ, నిరంతరం ప్రజల్లో ఉంటూ మహేష్ చేసిన కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది. ఆయన నిబద్ధతను, సేవా భావాన్ని గుర్తించిన కాంగ్రెస్ అధిష్ఠానం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ఈ నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహేష్ నాయకత్వంలో చెన్నూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## నాంచారిపేట గ్రామపంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం



**మోటకొండూరు: జూలై 24(నినాదం):** గ్రామ అభివృద్ధికి విశేష సేవలు అందించిన నాంచారిపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కే.శ్రీనివాస్ ఉద్యోగ బదిలీ నేపథ్యంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దాదాపు నాలుగు సంవత్సరాల పాటు నాంచారిపేట గ్రామపంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ గ్రామ అభివృద్ధి,పారిశుద్ధ్యం,మౌలిక వసతుల కల్పన,ప్రజా సేవల మెరుగుదలలో విశేష కృషి చేశారు. ఆయన సేవల ఫలితంగా నాంచారిపేట గ్రామం జిల్లాలో ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందడంతో పాటు జిల్లా స్థాయి అవార్డును కూడా అందుకుంది. ఉద్యోగ బదిలీలో భాగంగా ఆయన మరో ప్రాంతానికి బదిలీ కావడంతో గ్రామపంచాయతీ సిబ్బంది ఆప్యాయంగా వీడ్కోలు పలికి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,శ్రీనివాస్ సేవలను కొనియాడుతూ,ఆయన ఎక్కడ పనిచేసినా ఇదే విధంగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ గంధమల్ల భిక్షపతి, గ్రామపంచాయతీ సిబ్బంది ఎం. నాగమణి,కొళ్ల రేణుక,గంధమల్ల జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బాలాజీ నగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు



**జవహర్ నగర్, జూలై 24 (నినాదం):** 11 కెవి ఆనంద నగర్, సాయిబాబా, శివాజీ నగర్ మహంకాళి ఫీడర్ పరిధిలోని 100 ఫీట్ల రోడ్డు వైడింగ్ పనుల్లో భాగంగా శనివారం ఈ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని బాలాజీ నగర్ విద్యుత్ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభావిత ప్రాంతాలు: వీఆర్వో ఆఫీస్ రోడ్, మోహన్ రావు కాలనీ, బాలాజీ నగర్ మెయిన్ రోడ్డు, సిల్వర్ గల్లి, వెంకటేశ్వర కాలనీ, సాయిబాబా కమాన్ రోడ్, ఫైరింగ్ కట్ట, సంతోష్ నగర్, ఆనంద్ నగర్, మార్వాడి లేన్, శివాజీ నగర్, సంతోష్ నగర్, చెన్నాపూర్, సిఎస్ఐ చర్చ్, సాయి బాబా కమాన్, కళ్యాణ్ సులోచన ఎంక్లేవ్, మార్వాడి లేన్, మార్కెట్ చంద్రపురి కాలనీ, శివాజీ నగర్ సంతోష్ నగర్ వీరభద్ర కాలనీ న్యూ వెంకటేశ్వర కాలనీ గీతాంజలి స్కూల్, భద్రయ్య వెంచర్ ,న్యూ సంతోష్ నగర్, హనుమాన్ టెంపుల్ శివాలయం టెంపుల్ తదితర ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని బాలాజీ నగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# నీట్ అక్రమాలపై విద్యార్థుల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి

**నిర్బంధాలతో గొంతు నొక్కలేరు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని ప్రభుత్వాలకు హెచ్చరిక**

**ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు**

**కరీంనగర్, జులై24(నినాదం):** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నెరవేర్చాలని ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనలను రాజకీయాలకు వేదికగా మార్చకుండా, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్‌లో దేశవ్యాప్త విద్యార్థుల నిరసనలకు సంఘీభావంగా నిర్వహించిన విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడి చదివిన విద్యార్థుల ఆశలు, తల్లిదండ్రుల కలలు ప్రశ్నాపత్రాల లీకేజీలతో దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాల వల్ల పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోగా, లక్షలాది మంది భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక



పరీక్షలో జరిగిన లోపం మాత్రమే కాకుండా దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతకు మచ్చగా మిగిలిందన్నారు. నాణ్యమైన విద్య, పారదర్శక పరీక్షా విధానం కోసం ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఖండించారు. శాంతియుతంగా ఆందోళన చేసిన విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకుని, వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీట్ అక్రమాల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 1 కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఫీజు తిరిగి చెల్లింపు, వసతి భత్యాలు, ఉపకార వేతనాలు సకాలంలో విడుదల చేయాలని కోరారు. అలాగే ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షలను పారదర్శకంగా నిర్వహించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు నిరుద్యోగ యువత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర అసంతృప్తి నెలకొనే ప్రమాదం ఉందని హెచ్చరించిన ఆయన, పరిస్థితిని దుర్వినియోగం చేసేందుకు ప్రయత్నించే సంఘవ్యతిరేక శక్తుల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో కన్నం లక్ష్మణ్, కూరతోట సురేందర్, కల్వకుంట్ల వంశీధర్‌రావు, బండ సుధాకర్‌రెడ్డి, జనగామ కరుణాకర్‌రావు, పిన్నింటి లక్ష్మణ్‌కుమార్, జంపాల బాబు, పోల్సాని సునీల్, కనపర్తి సాయి, మిరుదొడ్డి అనిల్, భరత్, మంద మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి కోసం సుపారీ.. కాల్పుల కేసు ఛేదన..

**– యూపీ నుంచి నాటు పిస్టల్ తెప్పించి హత్యాయత్నం.. నలుగురు అరెస్ట్**

**మెట్ పల్లి జూలై 24: (నినాదం)** జగిత్యాల జిల్లా. మెట్ పల్లి పట్టణంలో ఇటీవల సంచలనం సృష్టించిన కాల్పుల ఘటన వెనుక ఆస్తి వివాదమే కారణమని జగిత్యాల జిల్లా పోలీసులు వెల్లడించారు. సొంత అన్న భార్యను హత్య చేయించేందుకు ముందస్తు పథకం ప్రకారం సుపారీ ఇచ్చి, ఉత్తరప్రదేశ్ నుంచి నాటు పిస్టల్ తెప్పించి కాల్పులకు పాల్పడిన నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఒక నాటు పిస్టల్, రెండు సజీవ కార్ట్రిడ్జీలు, హోండా పాషన్ ప్రో మోటార్ సైకిల్, ఐఫోన్--11 మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మెట్‌పల్లి పట్టణంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఎ. రాములు, సీఐ బి. సురేష్‌బాబు కేసు వివరాలను వెల్లడించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, మొబైల్ కాల్ డేటా, ఆర్థిక లావాదేవీలు, శాస్త్రీయ ఆధారాలను విశ్లేషించి కేసును ఛేదించినట్లు తెలిపారు. పోచమ్మవాడకు చెందిన గోనెల శంకర్ అలియాస్ జేసీబీ శంకర్‌కు తన సోదరుడు రాజం కుటుంబంతో వ్యవసాయ భూమి, ఇంటి ఆస్తికి సంబంధించి చాలా కాలంగా వివాదాలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో రాజం భార్య గోనెల లక్ష్మిని అడ్డుగా భావించిన శంకర్, అతని భార్య







అనూష, బంధువు గోపి ముత్తయ్య కలిసి ఆమెను హత్య చేయాలని కుట్ర పన్నినట్లు వెల్లడించారు. ఈ కుట్రలో భాగంగా తమ వద్ద జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్‌రాజ్‌కు చెందిన సచిన్ కుమార్ అలియాస్ సచిన్ వర్మను డబ్బు, సౌదీ అరేబియాకు పంపిస్తామనే హామీతో ప్రలోభపెట్టి హత్యకు ఒప్పించారు. అనంతరం అతను ఉత్తరప్రదేశ్‌లో రూ. 40 వేలతో నాటు పిస్టల్, మూడు కార్ట్రిడ్జీలు కొనుగోలు చేసి మెట్‌పల్లికి తీసుకొచ్చినట్లు దర్యాప్తులో తేలింది. జూన్ 15 అర్ధరాత్రి ముఖానికి రుమాలు కట్టుకుని హోండా పాషన్ ప్రో బైక్‌పై లక్ష్మి ఇంటి వద్దకు వెళ్లిన సచిన్, వరండాలో నిద్రిస్తున్న ఆమెపై కాల్పులు జరిపాడు. అయితే బుల్లెట్ లక్ష్యాన్ని తప్పి ఎడమ చెంపను తాకడంతో ఆమె ప్రాణాలతో బయటపడింది. అనంతరం ఘటనను గుర్తుతెలియని వ్యక్తుల దాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలికి చికిత్స సమయంలో ముఖం నుంచి బుల్లెట్ బయటపడటంతో కేసు దర్యాప్తు కీలక మలుపు తిరిగింది. సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, మొబైల్ ఫోన్ విశ్లేషణ, ఆర్థిక లావాదేవీలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించి హత్య కుట్రను పోలీసులు ఛేదించారు. ఈ కేసులో గోనెల శంకర్, గోనెల అనూష, గోపి ముత్తయ్యలను ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా, ప్రధాన నిందితుడు సచిన్ కుమార్‌ను ఉత్తరప్రదేశ్‌లో అరెస్ట్ చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై మెట్‌పల్లికి తీసుకొచ్చి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర స్థాయిలో దర్యాప్తు చేపట్టి కేసును ఛేదించిన సీఐ బి. సురేష్‌బాబు, ఎస్ఐ పి. కిరణ్‌కుమార్‌తో పాటు దర్యాప్తు బృందాన్ని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్న బీఆర్ఎస్ 19వ వార్డు ఇంచార్జి ఆకుల ప్రవీణ్

**మెట్‌పల్లి, జూలై 24: (నినాదం)** : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి పట్టణ 19వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, న్యాయవాది ఆకుల ప్రవీణ్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తును సమర్పించిన ఆయన అనంతరం మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిలాంటిదని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని చెప్పారు. ఇంటింటికి వచ్చే బూత్ స్థాయి అధికారులకు అవసరమైన ధ్రువపత్రాలు, వివరాలను అందజేసి ఎస్ఐఆర్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని ప్రజలను కోరారు. అలాగే ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాలను ఒకసారి పరిశీలించుకోవాలని, ఏవైనా లోపాలు లేదా తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కుకు దూరం కాకుండా ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు తన బాధ్యతను నిర్వర్తించాలని ఆకుల ప్రవీణ్ పిలుపునిచ్చారు.



## ముగిసిన శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు

**భక్తిశ్రద్ధలతో కాలనీవాసుల సామూహిక భాగస్వామ్యం**

**కరీంనగర్, జులై 24(నినాదం):** గాయత్రీనగర్, రోడ్ నెం. 1లో శ్రీ రాకేష్ శర్మ అయ్యవారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం తో ఘనంగా ముగిసినవి . తొమ్మిది రోజులుగా కొనసాగిన ఈ ఉత్సవాల్లో గాయత్రీనగర్ కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీవాసులందరి సహకారంతో ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించిన నిర్వాహకులు, ముగింపు కార్యక్రమంలో కూడా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. . చివరి రోజు కార్యక్రమంలో నిర్వాహకులు మేస్త్రి శ్రీనివాస్, కచ్చాకాయల రాజేంద్ర ప్రసాద్, బైరి శ్రీనివాస్, కాసార్ల శ్రీనివాస్, శెట్టి ప్రకాష్, డా రామూర్తి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అక్కన్నపేట మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**హుస్నాబాద్ జూలై 24(నినాదం);** విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బంద్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ డివిజన్ రైతు ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ దేశ భవిష్యత్తైన విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నీట్ ప్రశ్నపత్రం లీకేజీతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అక్కన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పాండ్రాల దాము మాట్లాడుతూ విద్యార్థుల కష్టార్జిత శ్రమను నీరుగార్చే విధంగా జరిగిన నీట్ ప్రశ్నపత్రం లీకేజీ దేశ విద్యా వ్యవస్థకు మచ్చ తెచ్చిందని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని, కేంద్ర ప్రభుత్వం బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని అన్నారు. అక్కన్నపేట మండల ఎన్ఎస్‌యూఐ నాయకుడు బొమ్మ అభిలాష్ మాట్లాడుతూ విద్యార్థుల ఆశయాలను దెబ్బతీసే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శక పరీక్షా విధానాన్ని అమలు చేయాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం ఎన్ఎస్‌యూఐ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక మాధ్యమాల సమన్వయకర్త పంగ రాకేష్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని, వారి న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా అక్కన్నపేట మండలంలో బంద్‌ను విజయవంతం చేశామని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ సంయుక్తంగా నిరంతరం పోరాటం కొనసాగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నారపు సంపత్, బందారం శ్రీనివాస్, జరుపుల సునీత రాజు, ఉపసర్పంచ్ లింగాల కానుకయ్య, చొకం గణేష్, వార్డు సభ్యుడు మునిరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారం రాజయ్య, స్వామిరెడ్డి, ఎం.డి. బషీర్, లింగాల రాజు, సంతోష్, సంపత్, సతీష్, పరశురాములు తదితరులు పాల్గొని మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనేలా చేసి విద్యార్థుల సమస్యల పట్ల తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శిగా విజయ్ నియామకం...

**మెట్ పల్లి, జూలై 24: ( నినాదం)** భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మెట్‌పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శిగా భీమనాథి విజయ్‌ను నియమించారు. ఈ విషయాన్ని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గోపనవేణి రమేష్ యాదవ్ తెలిపారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో భీమనాథి విజయ్‌కు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు యువత సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా భీమనాథి విజయ్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై కమిటీ నిర్ణయాల మేరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేపట్టి, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయ్‌కు అభినందనలు తెలిపారు.



## శుక్రవారం వస్తే వాహనదారులకు చుక్కలే..!

**ప్రధాన రహదారులపైనే తోపుడు బండ్లు..**

**రోడ్లపైనే అక్రమ పార్కింగ్..**

**సాయంత్రం వేళ ట్రాఫిక్‌తో నరకయాతన.. శుక్రవారం**

**ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణకు ప్రజల డిమాండ్..**



**హుస్నాబాద్ జూలై 24 (నినాదం):** హుస్నాబాద్ పట్టణంలో ప్రతి శుక్రవారం జరిగే వారసంత వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. వివిధ జిల్లాల నుంచి వ్యాపారులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు భారీ సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలోని ప్రధాన రహదారులు పూర్తిగా రద్దీగా మారుతున్నాయి. వ్యాపారులు ప్రధాన రహదారులపైనే తోపుడు బండ్లు ఏర్పాటు చేసి విక్రయాలు నిర్వహించడం, కొనుగోలుదారులు తమ వాహనాలను రోడ్లపైనే అడ్డదిడ్డంగా పార్క్ చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా అంబేద్కర్ చౌరస్తా, మల్లెచెట్టు చౌరస్తా వద్ద పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ఈ మార్గం జనగాం, సూర్యాపేట, హైదరాబాద్ తదితర ప్రాంతాలను కలిపే ప్రధాన రహదారి కావడంతో నిత్యం భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే శుక్రవారం రోజున ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో వాహనాలు నెమ్మదిగా కదలాల్సి వస్తుండగా, సాయంత్రం సమయానికి వారసంతకు వచ్చే ప్రజల సంఖ్య మరింత పెరగడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి వాహనదారులు గంటల తరబడి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. అత్యవసర సేవలకు సంబంధించిన అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకునే పరిస్థితి ఏర్పడుతుండగా, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులపై తోపుడు బండ్లు, అక్రమ పార్కింగ్ కారణంగా చిన్నపాటి రోడ్డు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి శుక్రవారం ఇదే పరిస్థితి నెలకొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమర్థవంతమైన చర్యలు చేపట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రతి శుక్రవారం వారసంత సందర్భంగా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టి, అదనపు ట్రాఫిక్ పోలీసులను నియమించి, ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం, ప్రధాన రహదారులపై తోపుడు బండ్లను నియంత్రించడం, అక్రమ పార్కింగ్‌ను అరికట్టడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు, వ్యాపారులు, వాహనదారులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో బి ఎల్ వో ఇన్చార్జి రాయల రాము



**తల్లాడ,జులై 24(నినాదం)** తల్లాడ పట్టణానికి చెందిన మైసరావు కృష్ణవేణి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం తల్లాడ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ బిఎల్‌వో ఇంచార్జ్ రాయల రాము పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాయల రాము మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లను జిల్లా మంత్రుల సహకారంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు తల్లాడ పట్టణానికి వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,అయినాల నరసింహారావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్..

**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాకు డిమాండ్**





**హుస్నాబాద్ జూలై 24 (నినాదం);** రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ పిలుపు మేరకు నీట్ ప్రవేశ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ ఘటనను నిరసిస్తూ, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని ఖండిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పాఠశాలలు, కళాశాలలు బంద్ విజయవంతంగా నిర్వహించినట్లు ఎన్ఎస్‌యూఐ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు సనత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశ విద్యావ్యవస్థ పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని, ప్రశ్నపత్రం లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు తెలుపుతూ ప్రతి విద్యార్థి పక్షాన ఎన్ఎస్‌యూఐ నిలుస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, రాజీనామా జరిగే వరకు మరియు విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే భారతీయ జనతా పార్టీ మంత్రులు, నాయకులు ప్రజల్లో తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. దేశంలోని ప్రతి విద్యార్థి పక్షాన నిలుస్తామని, విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు కూన విశ్వతేజ, ఉపాధ్యక్షుడు రాకేష్, నిజాం కళాశాల ఉపాధ్యక్షుడు పున్న రంజిత్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్, యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు శ్రీశైలం, ఎన్ఎస్‌యూఐ నాయకులు గడిపే రాహుల్, రజినీకార్, రాహుల్, ఇతర మండలాల నాయకులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ డే సభను విజయవంతం చేయాలి:

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

**హుస్నాబాద్, జూలై 24(నినాదం); –** ఛత్రపతి సాహుజి మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న రిజర్వేషన్ డే సభను విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక ముఖ్య అతిథిగా హాజరవుతారని, సీనియర్ న్యాయవాది చెక్కుడు ప్రభాకర్, తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పెనుముల జగన్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటారని తెలిపారు. హైకోర్టు న్యాయవాది డాక్టర్ కదిరి కృష్ణ, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు చలకాని వెంకట్ యాదవ్, డాక్టర్ బెల్లయ్య నాయక్ తదితరులు వక్తలుగా పాల్గొని పూలే, ఛత్రపతి సాహుజి మహారాజ్, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆలోచనలు, బీసీ వర్గాల సాధికారత, రిజర్వేషన్ల ప్రాధాన్యం, దళిత క్రైస్తవుల సమస్యలు, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి



అంశాలపై విస్తృతంగా చర్చిస్తారని తెలిపారు. గత దశాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, దళిత, బడుగు బలహీన వర్గాలపై దాడులు, వివక్ష, హత్యలు, మహిళలు, బాలికలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1902లో దేశంలోనే తొలిసారిగా వెనుకబడిన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఛత్రపతి సాహుజి మహారాజ్ సేవలు చారిత్రాత్మకమని, అనంతరం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధ రక్షణ కల్పించారని గుర్తు చేశారు. నేడు బహుజన వర్గాలు విద్య, ఉద్యోగ, సామాజిక రంగాల్లో పురోగతి సాధించడానికి సాహుజి మహారాజ్, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలు, కృషి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఈ నెల 26న జరిగే రిజర్వేషన్ డే సభలో బీసీ వర్గాల విముక్తి, ఆర్థికంగా బలహీన వర్గాల రిజర్వేషన్లు, దళిత క్రైస్తవుల సమస్యలు తదితర అంశాలపై లోతైన చర్చ జరుగుతుందని, విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, మల్లంపల్లి మాజీ ఎంపీటీసీ మ్యాక రమేష్, గాంధీనగర్ మాజీ సర్పంచ్ కోతి రామచంద్రం, అంబేద్కర్ నాయకుడు పొన్నాల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# 27న జర్నలిస్టుల ఛలో పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

**జమ్మికుంట, జూలై 24 (నినాదం)** కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే ‘ఛలో పార్లమెంట్’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు పిలుపునిచ్చారు. శుక్రవారం హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఛలో పార్లమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లేందుకు దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌లను పునరుద్ధరించడం, జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకురావడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు, జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి చట్టబద్ధత కల్పించడం వంటి ప్రధాన డిమాండ్లపై కేంద్రం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు గతంలో అమలులో



ఉన్న 50 శాతం రైల్వే ప్రయాణ రాయితీని కోవిడ్ సమయంలో నిలిపివేశారని, ఇప్పటివరకు పునరుద్ధరించకపోవడంతో వేలాది మంది పాత్రికేయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సౌకర్యాన్ని వెంటనే తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా రంగం విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పలు రాష్ట్రాల్లో రిటైర్డ్ జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఒకే విధమైన జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో జర్నలిస్టులపై దాడులు, హత్యలు, అక్రమ కేసులు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రత్యేక జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించడంతో పాటు పాత్రికేయ సంఘాలు, జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపుపై సుప్రీంకోర్టు తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నాలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు వెల్లడించారు. బీసీ జేఏసీ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు టి డబ్ల్యూ జేఎఫ్ చేస్తున్న ధర్నాకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్, నాయకులు రాఘవుల శ్రీనివాసు, రాజేంద్రప్రసాద్, ఇప్పకాయల సాగర్, శంకర్, శ్రీనివాస్, రవీందర్, కొండ గణేష్, వెంకన్న, కొలిపాక క్రాంతికుమార్, మామునూరి ప్రవీణ్ కుమార్, సంగం సత్యనారాయణ, శ్రీనివాస్, సంగం శ్రీనివాస్, సొల్లు శంకర్, కొక్కుల రవీందర్, పిట్ట శ్రీనివాస్, గొల్లపల్లి రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

# పీజీ విద్యార్థిని అపార్ట్మెంట్ పై నుండి దూకి ఆత్మహత్య



**కీసర, జూలై 24, (నినాదం):** కీసర పోలీస్ స్టేషన్ పరిధి నాగారంలో విషాదం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఎంబిబిఎస్ పూర్తి చేసి, బెంగుళూరులో సిద్ధార్థ కళాశాలలో పీజీ చేస్తున్న విద్యార్థిని దీక్షిత 26 సం"లు ఆత్మహత్య చేసుకుంది. గత వారం నాగారం లోని వెస్ట్ గాంధీనగర్లో ఉంటున్న తల్లిదండ్రుల వద్దకు వచ్చిన దీక్షిత, మధ్యాహ్నం అపార్ట్మెంట్ పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే సమీపంలో ఉన్న విజయ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి స్వస్థలం యాదాద్రి జిల్లా బొమ్మల రామారాం , మైలారం గ్రామం , నాగారంలో స్థిరపడ్డారు. మృతురాలి తండ్రి ఆనంద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శనివారం । తెలంగాణ
25 జూలై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## టెండర్ లేకుండానే డబ్బులు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్లు

- పురపాలక సంఘం పేరుతో అక్రమంగా రూ.10 కోట్ల 82 లక్షలు వసూలు
- సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

**వనపర్తి ప్రతినిధి, జులై 24 (నినాదం)**

పురపాలక సంఘంలో టెండర్ లేకుండానే కొంతమంది కాంట్రాక్టర్లు పెబ్బేరు సంతలో అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఆరోపించారు. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి ని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లాడు తూ పెబ్బేరు సంతలో గత సంవత్సరం 2025 జనవరి నుండి 2026 నేటి వరకు పురపాలక సంఘం నుండి టెండర్ లేకుండానే కొంతమంది కాంట్రాక్టర్లు పురపాలక సంఘం పేరుతో రసీదులు ముద్రించి పురపాలక సంఘం అధికారులకు సంబంధం లేకుండానే సంతలో అక్రమం గా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. శనివారం వారాంతపు సంతలో ఒకరోజు రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని, గత సంవత్సరం నుండి ఇప్పటికీ వరకు సంతలో రూ.10 కోట్ల 82 లక్షల రూపాయలు వసూలు చేశారని చెప్పారు. ఇందులో పురపాలక సంఘానికి రావలసిన రూ.5 కోట్ల 50 లక్షల రూపా యలు పురపాలక సంఘంలో జమ చేయకుండా ఇష్టరాజ్యాంగ వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అవినీతి అక్రమాలకు యదేచ్ఛగా పాల్పడుతూ కోట్ల రూపాయలు స్వంతం చేసుకుం టున్న సంత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని డబ్బులు మొత్తం రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారిగా పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు, జిల్లా కమిటీ సభ్యులు పరమేశ్వర చారి, సిపిఎం మాజీ ఎంపీటీసీ జి.బాలయ్య, నాయకులు ఊసన్న, మన్యం తదితరులు పాల్గొన్నారు.



## అటవీ భూముల ఆక్రమిస్తే చర్యలు తప్పవు!

### డోజర్లు, ట్రాక్టర్ల యజమానులతో పోలీసుల సమావేశం..

**మహాముత్తారం, జూలై 24(నినాదం):**

అటవీ భూముల పరిరక్షణకు పోలీసు, అటవీ శాఖ అధికారులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహాముత్తారం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం డోజర్, ట్రాక్టర్ యజమానులతో పోలీసులు, అటవీ శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో కాటారం, ఆజంనగర్, పెగడపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారులతో కలిసి ఈ సమావేశం జరిగిన సమావేశంలో ఎస్సై రమేష్ మాట్లాడుతూ అటవీ భూములను ఆక్రమించేందుకు ఎవరూ ప్రయత్నించవద్దని అటవీ భూములను అక్రమంగా చదును చేయడం, ఆక్రమణలకు పాల్పడటం లేదా వాటికి సహకరించడం చట్టవిరుద్ధమని తెలిపారు. డోజర్లు, ట్రాక్టర్లను ఉపయోగించి అటవీ భూముల్లో అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ శాఖ అధికారులతో దురుసుగా ప్రవర్తించడం, విధులకు ఆటంకం కలిగించడం కూడా చట్టరీత్యా నేరమని వివరించారు. అటవీ సంపద, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ రమేష్ కోరారు. ఈ సమావేశంలో రేంజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ములకలపల్లి కేజీబీవీ నర్సింగ్ ఉద్యోగాల్లో 'గోల్‌మాల్'?

- ఏడోవ నెంబర్ అభ్యర్థి ఎంపికను కప్పిపుచ్చుకోవడానికి ఈ కొత్త డ్రామాలు
- మెరిట్‌కు తూట్లు.. విచారణలో కొరవడిన పారదర్శకత!
- నర్సింగ్ పోస్టులు భర్తీలు నిరుద్యోగులలో తీవ్ర ఆగ్రహం

**ములకలపల్లి, జూలై 24 (నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాశీల్లో (కె జి బి వి) నర్సింగ్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఉద్యోగాల ఎంపికలో పారదర్శకత లోపించిందని, మెరిట్ జాబితాను పక్కనబెట్టి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని స్థానికంగా తీవ్ర స్థాయిలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**మెరిట్ నంబర్ 3ని దాటి 7వ వ్యక్తికి ఎలా వచ్చింది?**

కేజీబీవీ నర్సింగ్ పోస్టుల నియామకంలో మెరిట్ లిస్ట్‌లో మొదటి స్థానంలో ఉన్న అభ్యర్థి తనకు ఈ ఉద్యోగం వద్దని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం, మొదటి స్థానంలో ఉన్నవారు నిరాకరిస్తే తర్వాతి వరుసలో ఉన్న మెరిట్ అభ్యర్థులకు అవకాశం కల్పించాలి. అయితే, ఇక్కడ మెరిట్ జాబితాలో 3వ స్థానంలో ఉన్న అర్హులైన అభ్యర్థిని కాదని, ఏకంగా 7వ స్థానంలో ఉన్న వ్యక్తికి ఉద్యోగం కట్టబెట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. అర్హత, మెరిట్ ఉన్న అభ్యర్థులను తొక్కిపెట్టి, వెనుక ఉన్నవారిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారనే ప్రశ్నకు అధికారుల వద్ద సరైన సమాధానం కరువైంది.

**అధికారుల సమర్థన -- ప్రశ్నార్థకమైన సమాధానాలు!**

ఈ వ్యవహారంలో జరుగుతున్న ప్రచారంపై కేజీబీవీ ఎస్ఓ (స్పెషల్ ఆఫీసర్)ని వివరణ కోరగా, "అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అంతా నిబంధనల ప్రకారమే, పూర్తి మెరిట్ ప్రాతిపదికనే జరిగింది ,అని తెలిపారు. అయితే అధికారుల మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలకు ఏమాత్రం పొంతన కుదరడం లేదు.

**మొదటి అభ్యర్థికి మళ్లీ ఫోన్ కలు.. అసలు గుట్టు ఏమిటి?**

ఉద్యోగం వద్దని ముందే తేల్చిచెప్పిన మొదటి స్థానంలోని అభ్యర్థికి, అధికారులు మళ్లీ ఫోన్ చేసి "సోమవారం డెమో ఇవ్వడానికి రావాలని" చెప్పడం వెనుక ఉన్న అసలు మతలబు ఏమిటనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒకసారి వద్దని చెప్పిన అభ్యర్థికి మళ్లీ ప్రత్యేకంగా సమా చారం అందించాల్సిన అవసరం ఏమొచ్చింది? ఎంపిక ప్రక్రియ ముగిసిందని చెబుతూనే, మళ్లీ డెమోల పేరుతో నాటకమాడుతున్నారా? 7వ నంబర్ అభ్యర్థి ఎంపికను కప్పిపుచ్చుకోవడానికే ఈ కొత్త డ్రామాలు ఆడుతున్నారా? విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన నర్సింగ్ పోస్టుల భర్తీలో ఇలాంటి అక్రమాలు, అస్పష్టతలు చోటుచేసుకోవడం పట్ల ప్రజల్లో, నిరుద్యో గుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఈ నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపించి, అర్హులైన మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్టులను నిరసిస్తూ పార్టీ శ్రేణుల ధర్నా

**కమలాపూర్ ,జులై 24 (నినాదం)**

కాంగ్రెస్ అగ్రనేత,లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తో పాటు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలను అరెస్టు చేసినందుకు విద్యార్థుల అరెస్టులు , లాఠీ చార్జ్ చేసినందుకు నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీట్ పరీక్షల నిర్వహణలో చోటు చేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యత యుతమైన పదవిలో ఉండి నైతిక బాధ్యత వహించకపోవడం అన్నది దేశ ప్రజలను అవమానించడమేఅని అన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధం ఎన్నుకున్న ప్రజలను అవమానించినట్లే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విష్ణుదాస్ వంశీధర్ రావు, సర్పంచ్ లు వాసాల శ్రీనివాస్,ఇనుగాల రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి,డాక్టర్ మౌటం కుమార్ స్వామి, బొల్లం రాజిరెడ్డి,మాజీ ఎంపీపీ తడక శ్రీకాంత్,మొండేద్దుల నాగరాజు,జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు గుడెపు మొగిలయ్య, భీంపల్లి మాజీ సర్పంచ్ గవ్వాజి కుమారస్వామి, మార్కెట్ డైరెక్టర్ కిన్నెర కృష్ణమూర్తి, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాళ్ళ పరశురాములు, బాలపురి కనుకరత్నం, నాంపల్లి ప్రభాకర్,అశోక్ రావు,పల్లె సంతోష్, రాములు, చిలుక రవీందర్, రమేష్ చిరంజీవి, చెలివేరు రవి, గంధసిరి బిక్షపతి, బాలాజీ, పూసల గణేష్, ఇమాముద్దీన్, తాళ్ల శ్రీధర్, నేదునూరి నాగరాజు,రవి చంద్ర,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చేరాల రోహిత్, నవీన్, మాట్ల కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.





## కోట మైసమ్మ ఆలయం చుట్టూ

# పుట్టేడు కష్టాలు...

### భక్తులు కోరికలు తీర్చే అమ్మవారి కష్టాలు తీర్చే వారేలేరా..

- ఇరుకైనా రోడ్డుతో భక్తుల ఇబ్బందులు
- జాతర సమయంలో తప్పని మంచినీటి మరుగుదొడ్ల సమస్య
- మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించరా...

**ఇల్లందు,జూలై 24,(నినాదం):**

వేలాది మంది భక్తుల కోరికలను తీర్చే కొంగుబంగారంగా పేరుందిన కోట మైసమ్మ అమ్మవారికి కష్టం వచ్చింది. భక్తులు కోరిందే తడువు మొక్కడమే ఆలస్యం వారి కష్టాలను తీర్చి సమస్యలను దరి చేయకుండా చేసే అమ్మవారి ఆలయం చుట్టూ పుట్టాడు కష్టాలు ఉన్నాయంటే భక్తులకు ఆశ్చర్యం కలగక మారదు. అనేక దశాబ్దాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలోనే పేరుగాంచిన కోట మైసమ్మ జాతరకు వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలు సదుపాయాలు లేక అనేక ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు.

**ఇరుకైన రోడ్డులో భక్తులకు ఇబ్బందులు...**

ఉమ్మడి ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో విరాజిల్లుతున్న కోట మైసమ్మ ఆలయ చుట్టూ పుట్టాడు కష్టాలు చుట్టుముట్టాయి. ఈ ఆలయానికి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం చిన్నదిగా ఉండటంతో భక్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దసరా ఉత్సవాల సందర్భంలో ఇల్లందు కారేపల్లి సరిహద్దు ప్రాంతంలో ఉన్న కోట మైసమ్మ ఆలయం లో 11 రోజులపాటు జాతర అత్యంత వైభవంగా కొనసాగుతుంది. కోట మైసమ్మ ఆలయ వద్ద జరిగే ఈ మహా జాతర ఉత్సవాన్ని చూసేందుకు



ఉమ్మడి జిల్లా లోని నలుమూలలతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి ఈ ప్రాంతానికి చెందిన ఆ ప్రాంతాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో హాజరవుతుంటారు. ఈ సమయంలో ఈ ఆలయ ప్రాంగణ తో పాటు పరిసర ప్రాంతాలన్నీ జనసంద్రంగా మారుతాయి. ఇల్లందు కారపల్లి ప్రధాన రహదారి మార్గంలోని ఉసిరికాయలపల్లి వెళ్లే మార్గం వద్ద ఉన్న ఆర్చి నుండి కోట మైసమ్మ ఆలయం వద్దకు సుమారు 800 మీటర్ల దూరం ఉంటుంది. అయిపోయింది సర్వీస్ ఈ ఆలయానికి చేరుకోవడానికి ఇదే ప్రధాన మార్గం దీని వెడల్పు మూడున్నర మీటర్లు మాత్రమే ఉంటుంది అంటే వీధుల్లో ఉండే చిన్న రోడ్డు మార్గం అంత. రెండు ఆటోలు ఎదురెదురుగా వస్తే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఎక్కువ. ఇక జాతర సమయంలో పరిస్థితి మరీ భయనకంగా ఉంటుంది. ఇక ఇక్కడికి వేలాదిగా వచ్చే భక్తులకు సరైన నీటి సదుపాయం మరుగుదొడ్లు బాత్రూమ్స్ లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ అవసరం....**

రహదారి సమస్యలు తీరాలంటే కచ్చితంగా ఈ మార్గం లో ఉన్న 800 మీటర్ల రోడ్డుని డబల్ రోడ్డు గా విస్తరించి డివైడర్స్ ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఎన్నో దశాబ్దాలుగా ఇక్కడ ఉత్సవాలు జరుగుతున్న ఆలయ అభివృద్ధిపై పాలకులు ఎవరు దృష్టిసారించకపోవడం విచారకరం.

**మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించండి...**

గత పాలకులు ఎలాగో ఆలయాలు జాతర ప్రాంతాలను విస్మరించారు ఈ కాంగ్రెస్ పాలనలోనైనా భక్తుల కొంగుబంగారమైన కోట మైసమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న డిప్యూటీ సీఎం తో పాటు ఇద్దరు మంత్రులు, ఇల్లందు కారేపల్లి నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు తక్షణమే స్పందించి ఈ ఎనిమిది వందల మీటర్ల సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డు గా మార్చి డివైడర్లు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. దీంతోపాటు జాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సదుపాయం మరుగుదొడ్లు అదనపు భద్రత ఏర్పాట్లు చేయాలని వేడుకుంటున్నారు. మూడు నెలల్లో జాతర మహోత్సవం ప్రారంభం కానున్న దృష్ట్యా ఆ దిశగా ఉమ్మడి ఖమ్మం ముగ్గురు మంత్రులు సరిహద్దు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఆ దిశగా చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.





# ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక కార్యాచరణ

**కామారెడ్డిప్రతినిధి, జూలై 24(నినాదం)**

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, రైతులకు అవగాహన కల్పించడం, ఎరువుల లభ్యత, ఈ-పీఓఎస్ స్టాక్ నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపేలా పంటల వైవిధ్యీకరణపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రతి అంశంలో అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు ప్రణాళికతో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)చీ గిరి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి (డీఏఓ), జిల్లా సహకార అధికారి (డీసీఓ)రామ్మోహన్. మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలి**

**వనపర్తి ప్రతినిధి :** వ్యవసాయ రంగంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. శుక్రవారం పానగల్ మండలంలోని రాయిన్‌పల్లి, బుసిరెడ్డిపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడంతో పాటు, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ వాతావరణ సహిత వ్యవసాయ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. అలాగే భూమి ఆరోగ్యం పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మట్టి నమూనాలను క్రమం తప్పకుండా పరీక్షించి భూసార పరీక్షల నివేదికల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని కోరారు. భూసారాన్ని కాపాడడం ద్వారా దిగుబడులు పెరగడంతో పాటు వ్యవసాయం స్థిరమైన అభివృద్ధి దిశగా సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, డీఆర్డీఏ పీడీ ఉమాదేవి, తహసిల్దార్, ఎంపీడీఓ, క్షేత్ర స్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

**నల్లగొండ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన గడువులోగా రెండు జతల యూనిఫాంను విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.



చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్, ఎల్‌నినో నేపథ్యంలో పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలు, విత్తనాల అందుబాటు ,తదిత అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయాని కంటింజెంట్ ప్రణాళికను తయారు చేయాలని ఆదేశించారు. పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని, వరితో పాటు, 20 రకాల ఇతర పంటలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందన్న విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన సమయంలో ప్రతి విద్యార్థికి యూనిఫాం అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ఇందుకు గాను టైలర్ల సంఖ్యను పెంచడంతో పాటు, యూనిఫామ్ నాణ్యతగా ఉండాలని, యూనిఫామ్ కుట్టడంలో ఎలాంటి తేడాలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కార్య దర్శులు సవ్యసాచి ఘోష్, దాన కిషోర్, దివ్య దేవరాజన్, శ్రీనివాస్ నాయక్, జిల్లా నుండి స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమకరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డీఈఓ సుశీందర్ రావు, తదితరులు హాజరయ్యారు.

**పెబ్బేరు :** ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. శుక్రవారం పెబ్బేరు రైతు భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏవో షేక్ మున్నా, ఏఈఓ రజిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**నాగర్ కర్నూల్ జిల్లాను అభినందించిన సిఎస్..**

**నాగర్ కర్నూల్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, వివిధ సంక్షేమ విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన రెండు జతల ఏకరూప దుస్తులను నిర్ణీత గడువులోగా అందజేయడంతో పాటు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి కార్యాచరణను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీ, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫాంల కుట్టింపు పురోగతి, వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు, రైతులకు అందించాల్సిన సాంకేతిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూలు జిల్లాలో యూనిఫాంల తయారీ, పంపిణీ కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్న తీరును రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రత్యేకంగా అభినందించారు. కేజీబీవీ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంల పంపిణీతో పాటు మహిళా సంఘాల ద్వారా యూనిఫాంల కుట్టింపు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్‌ను ప్రశంసించారు. రాష్ట్ర స్థాయిలో యూనిఫాంల తయారీ కార్యక్రమంలో నాగర్‌కర్నూలు జిల్లా ముందంజలో ఉండడం అభినందనీయమని పేర్కొంటూ, ఇదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు కూడా నిర్ణీత గడువులోగా యూనిఫాంలు అందజేయాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 923 ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీలు, సంక్షేమ వసతి గృహాలు తదితర ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న 81,174 మంది విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులను అందించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫాంల కుట్టింపు పనులు వేగంగా కొనసాగుతున్నాయని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ తయారీ జరుగుతోందన్నారు. ఆగస్టు 10వ తేదీలోగా ప్రతి విద్యార్థికి మొదటి జత యూనిఫాంను అందజేసి, ఆగస్టు 25వ తేదీలోగా రెండో జత యూనిఫాం పంపిణీని పూర్తిచేసేలా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ప్రతి విద్యార్థికి సమయానికి యూనిఫాం అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోందని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించి జిల్లాలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 30వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ, పంటల ఎంపిక, మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ, ఉద్యాన, భూగర్భ జల, గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో రైతులకు అవసరమైన విత్తనాలు, సాంకేతిక సూచనలు, క్షేత్రస్థాయి సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ చిన్న ఓబులేసు, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, హార్టికల్చర్ అధికారి వెంకటేశం, భూగర్భ జలశాఖ అధికారి దివ్యతేజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శనివారం। తెలంగాణ
25 జులై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:
### బీజేపీ మండల అధ్యక్షుడు మేడవేణి శ్రీధర్



**బుగ్గారం, జూలై 24 (నినాదం ):** బుగ్గారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బుగ్గారం మండల కార్యవర్గ సమావేశాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ బుగ్గారం మండల ఇన్‌చార్జ్ కట్ట మహేష్ హాజరుకాగా, ముఖ్య అతిథిగా కొమ్ము రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మేడవేణి శ్రీధర్ మాట్లాడుతూ, బుగ్గారం మండలంలో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని సూచించారు. అనంతరం ముఖ్య నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

బీజేపీలో నూతన చేరికలు..

ఈ కార్యవర్గ సమావేశంలో విలాసాగరం వంశీతో పాటు పలువురు బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో నూతనంగా చేరారు. వారికి పార్టీ నాయకులు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథి కొమ్ము రాంబాబు, మండల ఇన్‌చార్జ్ కట్ట మహేష్‌ను మండల అధ్యక్షుడు మేడవేణి శ్రీధర్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి దొనకంటి అనిల్, ఉపాధ్యక్షులు కప్పల నరేష్, కప్పల మల్లేష్, సుంకం ప్రశాంత్, సుంకం గంగారెడ్డి, సాన మల్లేశం, బరతపు సంజు, చేనవేణి మల్లేష్, వెంకటేష్ తదితర మండల నాయకులు, వివిధ మోర్చాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బీరంగూడ నుండి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వరకు
## BRSV భారీ బైక్ ర్యాలీ
### ప్రత్యేక ఆకర్షణగా నందారం నరసింహ గౌడ్ నాయకత్వం!



**అమీన్ పూర్, జూలై 24,(నినాదం ):** హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (BRSV) ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాకు బీరంగూడ డివిజన్ నుండి అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నందారం నరసింహ గౌడ్ ప్రత్యేక వ్యూహంతో, భారీ జనసందోహంతో కదిలి వెళ్లారు. ఆయన నాయకత్వంలో వందలాది వాహనాలతో సాగిన ఈ ర్యాలీ ధర్నా ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పటాన్చెరు నియోజకవర్గ ప్రజానాయకులు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి ఆశీసులు మరియు ప్రత్యక్ష ఆదేశాల మేరకు నందారం నరసింహ గౌడ్ ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేశారు. బీరంగూడ నుండి ఇందిరా పార్క్ వరకు సుమారు 400 నుండి 500 మందికి పైగా యువకులు, దీ=ూఎ కార్యకర్తలు కార్లు, బైకులతో భారీ కాన్వాయ్‌గా కదిలి ప్రభుత్వానికి తమ నిరసన గళాన్ని గట్టిగా వినిపించారు. ఈ భారీ బైక్ ర్యాలీకి అడుగడుగునా నాయకులు నందారం నరసింహ గౌడ్ నాయకత్వ ప్రతిభ స్పష్టంగా కనిపించింది. కార్యకర్తలను సమన్వయం చేస్తూ, స్వయంగా ముందుండి నడిపించిన ఆయన.. స్థానిక యువతలో నూతనోత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. "ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి వెన్నంటి ఉంటూ, విద్యార్థి, యువజన సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దీ=ూ శ్రేణులు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నాయి" అని స్పష్టం చేశారు. నరసింహ గౌడ్ చేపట్టిన ఈ భారీ శక్తి ప్రదర్శన పటాన్చెరు రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

### గర్రెపల్లి సింగిల్ విండో పగ్గాలు కల్లేపల్లి జాని చేతికి....
## రైతు సంక్షేమానికి కొత్త ఊపు...
### ఛైర్మన్ గా బాధ్యతల స్వీకారం....



**సుల్తానాబాద్, జూలై 24 (నినాదం):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం (సింగిల్ విండో) నూతన ఛైర్మన్‌గా కల్లెపల్లి జానీ శుక్రవారం పాల కవర్గ సభ్యులతో కలిసి ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. సంఘం సీఈవో నబీద్దీన్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ గ్రామాల సర్పంచులు, మాజీసర్పం చులు, ప్రజా ప్రతినిధులు నూతన ఛైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధే తమ ప్రధానలక్ష్యమని నూతన ఛైర్మన్ కల్లెపల్లి జానీ పేర్కొన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు పాలకవర్గం సమిష్టిగా కృషిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి రమేష్‌తో పాటు పాలకమండలి సభ్యులు చిగురు రాజశేఖర్ రెడ్డి,ఎర్రంరాజిరెడ్డి, ఆసరి రమా, దాసరి రాజిరెడ్డి, కొమురవెల్లి చక్రధర్,మిరియాల సరోజన,పోచంపల్లి రాజు,పోతర వేణి తిరుపతి, రాయిల్ల.రాజమల్లు,తిప్పారపు స్వరూప,బిజిలి పెద్ద రాజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా పలువురు నూతన పాలకమండలి స భ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్
### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
### లక్ష 50 వేల రూపాయల విలువైన ఎల్‌ఓసి పంపిణీ



**పటాన్చెరు, జూలై 24 (నినాదం):** ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతీ నగర్ డివిజన్ బాంబే కాలనీకి చెందిన వలిగొండ ముత్యాలు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన ఒక లక్ష 50 వేల రూపాయల విలువైన ఎల్‌ఓసిని శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్‌ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ పై ఎమ్మెల్యే మందుల సామేల్ ఫైర్

**కోదాడ ప్రతినిధి (నినాదం):** నా సొంత నియోజకవర్గంలో కోమటిరెడ్డి బ్రదర్స్ జోక్యం చేసుకోవడం ఏమిటని తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ మండిపడ్డారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గంలో ఆర్‌అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేగా తనకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం లేకపోవడం పట్ల మందుల సామేల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరి కోమటిరెడ్డి బ్రదర్స్ పై నిప్పులు చెరిగారు. నాకు తెలియకుండా నా నియోజకవర్గంలో మొన్న మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నేడు మంత్రి వెంకట్ రెడ్డి పర్యటించారని.. సొంత పార్టీ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా.. ఎస్సీ ఎమ్మెల్యే అయన నన్ను కావాలనే వారు అవమానిస్తున్నారని సామేల్ ఆరోపించారు. ప్రోటోకాల్ కు విరుద్ధంగా శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి వెంకట్ రెడ్డికి మతిస్థిమితం లేకుండా పోయిందని మండిపడ్డారు.

రాహుల్, ఖర్గేలకు ఫిర్యాదు చేస్తా..

కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేల అంటే లెక్కలేకుండా పోయిందని, చిన్నచూపు చూస్తున్నారని సామేల్ విమర్శించారు. నా నియోజకవర్గంలోని మోత్కుర్ లో రెండు కిలోమీటర్ల రోడ్డు కోసం వంద సార్లు మంత్రి వెంకట్ రెడ్డి చుట్టు తిరిగినా పని చేయలేదని దుయ్యబట్టారు. మాదిగలు అంటే మీకు బానిసలు కాదని, తుంగతుర్తిలో నన్ను, నకిరేకల్ లో వేముల వీరేశంను పదేపదే చిన్నచూపు చూస్తూ అవమానిస్తున్నారన్నారు. ఎస్సీ నియోజకవర్గాల ఎమ్మెల్యేల పట్ల పార్టీ విధానం ఇదేనా అని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ను, ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ను, సీఎం రేవంత్ రెడ్డిని, భట్టి విక్రమార్కను అడుగుతున్నానని.. వారు కోమటిరెడ్డి బ్రదర్స్ వైఖరిపై స్పందించాలన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా కోమటిరెడ్డి బ్రదర్స్ సాగిస్తున్న పెత్తందారి రాజకీయాలపైన రాహుల్ గాంధీకి, ఖర్గేకు ఫిర్యాదు చేస్తానని సామేల్ ప్రకటించారు. నేను ఎవరికి భయపడే వ్యక్తిని కాదని, కేవలం నన్ను గెలిపించిన నా తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలకు మాత్రమే భయపడుతానని సామేల్ స్పష్టం చేశారు.

మాదిగలను అవమానిస్తే తగిన సమాధానం చెబుతా

వేముల వీరేశం నకిరేకల్ లో 68వేల ఓట్లతో, తుంగతుర్తిలో 52వేల ఓట్ల మెజార్టీతో గెలిచామని, మేం మీ వద్ద చేయి చాపలేదని సామేల్ గుర్తు చేశారు. తుంగతుర్తి, నకిరేకల్ లో బాగలేదని, పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని గాంధీభవన్ లో రాజగోపాల్ రెడ్డి మాట్లాడారని, ముందుగా మీ నియోజకవర్గాల్లో మీ సక్కదనం ఏందో ముందు కోమటిరెడ్డి బ్రదర్స్



చూసుకోవాలన్నారు. నల్లగొండ జిల్లా అంటే పోరాటాల గడ్డ అని, దళిత, గిరిజన, బలహీన వర్గాల బిడ్డలు ఉద్యమించిన జిల్లా అని.. ఈ జిల్లా మీ రాజ్యం కాదని, శ్రమజీవుల జిల్లా అని, ఈ పోరాటాల గడ్డలో తెలంగాణ పోరుబిడ్డ మందుల సామేల్ ఉంటాడని గుర్తు పెట్టుకోవాలన్నారు. అణగారిన వర్గాలను చిన్నచూపు చూస్తే అందుకు కోమటిరెడ్డి బ్రదర్స్ కు నేను సమాధానం చెబుతానన్నారు. +వశీస్త్రతీఖజూష్ట్రఅఎ=వటవతీవఅఎవ

రిజర్వ్ డ్ నియోజకవర్గాల్లో మీ పెత్తనం ఏంది..?

బీజేపీలోకి రాజగోపాల్ రెడ్డి ఎందుకుపోయి పోటీ చేశాడో ముందుగా పార్టీ కార్యకర్తలకు జవాబు చెప్పాలని, రాహుల్ గాంధీని, సోనియాగాంధీని తిట్టాడని, మళ్లీ వచ్చి కాంగ్రెస్ లో చేరి పోటీ చేసి గెలిచి.. మా నిఖార్సైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందంటూ మాట్లాడుతున్నాడని.. అలాగైతే ఇక్కడున్న సర్పంచ్ లు, నాయకులు అంతా ఎవరని సామేల్ ప్రశ్నించారు. మా నియోజకవర్గంలో మీ పెత్తనం ఎందని, మీ జులూం ఎందని కోమటిరెడ్డి బ్రదర్స్ ను ప్రశ్నించారు. అంబేద్కర్ రాజ్యాంగం మేరకు మాకు పోటీ చేసే అవకాశం వచ్చిందని, ఉద్యమ బిడ్డగా నా నియోజకవర్గం ప్రజలు నన్ను ఆదరించి గెలిపించారన్నారు. బీసీలకు కులగణనతో 52శాతం రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనపైన, సంక్షేమ పథకాలపైన ఒక్కనాడైనా సానుకూలంగా కోమటిరెడ్డి బ్రదర్స్ మాట్లాడరని విమర్శించారు.

కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయ జీవితానికి సమాధి కడుతా

జిల్లాలో మా ఎస్సీ ఎమ్మెల్యేల హక్కులను హరించే ప్రయత్నం మానుకోకపోతే మీ రాజకీయ జీవితానికి సమాధి చేసేందుకు దండోరా మోగిస్తానని సామేల్ హెచ్చరించారు. చావులకు, సంబురాలకు డప్పు కొట్టేది మేమే అని.. మీ వైఖరి మారకపోతే మీపై సమరానికి డప్పు కొట్టక తప్పదన్నారు. నా నియోజవర్గంలో తొమ్మిది మండలాల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలను ఆపేందుకు మీకు ఎవరు అధికారం ఇచ్చారని, మీకు ఏం హక్కు ఉందని సామేల్ ప్రశ్నించారు. అసెంబ్లీలో అడుగుపెట్టే దమ్ము మాకు కూడా ఉందని, మా సీట్లపై మీ పెత్తనం ఎందంటూ కోమటిరెడ్డి బ్రదర్స్ పై నిప్పులు చెరిగారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వొద్దు

రాహుల్ గాంధీని ప్రధాని చేస్తామని కోమటిరెడ్డి బ్రదర్స్ మాట్లాడుతున్నారని, వారు చేస్తే ప్రధాని కారని, మాదిగలు, లంబాడాలు, ఆదివాసీలు, గిరిజనులు, యాదవులు, రైతులు అంతా కాంగ్రెస్ ఓటు వేస్తే తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని, రేపు వాళ్లే మళ్లా కాంగ్రెస్ కు ఓట్లేసి రాహుల్ ను ప్రధాని చేస్తారని సామేల్ స్పష్టం చేశారు. తెలంగాణ కేబినెట్ లో మిగిలిన రెండు మంత్రి పదవుల్లో ఒకటి లంబాడా ఎమ్మెల్యేకు, ఇంకోటి యాదవ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు ఇచ్చి పార్టీ బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న ఆ వర్గాలకు న్యాయం చేయాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నానన్నారు. పార్టీ మారి వచ్చిన రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వొద్దన్నారు. +వశీస్త్రతీఖజూష్ట్రఅఎ=వటవతీవఅఎవ

నిన్న ఎంపీ చామల,సర్వోత్తం రెడ్డిలతో పోరు..
నేడు కోమటిరెడ్డి బ్రదర్స్ పై ఫైర్

తుంగతుర్తి నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల కాంగ్రెస్ అధ్యక్షులను ఎమ్మెల్యేగా మందుల సామేల్ ఎంపిక చేశారు. అయితే బీఆర్ఎస్ నుంచి వలస వచ్చిన వారికే పెద్దపీట వేశారంటూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి ఆర్. దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తంరెడ్డిలు అసమ్మతి లేవదీశారు. సామేల్ తీరుపై పీసీసీకి ఫిర్యాదు చేశారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు చామల, కోమటిరెడ్డి బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సామేల్ లతో వేర్వేరుగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందంటూ రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ వివాదం ఇలా ఉండగానే కోమటిరెడ్డి బ్రదర్స్ సామేల్ కు తెలియకుండా తుంగతుర్తి నియోజకవర్గంలో పర్యటించడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. దీంతో కోమటిరెడ్డి బ్రదర్స్ తో తాడోపేడో తేల్చుకునేందుకు సామేల్ సిద్దపడినట్లుగా భావిస్తున్నారు.

# ధర్నా చౌక్ కి కదిలిన పటాన్చెరు యువతరం..

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో 300కు పైగా వాహనాలతో భారీ ర్యాలీ..పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..

**పటాన్చెరు, జూలై 24 (నినాదం):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ.. ప్రశ్నించిన వారిపై దమనకాండ కొనసాగిస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న విద్యార్థి లోకానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా శుక్రవారం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులు, యువకులు ద్విచక్ర వాహనాలు, 300 పైగా కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని విమర్శించారు. గత 12 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో 158 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. నీట్ వంటి కీలకమైన జాతీయ స్థాయి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం మూలంగా లక్షలాది మంది



విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరులో పారదర్శకత కరువైందని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంలో న్యాయం చేయాలంటూ లక్షలాదిమంది విద్యార్థులు ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా శాంతియుత నిరసన ప్రదర్శనలు చేపడుతుంటే.. అత్యంత పాశవికంగా లాఠీచార్జీలు,



టియర్ గ్యాస్ ప్రయోగిస్తూ కేంద్ర ప్రభుత్వం నియంత పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి విభాగం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ గా బదిలీ పై వెళ్లిన కొండపల్లి శ్రీదేవి
### ఘనంగా సన్మానించిన మండల పరిషత్ అధికారులు







తల్లాడ, జూలై 24(నినాదం ) తల్లాడ మండల కేంద్రం లో గత ఐదు సంవత్సరాల నుండి ఎంపీవో గా విధులు నిర్వహిస్తు అధికార బదిలీలో భాగంగా ఎంపీడీఓ గా ప్రమోషన్ వచ్చి భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ టేకులగూడెం మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ గా వెళ్లిన కొండపల్లి శ్రీదేవి ని శుక్రవారం తల్లాడ మండల పరిషత్ కార్యాలయం లో అధికారులు, సెక్రటరీలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ అంబటి శ్రీధర్ రాజు, సెక్రటరీ లు ప్రసాద్, శ్రీను, పానకాలు, ప్రశాంత్, రాంబాబు, నవీన్, వేణు, రమేష్, రాజ్యలక్ష్మి, మైబుబి, వెంకట లక్ష్మీ, హారతి, మండల పరిషత్ సిబ్బంది మధు, వాణిశ్రీ, రాజు ఆపరేటర్లు రామారావు శ్రీకాంత్ నరేష్ లు పాల్గొన్నారు...

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

### ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి
### మెట్ పల్లి గురుకులం, డబ్బా మిషన్ భగీరథ గ్రిడ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్...

**మెట్ పల్లి జూలై 24: ( నినాదం ):** విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సరఫరాలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని జగిత్యాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజగౌడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెట్‌పల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలను సందర్శించిన ఆయన వంటశాలలను పరిశీలించారు. వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, భోజన తయారీ విధానాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు ప్రతిరోజూ పరిశుభ్రమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భోజన నాణ్యత విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించిన ఆయన స్పష్టమైన లక్ష్యంతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నిరంతర శ్రమ విజయానికి పునాదులని పేర్కొంటూ ఉన్నత విద్యపై దృష్టి సారించాలని



ప్రోత్సహించారు. తదుపరి ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని మిషన్ భగీరథ గ్రిడ్‌ను సందర్శించి తాగునీటి శుద్ధి, సరఫరా వ్యవస్థను పరిశీలించారు. నీటి నాణ్యత పరీక్షల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు ఎల్లప్పుడూ స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందేలా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. నిర్వహణలో లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా



ఏర్దండి గ్రామంలో ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ లింబాద్రి, మిషన్ భగీరథ ఈఈ జానకి, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో గణేష్, ఎంపీఓ రామకృష్ణరాజు, కళాశాల ప్రిన్సిపాల్, గ్రామ సర్పంచ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కొల్చారం జూలై 24 నినాదం ) :** మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలో ని ప్రధాన రహదారిపై కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా ప్రధాన రహదారి 76 5 డి పై బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కొల్చారం యువత బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వనమాల శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కొల్చారం బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ గౌడ్ కొల్చారం ఉప సర్పంచ్ కొరంపల్లి రాణి గోపి మాజీ సర్పంచ్ కరెంటు రాజా గౌడ్ సొసైటీ చైర్మన్



మనోహర్ కొల్చారం గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు సాతల్లి చేతులు నేరెళ్ల సత్యనారాయణ కృష్ణ గడ్డం యాదగిరి భద్ర పాండ్ర శ్రీనివాస్ మ్యాదరి సత్యనారాయణ భద్ర వరిగుంతం సంతోష్ గ్యాస్ కృష్ణ చిన్న రాములు చెన్నయ్య తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్ ఖండనీయం
### కేంద్ర విద్యా శాఖ మంత్రిని భర్తరఫ్ చేయాలి
### ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు తాండ్ర గౌతం సాహూ



**సుల్తానాబాద్, జూలై 24 (నినాదం):** రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా శుక్ర వారం సుల్తానాబాద్ మండలంలో ఎస్ఎఫ్ఐ, ఏ ఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అ ధ్యక్షుడు తాండ్ర గౌతం సాహూ మాట్లాడుతూ, విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారి పై కేంద్ర బలగాలతో లాఠీ చార్జ్ చేయడం ప్రజా స్వామ్య విరుద్ధమని ఖండించారు. 22 లక్షల మంది వి ద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారి సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధా న్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్చేశా రు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్, రాజు, అరవింద్, మణి, దినేష్, రిషి, చరణ్, ఏఐ ఎస్ఎఫ్ నాయకుడు పల్లె శ్రీహర్ష తదితరులు పా ల్గొన్నారు.

### కేజీబీవీ భూపతిపూర్ లో
## స్పాట్ అడ్మిషన్లకు గ్రీన్ సిగ్నల్.....
### సీఈసీ ఫస్ట్ ఇయర్‌లో 15 సీట్లు ఖాళీ...
### స్పెషల్ ఆఫీసర్ ఎం సప్న...



**సుల్తానాబాద్, జూలై 24 (నినాదం):** సుల్తానాబాద్ మండలం భూపతిపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ )లో ఇం టర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ గ్రూప్‌లో ఖాళీగా ఉన్న 15 స్పాట్ అడ్మిషన్ల భర్తీకి దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం. స్వప్న తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన అర్హత కలిగిన బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఆసక్తి గల విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు అడ్మిషన్ల కు సంబంధించిన పూర్తి వివరాల కోసం 98494 90479 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వి ద్యార్థినులు ఉన్నత విద్యలో అడుగు పెట్టాలని స్పెషల్ ఆఫీసర్ కోరారు.

శనివారం, తెలంగాణ
25 జూలై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## అంటువ్యాధుల నివారణకు పందుల తరలింపు

**చింతపల్లి, జూలై 24 (నినాదం):** ప్రస్తుత వర్షాకాల పరిస్థితుల్లో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణకు చింతపల్లి గ్రామ పంచాయతీ ముందస్తు చర్యలు చేపట్టింది. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, దోమలు, ఈగలు వ్యాధులకు కారణమయ్యే పరిస్థితులను నివారించేందుకు గ్రామంలో స్వేచ్ఛగా సంచరిస్తున్న పందులను గ్రామ పరిధి నుంచి ఇతర ప్రాంతాలకు తరలించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ నాయకత్వం వహించారు. గ్రామంలో పందులు సంచరించడం వల్ల చెత్త పేరుకుపోవడం, అపరిశుభ్ర వాతావరణం ఏర్పడడం, వర్షాకాలంలో అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో



పర్యటించిన సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్, పందుల యజమానులతో మాట్లాడి గ్రామంలో పందులను స్వేచ్ఛగా తిరగనీయకుండా ఇతర ప్రాంతాలకు తరలించాలని కోరారు. యజమానులు కూడా గ్రామ పంచాయతీ సూచనలకు సహకరించి పందులను గ్రామం వెలుపలికి తరలించారు. దీంతో గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ఇది దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు సభ్యులు చెట్లపల్లి స్వాతి హరిప్రసాద్ పాల్గొని 12వ వార్డులో పందులను గ్రామం వెలుపలికి తరలించే ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామ పంచాయతీకి సహకరించాలని సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. గ్రామం నుంచి పందులను తరలించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని గ్రామ పంచాయతీని కోరారు.

## స్వయం ఉపాది తో రాణించాలి

... ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, జూలై 24(నినాదం):** ఉద్యోగ, ఉపాది కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని కల్వ కుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. నిరుద్యోగ యువతీ, యువ కులు స్వయం ఉపాది పథకాలు చేపట్టి తాము ఉపాది పొందుతూ, మరికొంద రికి ఉపాది చూపాలని ఆయన కోరారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన దామోదర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, జైపాల్ రెడ్డిలు కందుకూరు చౌరస్తా లో ఏర్పాటు చేసిన చెన్న పట్నం ఫిల్టర్ కాఫీ హౌస్ ను శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యేను నిర్వాహ కులు సత్కరించి అభినందిం చారు. అంది వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకొని జీవితాన్ని ఉన్నతంగా మలుచుకోవాలన్నారు. ఉపాధి పథకాలకు ప్రభుత్వంతో పాటు బ్యాంకర్లు తోడ్పాటునందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు దేవేందర్ రెడ్డి, ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ ,మాజీ సర్పంచ్ బొజ్జ వెంకట్రా శీ రెడ్డి, నాయకులు పెంటారెడ్డి, శేఖర్ రెడ్డి, సులోచన, మనీష, అర్చన, కల్పన, సురేందర్రెడ్డి, పుష్ప, వెంకట్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, సుజిత్ రెడ్డి, ప్రియాంక, కొండల్ రెడ్డి, అనంత రెడ్డి, శ్రీనివాస్రెడ్డి, అంజిరెడ్డి. అశోక్ రెడ్డి,, విక్రమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వారాహి నవరాత్రుల్లో గోరింటాకు వేడుక..



**సుల్తానాబాద్, జూలై 24 (నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపా లస్వామి ఆలయ ప్రాంగణంలోని సాంబశివాల యంలో జరుగు తున్న వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం గోరింటాకు వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు కుంకుమాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆల య పురోహితులు పారువెల్ల రమేష్ శర్మ మాట్లాడు తూ, గౌరీదేవి సృష్టించిన పవిత్ర వృక్షమే కాలక్రమే ణా గోరింటాకుగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఆషాఢ మాసంలో గోరింటాకు ధరించి గౌరీదేవిని ఆరాధించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని చెప్పారు. సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యువసంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్‌కుమార్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి




**ఆమనగల్లు, జూలై 24(నినాదం):** నీట్ పరీక్షా పత్రాల లీకేజీ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ లీగల్ సెల్ డిమాండ్ చేసింది. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రలీగన్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో హైకోర్టు ఆవరణలో న్యాయవాదులు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్లు,అధికార ప్రతినిధులు కానం గణేష్‌గౌడ్, శిరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం నిస్సుగ్గుగా విద్యా ప్రమాణాలను పాటించకుండా కష్టపడి ఎన్నో ఉన్నత ఆశయాలతో చదివి నీట్ పరీక్ష రాస్తే..! ఆర్ఎస్ఎస్ భావజాల వ్యాప్తి కోసం దేశ చరిత్రను మరుగున పడే విధంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తుంగలో తొక్కి దేశ విద్యా విధానానికి తూట్లు పొడిచే విధంగా విద్యార్థుల జీవితాల్లో చీకట్లను నింపి బిజెపి ప్రభుత్వం భుజాలు తరుముకోవడం సిగ్గుచేటని ఆయన ఘాటుగా విమర్శించారు. దేశ రాజధాని నడిబొడ్డున విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం పార్లమెంట్ భవనం,ప్రధాని నివాసాని రొడ్లెక్కి ముట్టడించిన కూడా దేశ పౌర సమాజాన్ని దేశ ద్రోహులుగా చిత్రీకరిస్తున్నారే తప్పా...! దేశ భవిష్యత్తు తరాల అభ్యున్నతిని ఆలోచించకపోవడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చేసి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అమలుపరిచే విధంగా నరేంద్ర మోడీ పాలన కొనసాగుతుందని ఆ కుట్రలో భాగంగానే రాజ్యాంగ మార్పు ప్రయత్నం,విద్యా విధానంలో పేపర్ లీకుల తతంగం,పాఠ్యాంశాలలో హిందూ మత ప్రచార బోధన ప్రణాళికలు జరుతున్నాయని ఆయన ఆరోపించారు.

బిజెపి పార్టీకి దేశ సంక్షేమం పట్ల నిబద్ధత ఉంటే మత పునాదులతో దేశ విచ్ఛిన్నకర చిచ్చుకు స్వస్తి పలికి అగమైపోయిన దేశ విద్యార్థి భవిష్యత్తు తలరాతలకు నీట్ లేకులతో గీతలు రాసి విద్యార్థులు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన ప్రధాని నరేంద్రమోడీ చొరవ తీసుకుని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు ప్లకార్డులు ప్రదర్శించి ఆందోళనలో పాల్గొన్నారు.

## మద్దూరులో మిస్సింగ్.. జాజాపూర్‌లో శవం లభ్యం





**నారాయణ పేట ప్రతినిధి, జూలై 24, (నినాదం):** నారాయణ పేట జిల్లా మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాదరవ్‌పల్లి గ్రామానికి చెందిన శాంతమ్మ ఈ నెల 11వ తేదీన ఇంటి నుంచి ఫంక్షన్‌కు వెళ్తున్నట్లు చెప్పి బయలుదేరిన అనంతరం కనిపించకుండా పోయింది. కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో ఆమె కుమారుడు మహేష్ ఈ నెల 15న మద్దూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు గా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం నారాయణ పేట మండలం జాజాపూర్ గ్రామ శివారులోని ఓ చెరువు సమీపంలోని చెట్ల పొదల్లో శాంతమ్మ మృతదేహం లభ్యమైందని మద్దూరు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మృతురాలి ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాల కోసమే హత్య జరిగి ఉండవచ్చనే అనుమానంతో పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు, పోస్టుమార్టం నివేదికతో పాటు దర్యాప్తులో లభించే ఆధారాల ఆధారంగా కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో నిందితులను త్వరలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఇదంతా నాణ్యానికి ఒకవైపు అయితే... శుక్రవారం నాడు శాంతమ్మ మృతదేహానికి జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో గల పాత ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వర్తించిన అనంతరం మృతదేహాన్ని శాంతమ్మ కుటుంబీకులకు అప్పగించిన వైద్యులు. అట్టి శవాన్ని అంబులెన్స్ లో తీసుకొని నేరుగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేస్తూ రాస్తారోకో నిర్వహించిన శాంతమ్మ కుటుంబీకులు. వీరికి మద్దతుగా ధర్మసమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... 19వ తేదీ ఈనాడు శాంతమ్మ కుటుంబీకులు మద్దూరు లోని పలు ప్రాంతాల్లో సిసి పుటేజీల ద్వారా అనుమానితుడిని గుర్తించి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. అట్టి అనుమానితుడిని పోలీసులు వదిలేసినట్టు తెలిపారు. ఇట్టి కేసుని దర్యాప్తు చేయడంలో మద్దూర్ ఎస్సై నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపించారు. శాంతమ్మ కుటుంబీకులు ఒత్తిడి తీసుకురావడంతో అదే అనుమానితుడిని పోలీసులు తీసుకువెళ్లి అతడి ద్వారానే మృతురాలి శవాన్ని నారాయణ పేట మండలం జాజాపూర్ వద్ద గల వాగు ముళ్ళ పొదల్లో కుళ్ళిన శవాన్ని గుర్తించి తీసుకొచ్చినట్టు తెలిపారని కుటుంబీకులు తెలిపారు. పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ధర్మాసమాజ్ పార్టీ నాయకులు తెలిపారు. నిందితులకు కఠిన శిక్ష విధించాలని, శాంతమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ విభాగాలు విద్యాసంస్థలు యువజన సంఘాలు ఏకమై మై భారత్ లక్ష్యాలు సాధించాలి..

### జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పిలుపు

**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 24 (నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రభుత్వ విభాగాలు, విద్యా సంస్థలు, యువజన సంఘాలు, ఇతర భాగస్వాములు ఉమ్మడిగా పని చేసి 'మై భారత్' లక్ష్యాలను సాధించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ విసి హాల్ లో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మై భారత్ సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 'మై భారత్' కార్యక్రమాల సమన్వయం, పర్యవేక్షణ మరియు సమర్థవంతమైన అమలును సులభతరం చేయడానికి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ ఆమోదంతో జిల్లా సలహా కమిటీ (డీఎసి) మరియు జిల్లా సమన్వయ కమిటీ (డీఎస్సీ)లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మైభారత్ పోర్టల్ లో 15-29 సంవత్సరాల వయస్సు గల యువతకు స్వచ్ఛంద సేవ, నాయకత్వ అభివృద్ధి, నైపుణ్యాల పెంపు, ఇంటర్న్‌షిప్‌లు, దేశ నిర్మాణంలో చురుకైన భాగస్వామ్యం కోసం మై భారత్ పోర్టల్ లో తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. మల్కాజిగిరి జిల్లాకు 80,044 మంది యువత రిజిస్ట్రేషన్ ను లక్ష్యంగా నిర్ణయించారన్నారు. కలెక్టరేట్ లోని వివిధ శాఖల వారీగా యువత రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని కేటాయించి నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మేడ్చల్ లో మై భారత్ నమోదు అవగాహన కార్యక్రమాన్ని



జిల్లా వ్యాప్తంగా అమలు చేయడానికి సంబంధిత శాఖలు, సంస్థల భాగస్వాముల సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. మై భారత్ పోర్టల్‌లో అర్హులైన యువత నమోదును గరిష్ఠ స్థాయికి చేర్చడానికి శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని అర్హులైన ప్రతి యువకుడు 'మై భారత్ పోర్టల్'లో నమోదు అయ్యేలా, విద్యాసంస్థలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, భారత్ స్కౌట్స్ & గైడ్స్, యూత్ క్లబ్‌లు, స్వయం సహాయక బృందాలు ఇతర సామాజిక సంస్థల ద్వారా అవగాహన ప్రచారాలు, నమోదు శిబిరాలు విస్తరణ కార్యక్రమాలను నిర్వహించాలని అదనపు కలెక్టర్ అన్ని సంబంధిత శాఖలను ఆదేశించారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు, పాఠశాలలు, పురపాలక సంఘాలు గ్రామ పంచాయతీలలో విస్తృత నమోదు శిబిరాలను నిర్వహించాలని, సమీకరణ కోసం ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, భారత్ స్కౌట్స్ & గైడ్స్, యూత్ క్లబ్‌లను ఉపయోగించుకోవాలని సూచించారు. 'మై భారత్' పోర్టల్ గురించి విస్తృత అవగాహన కల్పించడానికి గ్రామ సభలు, సామాజిక సమావేశాలు శాఖాపరమైన ప్రచార కార్యక్రమాలను ఉపయోగించుకోవాలన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మై భారత్ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా సలహా కమిటీ సభ్య కార్యదర్శి అయిన బి. స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుత్కర్, మై భారత్ రిజిస్ట్రేషన్ అవగాహన కార్యక్రమం యొక్క లక్ష్యాల గురించి వివరించారు. స్వచ్ఛంద సేవ, నాయకత్వ అభివృద్ధి, పౌర భాగస్వామ్యం మరియు సామాజిక సేవ ద్వారా దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించడమే మై భారత్ యొక్క దార్శనికత అని ఆమె వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు వికసిత్ భారత్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి లీడ్ బ్యాంక్ మేనేజర్ సి. శివ ప్రసాద్; జిల్లా పరిశ్రమల కేంద్రం (డిఐసి) జనరల్ మేనేజర్ డి. వినయ్ కుమార్; జిల్లా యువజన సేవలు క్రీడల ఇన్‌చార్జ్ అధికారిణి రేణుకా దేవి; డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివ రావు; ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి డా. ఎం. హరిప్రసాద్ హాజరయ్యారు. డాక్టర్ సాహుల్, ఎన్‌సిసి నోడల్ అధికారి, ఎ. శ్రీలత భారత్ స్కౌట్స్ & గైడ్స్/హిందుస్థాన్ స్కౌట్స్ & గైడ్స్ నోడల్ అధికారి; మోసెస్, కార్యదర్శి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ; ఎం. రాధిక, జిల్లా ఉపాధి అధికారి, నైపుణ్యాభివృద్ధి శాఖ మరియు మైభారత్ ప్రతినిధులు దాసరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ జన్మదిన వేడుకలు

### ఘనంగా నిర్వహించిన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్



**అమీన్ పూర్, జూలై 24,(నినాదం ):** అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో వారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు ఎన్ఎస్జీ (చీచీ+) యువ సేన సభ్యుల సమక్షంలో మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో, పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి పథంలో నడిపించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్నో దేశాల నుంచి భారీ పెట్టుబడులను తెలంగాణకు రప్పించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడని కొనియాడారు. కేటీఆర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ, ప్రజలకు మరింత సేవ చేసేలా దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఎన్ఎస్జీ యువ సేన సభ్యులు పాల్గొన్నారు.

## రాఘవపూర్ లో వనమనోత్సవం 4 వేల ఈత మొక్కలు నాటారు

### కామరెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ముకుంద.



**కామారెడ్డి రూరల్,జూలై 24 ( నినాదం ) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు రాఘవపూర్ గ్రామంలో ముకుందరెడ్డి ఆధ్వర్యంలో 4000 ఈతమొక్కలు నాటడం జరిగింది ఇందులో కామారెడ్డి సొసైటీ నెంబర్ 1 గ్రూపు వారు 2000 చెట్లు సొసైటీ నెంబర్ 2 గ్రూపు వారు 2000 చెట్లు నాటడం జరిగింది ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటి పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని మరియు ఈత మొక్కలు తాటి మొక్కలు పర్యావరణానికి తోడ్పడడమే కాకుండా గీత కార్మికుల వృత్తికి జీవనోపాధి కూడా అందిస్తాయని ఆయన తెలిపారు. అలాగే కామారెడ్డి ఏపీవో అన్నపూర్ణ గారు మాట్లాడుతూ ఒక్కొక్క మొక్కపరిరక్షణ కోసం ఐదు రూపాయలు కేటాయిస్తారుఅందరూ తమ వంతు బాధ్యతగా మొక్కల సంరక్షణకు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినీల నరేష్,ట్రైనింగ్ ఏ. ఈ. ఎస్ అరుణ్ చంద్ర ఎక్సైజ్ సీఐ లు సంపత్ కృష్ణ ,సుందల్ సింగ్ ఎస్సైలు విక్రమ్ కుమార్,శ్రీనివాస్,రచన గారు పంచాయతీ సెక్రెటరీ మాధవి లత గౌడ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్,జీవన్ గౌడ్,చంద్ర గౌడ్,నారా గౌడ్,గోపి గౌడ్,శ్రీధర్ గౌడ్ ,రమేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాన్,ఫరీద్ కానిస్టేబుల్స్ మునావర్ గోరి,పవన్,బాబు,శరత్,దినేష్ అమృత్ రెడ్డి,రాజు ల,శంకర్ ,వందన,శిరీష తదితరులు పాల్గొన్నారు

## ధర్నాకు మద్దతు పలికిన ఆర్ఎస్వి...



**ఆర్మూర్, జూలై 24( నినాదం ):** ఢిల్లీలో విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా, ఇందిరా పార్క్ వద్ద టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన సంఘీభావ ధర్నాకు బి. ఆర్. ఎస్ . వి. బాల్కొండ నియోజకవర్గస్థాయి నాయకులు మద్దతు తెలియజేశారు. శుక్రవారం ఉదయం పలు వాహనాలలో టిఆర్ఎస్వి నియోజకవర్గ స్థాయి నాయకులు బయలుదేరి కేటీఆర్ సంఘీభావ ధర్నాకు మద్దతు పలికారు.

## సర్ పై మరోసారి ప్రత్యేక సమీక్ష సమావేశం...



**ఆర్మూర్,జూలై 24 ( నినాదం):** బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల్ లో సర్ ఓటర్ నమోదు ప్రక్రియలో భాగముగా డెత్, షిఫ్టింగ్, డబుల్ ఓట్ల పైన మండల కాంగ్రెస్ పార్టీ బి. ఎల్. ఏ. ల, సమావేశాన్ని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ సర్ఇంచార్జ్ వరప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఏర్గట్ల మండలం సర్ ఓటర్ నమోద్ 100% పూర్తి అయిందని,ఒక్కసారి మళ్లీ బి. ఎల్. ఏ. లు,డిలీట్ ఓట్ల పైన శ్రద్ధ పెట్టి ఇంటి ఇంటికి వెళ్లి తెలుసుకుని, సరి చూసుకొని ఏమైనా తప్పులు యుంటే మా దృష్టికి తీసుకురావాలని, ఈ రోజు నుండి కొత్త ఓట్లను గుర్తించి నమోద్ ఫారం 6 లో ఇవ్వాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటర్ తప్పి పోకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం సర్ ఇంచార్జ్ వరప్రసాద్ ని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ఘనంగా సన్మానం చేశారు. ఇట్టి ఈకార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్, మాజీ అధ్యక్షులు సోమా దేవరెడ్డి, గుమ్మిర్యాల్, తడుపాకల్, నాగేంద్ర నగర్ గ్రామాలసర్పంచులు, ఉపసర్పంచ్లు కిషోర్, జాకీర్, రఘుపతి, రాకేష్, దోశీచందా లింగారెడ్డి, మల్లారెడ్డి, తోర్తి దానం మోహన్, రాకేష్, ముత్తెన్న, సాయి, అజయ్, సలీం, అరుణ్, రాజు, దేవన్న, నందు, గంగా భూమన్న, హరీష్ , మండల బి ఎల్ ఏ లు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## నిజాంసాగర్ కాటేజీల్లో రూ.1.75 లక్షల విలువైన వస్తువుల చోరీ కేసు ఛేదన

### ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్.

### కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

**కామారెడ్డి రూరల్,జూలై 24 ( నినాదం ) :** నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్చంపేట్ గ్రామ శివారులో గల గోల్ బంగ్లా సమీపంలో నిర్మాణంలో ఉన్న కాటేజీల్లో జరిగిన చోరీ కేసును నిజాంసాగర్ పోలీసులు విజయవంతంగా ఛేదించి ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశారు. దర్యాప్తులో భాగంగా,కాటేజీల్లో గతంలో పనిచేసిన ఇద్దరు వ్యక్తులు ఆన్‌లైన్ బెట్టింగ్,మద్యానికి బానిసలై ఉద్యోగాలు కోల్పోయారు. తమను ఉద్యోగం నుంచి తొలగించిన సంస్థ ఎండీ శ్రీ దీపక్‌పై కక్ష పెంచుకుని, ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి సమయంలో మారుతి రిట్జ్ (AP09CM6006) కారులో పటాన్‌చెరువు నుంచి అచ్చంపేట్‌కు చేరుకుని,ఎవరూ లేని సమయంలో గదికి ఉన్న తాళాన్ని రాయితో పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అనంతరం రెండు కట్టర్లు,రెండు వెల్డింగ్ మిషన్లు,ఒక ఉక్కుక్లిప్పింగ్ బాక్స్‌తో పాటు మొత్తం రూ. 1,75,000/- విలువైన వస్తువులను చోరీ చేసి కారులో తీసుకెళ్లారు. ఈ ఘటన పై కాటేజీ సూపర్వైజర్ అందె మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి పర్యవేక్షణలో,బాన్సువాడ రూరల్ సీఐ ఎ. తిరుపయ్య శాస్త్రీయ దర్యాప్తు,సాంకేతిక ఆధారాల సహాయంతో విచారణ చేపట్టారు. టెక్నికల్ డేటా,ఇతర ఆధారా లను విశ్లేషించి నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా వారు నేరాన్ని అంగీకరిం చారు. అరెస్ట్ చేసిన అంతర్రాష్ట్ర నిందితులు:నా1: గట్టు రాకేష్(29),భూపాలపల్లి జిల్లా,తెలంగాణ రాష్ట్రం.నా2: తమ్మినేని లక్ష్మణ్ రావు అలియాస్ శివ(25),శ్రీకాకుళం జిల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.



**నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు.**
రెండు కట్టర్లు,రెండు వెల్డింగ్ మిషన్లు,ఒక ఉక్కు క్రిపర్ పర్,మారుతి రిట్జ్ కారు (AP09CM6006), రెండు మొబైల్ ఫోన్లు. మొత్తం సుమారు రూ. 1.75 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. సాంకేతిక ఆధారాలు,శాస్త్రీయ దర్యాప్తుతో కేసును వేగంగా ఛేదించి,ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసి,చోరీకి గురైన మొత్తం సొత్తును స్వాధీనం చేసుకున్న బాన్సువాడ రూరల్ సీఐ ఎ. తిరుప య్య,నిజాంసాగర్ ఎస్.ఐ. జె. శివకుమార్,టెక్నికల్ టీమ్ మరియు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డ్ శ్రీనివాస్ కుటుంబానికి 5లక్షల ఎక్స్ గ్రేషియా



**కామారెడ్డిప్రతినిధి, జూలై 24(నినాదం):** విధి నిర్వహణలో హోంగార్డ్ శ్రీనివాస్ గతేడాది మరణించారు. మరణించిన హోంగార్డు కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. కామారెడ్డి జిల్లాకు చెందిన ఆయన కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియాను శ్రీనివాస్ భార్య రేఖ బ్యాంకు ఖాతాలో జమచేశారు. ఈ మేరకు రేఖ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాజేశ్ ను కలుసుకొని ఎక్స్‌గ్రేషియా సాయం అందేలా చర్యలు తీసుకున్న తెలంగాణ ప్రభుత్వానికి, పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ... విధి నిర్వహణలో సేవలందించిన హోంగార్డుల కుటుంబాల సంక్షేమంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. మరణించిన హోంగార్డుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పోలీసు శాఖ తరపున అవసరమైన సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించిన ఆయన, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు వారికి సకాలంలో అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మినీ క్రీడా స్టేడియం నిర్మాణం ఏర్పాటు చేయాలని మంత్రి జూపల్లికి వినతి

కోడేరు జూలై 24( నినాదం ).. కోడేరు మండల కేంద్రంలో ఆధునిక వసతులతో మినీ క్రీడా నిర్మాణం ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు శుక్రవారం నాడు కోడేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్ యాదవ్ గారి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు కోడేరు మండలంలో క్రీడా లవైపు యువత శ్రద్ధ చూపుతున్నారని జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో ప్రతిభ కనపరుస్తున్నారని యువతకు క్రీడా మైదానం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని మంత్రిగారికి వినతిపత్రం ఇచ్చారు తక్షణమే పరిపాలన అనుమతులు తీసుకొని ఆధునిక వసతులతో మినీ క్రీడా నిర్మాణం ఏర్పాటు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు నుకోరారు.

శనివారం । తెలంగాణ
25 జూలై 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం





# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**నాగర్ కర్నూల్ జూలై 24 (నినాదం)**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా తూడుకుర్తి గ్రామంలో కొనసాగుతున్న ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని 146, 147, 148, 149 పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వారు బూత్‌ల వారీగా నమోదవు తున్న ఓటర్ల వివరాలు, డిజిటలైజేషన్ పురోగతి, పెండింగ్ నమోదులు, అధికారుల పనితీరును సమీక్షించారు. సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకుని, నమోదు ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తూడుకుర్తి గ్రామ పరిధిలో మొత్తం 5,419 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 4,668 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని, ఇంకా 781 మంది ఓటర్ల వివరాలను నమోదు చేయాల్సి ఉందని, ఈ సందర్భంగా ఆర్డీవో అర్చన గ్రామంలో చేపట్టిన డిజిటలైజేషన్ పనుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాల వారీగా పురోగతిని వివరిస్తూ, 144వ పోలింగ్ కేంద్రంలో మొత్తం 1,059 మంది ఓటర్లలో 887 మంది వివరాలు నమోదు చేసి, ఇంకా 172 మంది వివరాలు నమోదు చేయాల్సి ఉందన్నారు. 145వ పోలింగ్ కేంద్రంలో 1,223 మంది ఓటర్లలో 965 మంది వివరాలు నమోదు చేసి,





258 మంది వివరాలు పెండింగ్‌లో ఉన్నా యని తెలిపారు. అదేవిధంగా 146వ పోలింగ్ కేంద్రంలో 870 మంది ఓటర్లలో 824 మంది వివరాలు నమోదు చేసి, కేవలం 46 మంది వివరాలు మాత్రమే నమోదు చేయాల్సి ఉందన్నారు. 147వ పోలింగ్ కేంద్రంలో 909 మంది ఓటర్లలో 744 మంది వివరాలు నమోదు చేసి, 165 మంది వివరాలు నమోదు చేయాల్సి ఉందని తెలిపారు. 148వ పోలింగ్ కేంద్రంలో 641 మంది ఓటర్లలో 564 మంది వివరాల డిజిటలైజేషన్ పూర్తికాగా, 77 మంది వివరాలు నమోదు చేయాల్సి ఉందన్నారు. 149వ పోలింగ్ కేంద్రంలో 717 మంది ఓటర్లలో 654 మంది వివరాలు నమోదు చేసి, ఇంకా 63 మంది ఓటర్ల వివరాలు నమోదు చేయాల్సి ఉందని నాగర్ కర్నూల్ ఆర్డీవో అర్చన కలెక్టర్‌కు వివరించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ, ఆగస్టు 3వ తేదీలోపు ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని, ఇంటింటికీ వెళ్లి పెండింగ్‌లో ఉన్న ప్రతి ఓటరు వివరాలను సేకరించి నమోదు చేయాలని స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, నమోదు చేసే ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికా రులు, సూపర్‌వైజర్లు, రెవెన్యూ సిబ్బంది పరస్పర సమన్వయంతో పని చేసి నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా సమగ్రత, పారదర్శకతను కాపాడడంలో డిజిటలైజేషన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న కలెక్టర్, ఈ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతతో నిర్వహించి ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. వారి వెంట నాగర్ కర్నూల్ ఆర్డిఓ అర్చన, నాగర్ కర్నూల్ తాహసిల్దార్ తబితా రాణి,డిటి కిరణ్ కుమార్, పోలింగ్ కేంద్రాల బూతు స్థాయి అధికారులు, సూపర్వైజర్లు తదితరులు ఉన్నారు

**చేవెళ్ల :** ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కె. కిరణ్మయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం చేవెళ్లలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. చేవెళ్ల లో కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. వంటగది స్టోర్ రూమ్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆమె వైద్య సేవలు, రోగులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, రికార్డులను తనిఖీ చేశారు. తదుపరి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటర్ల నుంచి గణన పత్రాలను సకాలంలో స్వీకరించి, వాటి డిజిటలైజేషన్‌ను 100 శాతం పూర్తి చేయాలని బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) సూచించారు. నిర్దేశిత గడువులో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేసి, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ పట్టణంలో కొనసాగుతున్న ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఈ రోజు నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడీ శ్రీహరి రావు గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆశ్రా కాలనీ, ఇంద్రానగర్, ద్యాగవాడ, ప్రియదర్శిని నగర్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి, బూత్ లెవల్ అధికారులను (దీూాలు) అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఓటరు నమోదు కోసం వచ్చిన ప్రజలతో సుదీర్ఘంగా మాట్లాడి, నమోదు ప్రక్రియపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ ప్రక్రియలో బీఎల్‌వోలు (దీూాలు), బీఎల్ఏలు (దీూాలు) పరస్పర సమన్వయంతో పనిచేయాలని శ్రీహరి రావు సూచించారు. అదేవిధంగా, తమకు అందిన ప్రతి ఓటరు దరఖాస్తు (ఫారం) వివరాలను ఎన్నికల సంఘం నిర్దేశించిన విధి విధానాల ప్రకారం తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ విషయంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఆన్‌లైన్ ప్రక్రియలో ఖచ్చితత్వం పాటిస్తూ ప్రతి దరఖాస్తును సకాలంలో నమోదు చేయాలని కోరారు. చిన్నపాటి పొరపాటు వల్ల కూడా అర్హులైన ఓటర్లు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రవోతు రాజేందర్, వెంగ్వపేట రమేష్, కొట్టే శేఖర్, నాంపల్లి కిరణ్, పరిమండల్ అన్వార్, పుదారి శివ, ప్రశాంత్, గాయిదపల్లి సంతోష్, సర్పంచ్ వసంత్, దిల్వార్‌పూర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు సవరణ ప్రక్రియలో మొద్దులగూడెం టాప్..

**దమ్మపేట, జూలై 24(నినాదం):**
ఓటరు సవరణ ప్రక్రియ సర్ లో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోనే మొట్టమొదటిగా 100 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియను అత్యంత వేగంగా, విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను మొద్దులగూడెం 106 బూత్ లెవెల్ ఏజెంట్ బిఎల్ఏ స్వర్ణాల శ్రీనివాసరావును స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఓటరు జాబితా నమోదు, మార్పులు, చేర్పుల సవరణ కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్న తరుణంలో, సాంకేతికతను జోడించి డిజిటలైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడంలో శ్రీనివాసరావు చూపిన చొరవను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే




జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటరు జాబితాలో తప్పులు లేకుండా డిజిటలైజ్ చేయడం ఎంతో బాధ్యతతో కూడుకున్న పనని పేర్కొన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో శ్రీనివాసరావు నియోజకవర్గానికే ఆదర్శంగా నిలిచారని, మిగిలిన బూత్‌ల నిర్వాహకులు, ఏజెంట్లు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. సమర్థవంతంగా పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు పార్టీలో ఎల్లప్పుడూ సరైన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ స్థాయి ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాతా-శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి

**- మాతృ ఆరోగ్యం, పోషణ డా. శ్రీదేవి**

**కాటారం, జూలై 24(నినాదం):**
మాతృ ఆరోగ్యం పోషణ (పీఓ ఎంహెచ్ఎన్) అధికారి డా. శ్రీదేవి శుక్రవారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాతా-శిశు ఆరోగ్య సేవల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు అందుతున్న సేవలు, ఏఎన్‌సీ (గర్భధారణ ముందస్తు పరీక్షలు) నమోదు, వైద్య పరీక్షలు, పోషకాహార కార్యక్రమాల అమలుపై ఆరోగ్య సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. గర్భిణీలందరూ గర్భధారణ 12 వారాల్లోపు ఏఎన్‌సీ నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైరిస్క్ గర్భిణీలను ప్రారంభ దశలోనే గుర్తించి, ప్రత్యేక వైద్య పర్యవేక్షణ, అవసరమైన చికిత్స, సకాలంలో రిఫరల్ సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి గర్భిణీకి క్రమం తప్పకుండా ఏఎన్‌సీ పరీక్షలు, అవసరమైన ప్రయోగశాల పరీక్షలు నిర్వహించి, ఐరన్--ఫోలిక్ యాసిడ్ (ఐఎఫ్ఏ) మాత్రలు అందజేస్తూ వాటి వినియోగాన్ని పర్యవేక్షించాలని సూచించారు. అలాగే సమతుల్య పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఆరోగ్య కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొ న్నారు. గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, జ్వర లక్షణాలు ఉన్నవారికి వెంటనే పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని ఆదేశించారు. ప్రజల్లో వ్యాధుల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డా. మౌనిక, డా. హారిక, ల్యాబ్ టెక్నీషియన్ పుష్పలత, హెల్త్ విజిటర్ సరళ, సిబ్బంది నవీన్, మెర్సీ రాణి, ఇమ్మానుయేల్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు కాంపౌండ్ వాల్ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**అమరచింత, జూలై 24, (నినాదం):**
ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టుకు వెళ్లే రహదారి సిసి రోడ్డు, ఎంపీడీవో కార్యాలయ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను శుక్రవారం ఉదయం మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జై శిరీష, వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు, ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ రహమతుల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల పరిపాలనలో ఆత్మకూరు అభివృద్ధి ఉంటూ పడిందని ఆరోపించారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో ఈ రెండు పనులకు రూ,27 లక్షలు మంజూరైనట్లు వారు తెలిపారు. కాంపౌండ్ వాళ్ళు 450 ఫీట్లు, సీసీ రోడ్డు 15 ఫీట్లు 174 మీటర్ల పొడవున సిసి రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్, పట్టణ అధ్యక్షులు ఈర్లదిన్నె శ్రీనివాసులు, కౌన్సిలర్ లు కోట్ల తిరుపతి సద్దల తులసి వెంకట్ రాములు, దండు శ్రీనివాసులు ఆప్షన్ సభ్యులు సౌజన్య గంగాధర్, మనీ వర్ధన్ రెడ్డితో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ విద్యార్థుల కోసం బిఆర్ఎస్ నిరసన

**ఇల్లందు, జులై 24, (నినాదం ):**
ఢిల్లీలో విద్యార్థులపై జరిపిన పోలీసు చర్యను నిరసిస్తూ శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే బానోత్.హరిప్రియ నాయక్ ఆదేశానుసారం ఇల్లందు పట్టణంలోని జె.కె.కాలనీ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నీట్ విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి.సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ యువజన నాయకులు గిన్నారపు. రాజేష్ మాట్లాడుతూ, ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజ్ కి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం అమానుషమని అన్నారు. ఇది అప్రజాస్వామ్యమని రాజ్యాంగం కల్పించిన హక్కులను అణిచివేయడం తగదని అన్నారు. నీట్ వ్యవహారంపై తమ గళాన్ని వినిపిస్తున్న విద్యార్థులపై లాఠీలు టియర్ గ్యాస్ ప్రయోగించడం సిగ్గుచేటని



మండిపడ్డారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కును ఇచ్చిందని దానిని ఎవరూ లాక్కోలేరని,విద్యార్థులు యువత పైన కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యానికి వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు దేవిలాల్ నాయక్, 18 వ వార్డు కౌన్సిలర్ పాబోలు.స్వాతి కిరణ్, మాజీ కౌన్సిలర్స్ తోట. లలిత శారద, కటకం. పద్మావతి, మాజీ ఉపాధ్యక్షు రాలు నారాయణమ్మ,పట్టణ నాయకులు, చాంద్ పాష, ధనాల. వాసు,పాష, బాసాని రాములు, సైదులు,మద్ది మల్లేష్,రాయల శ్రీనివాస్, రఘువీరారెడ్డి,వార రమేష్, పాషా, సంజీవరావు, సాల్మన్, అద్దంకి రంజిత్, రాంబాబు,వీరస్వామి,యువజన నాయకులు సత్తాల.హరికృష్ణ, నీలం బిపిన్ నాయక్,రవికాంత్, మీర్జా బేగ్, శ్రీరామ్,కంకణాల.రాజేష్,మండల విభాగ నాయకులు తాండ్ర, నాగరాజు, చిన్నారి, పూదూరి లక్ష్మీనారాయణ,నాగేశ్వరరావు,. ప్రేమ్ కుమార్, వెంకటేశ్వర్లు,మహిళా విభాగం సులోచనా,యాకుబ్బీ, వాసం. లక్ష్మి, చింతల.పద్మ.నిమ్మల. పద్మ,కళ్యాణి, రాజకుమారి, స్వరూప, రాజమల్లమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాల్సిందే

**ములకలపల్లి లో విద్యా సంస్థల బంద్ విజయవంతం**

**ములకలపల్లి, జూలై 24(నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో నీట్ పేపర్ లీకేజ్ పై సమగ్ర విచారణ జరిపించి నీట్ పరీక్ష పేపర్ కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలి ప్రధాని నరేంద్రమోడీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ డిమాండ్ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యా శాఖ మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ డిమాండ్ చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ లో బాగంగా మండల కేంద్రము ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థల బంద్ విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ మాట్లాడారు... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ విద్యా రంగంలో పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. దేశ విద్యార్థులు ఎంతో ఆశయ, ఆకాంక్షలతో డాక్టర్లు అవ్వాలని ఆశయంతో నీట్ రాసిన నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ ను లీక్



చేసి విద్యార్థుల భవిష్యత్తు ను గందరగోళం చేసారని అన్నారు. నీట్ పేపర్ లికేజీ అయి రోజులు గడుస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం నేటికి నోరు మెదపకపోవడం సరైంది కాదన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేస్తాడా లేదా.. ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేస్తారా అనేది తేల్చాల్సిందేనని డిమాండ్ చేశారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంతవరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు. నీట్ పేపర్ పరీక్ష పేపర్ లీక్ అయి దేశ వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హత్మ హత్య చేసుకున్నారని హత్మ హత్యలు చెసుకున్న విద్యార్థుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అందుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వ అసమర్థ పాలన చూస్తే సిగ్గు గా ఉందని అన్నారు. ఎన్ టిఏను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని విద్యార్థులు, యువత పై జరిగిన దాడులను పారదర్శ కంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వీబిఎస్ఏ బిల్లు ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ పరిపాలనలో ఇప్పటికీ 152 సార్లు పరీక్ష పేపర్లు దేశ వ్యాప్తంగా లీక్ అయ్యిందని ఇంత దుర్మార్గమైన పరిపాలన ఎక్కడ ఉండ దని తెలిపారు. ఇది కేవలం అసమర్థతే కాదు దేశ విద్యార్థుల భవిష్యత్తు పై జరిగిన ఒక పెద్ద వ్యవస్థీకృత దాడి నిజంగా అత్యంత సిగ్గు చేటునని విమర్శించారు. విద్యార్థులపై పోలీసుల అక్రమ దాడులు తక్షణమే అపాకపోతే దేశ యువత ఢీల్లీ నడి బొడ్డున కదం తొక్కుతా రని అన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేస్తాడా లేదా ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేస్తారా తెల్చుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగచైతన్య, సంజయ్, శేఖర్, శరత్ కుమార్, గోపిక, అక్షర, ఏఐఎస్ఎఫ్ నాయకులు నిఖిల్ తేజ,శ్రీ హర్ష, అఖిల్, చిన్ని, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



## తాండ్ర వినోద్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు బిజెపి శ్రేణులు..

**పాలేరు జూలై 24( నినాదం)**
భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో మరియు పైనంపల్లి గ్రామం లో బీజేపీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం పార్లమెంట్ కు పోటీచేసిన అభ్యర్థి గౌరవనీయులు శ్రీ తాండ్ర వినోద్ రావు గారి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది,అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో ఫ్రూట్స్ పంచడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ,సమర్ధవంత నాయకులు, నిరంత్ర ప్రజా సేవకులు, స్నేహశీలి, విద్యావంతులు నిస్వార్ధ నాయకులు, సేవా దృపకదం గల నాయకులు వినోద్ రావు వారు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఉన్నంత పదవు లు అధిరోహించాలని వారి సేవ ఖమ్మం జిల్లా ప్రజలకు మరియు బీజేపీ పార్టీ అవసరం అని అన్నారు, వారి జన్మదినం చేసుకోవడం అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు షేక్ షర్ఫుద్దీన్, సూరెపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినూద్దీన్, జెల్లా సురేష్, కాళంగి వెంకటేశ్వర్లు, కందరబోయిన గోపి, పిట్టల సూరిబాబు,ఎలిగేటి గిరి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల యూనిఫామ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

**కలెక్టర్లతో సీఎస్ సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్**


**ములుగు ప్రతినిధి, జూలై 25 (నినాదం):**
స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పనులను సకాలంలో పూర్తి చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యూనిఫామ్ పనుల పురోగతి, పంపిణీకి అవసరమైన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కాలానుగుణ పరిస్థితులు, వర్షాలు, వ్యవసాయ పరిస్థితులు, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సేవలపై కూడా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థ రెడ్డి, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, అదనపు డీఆర్‌డీఓ రవీందర్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, డి.ఎం.హెచ్.ఓ గోపాల్ రావు, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ బిక్షపతి, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పలనాయుడు, డి.డబ్ల్యూ.ఓ ప్రేమ లత, ఆర్.డబ్ల్యూ.ఎస్ డి.ఈ సునీత, ఏపీడీవో శివకృష్ణతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.







# మిన్నంటిన కేటీఆర్ బర్త్‌డే సంబరాలు!



**మంచిర్యాల, జూలై 24 (నినాదం):**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి శ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నస్పూర్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బన్న ఆధ్వర్యంలో నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీసీసీ కార్నర్ వద్ద కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణ, పట్టణాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమని పేర్కొన్నారు. ప్రజలకు మరింత సేవ చేసేలా ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పార్టీ శ్రేణులు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ ఐక్యత, బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నస్పూర్ పట్టణ కార్యదర్శి మెరుగు పవన్ కుమార్, 4వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వంగ తిరుపతి, పూధర్ కుమార్, 6వ డివిజన్ ఇంచార్జి రఫీక్ ఖాన్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా**

**దమ్మపేట :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఐటీ, మున్సిపల్ శాఖల మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు దమ్మపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణుల శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్‌ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ ముక్కలను స్వయంగా నాయకులకు తినిపించి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. కేటీఆర్ లాంటి డైనమిక్ లీడర్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్షించారు. ఈ క్రమంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు సోయం రాజబాబును స్మరించుకుంటూ 2 నిముషాలు మౌనం పాటించారు. కేవలం హంగామాకే పరిమితం కాకుండా, కేటీఆర్ పిలుపు మేరకు ఈ పుట్టినరోజును పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. వేడుకల అనంతరం మెచ్చా నాగేశ్వరరావు నేతలతో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సేవా దృక్పథంతో రోగులకు, వారి సహాయకులకు ఫ్రూట్స్ (పండ్లను) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దొడ్డ రమేష్, దారా యుగంధర్, రావుల శ్రీను, అంకత ఉమా మహేశ్వరరావు, దేవరాలపల్లి అజయ్ కుమార్, జలగం వాసుబాబు, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీను, మాజీ ఎంపీపీ సున్నం లలిత, కొమరం సుశీల, తోగర్త అనిత, గాజుబోయిన యేసు బాబు, పెద్దగొల్లగూడెం సర్పంచ్ యాట్ల రాం దాస్, ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ మొగిలి కృష్ణ, వార్డు సభ్యులు దారా రాము, బుడే, కాసిని శ్రీను, రెడ్డిమల్ల నాగయ్య, యలమంచి చంద్రశేఖర్, దండాబత్తుల కాంతారావు, మద్దెల పుల్లారావు, పాశం ప్రసాద్, వల్లేపు నాగేశ్వరరావు, మండవ సత్య, మొరంపూడి జయ ప్రసాద్, కందుకూరి రాంబాబు, నరేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పలకల పంపిణీ**

**వికారాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చిట్టిగిద గ్రామంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు విద్యార్థులకు పరీక్షల సందర్భంగా ఉపయోగపడే ఎగ్జామ్ ప్యాడ్లు, పలకలను బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కేటీఆర్ చూపిన అభివృద్ధి, సేవా స్ఫూర్తిని ప్రతి కార్యకర్త ఆచరణలో చూపాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుకు చేయూతనివ్వడం ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని పేర్కొన్నారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం ద్వారానే ప్రజల అభిమానాన్ని పొందవచ్చని వారు అన్నారు. గ్రామ ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై, విద్య, సామాజిక సేవ, యువత సంక్షేమం వంటి అంశాల్లో ముందుండి సేవలందిస్తూ ఆదర్శ నాయకుడిగా గుర్తింపు పొందుతున్నారని పలువురు గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు ప్రశంసించారు. అలాగే పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తూ కార్యకర్తలకు నిరంతరం మార్గదర్శకంగా నిలువలనీ తెలిపారు. విద్యార్థులు కూడా ఈ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పరీక్షల సమయంలో ఉపయోగపడే సామగ్రిని అందించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్, శాంతి కుమార్, ఎల్.టి. గౌస్, శేఖర్, రాంచందర్, అనంతయ్య, నవీన్, ఆసిఫ్, ఇబ్రహీం, సందీప్, రాము, ప్రభాకర్, మల్లేశం, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

**కాటారం పీహెచ్‌సీకి కుర్చీల బహుకరణ...**

**కాటారం :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా కాటారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులు, వారి సహాయకుల సౌకర్యార్థం కుర్చీలను కాటారం బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాటారం పీహెచ్‌సీలో రోజురోజుకు ఔట్‌పేషెంట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో కుర్చీలను అందజేసినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సూచించిన "సంబరాలు వద్దు -- సేవనే ముద్దు" అనే స్ఫూర్తితో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పంతకాని సడవలి, ఊర వెంకటేశ్వరరావు, తోట జనార్ధన్, కొండ గొర్ల వెంకట స్వామి, లక్ష్మీ చౌదరి, మంతెన అర్చనతో పాటు జక్కు శ్రవణ్, మానేం రాజబాబు, జాడి శ్రీశైలం, ఊరకొండ లింగ య్య, ఆత్కూరి బాలరాజు, కామెడీ ప్రమోద్, గాజుల విక్రం, మంతెన చిరంజీవి, మంతెన టోనీ, సకినాల ప్రశాంత్, ఉప్పు సంతోష్, రామిల్ల రాజు, కొండపర్తి రవి, తూటి మనోహర్, సంగటి రమణరెడ్డి, మొరహరి చారి, వంగల రాజేంద్ర చారి, జాగరి మహేష్, పూత సంతోష్, రత్న రమేష్, జిముడ వంశీ, అంబటి సాగర్, పైడాకుల మహేందర్, శ్రీరాముల రజనీకాంత్, తోట సంపత్, మంతెన శ్రావణ్, కొలుగూరి సంతోష్, జంజర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**బర్త్‌డే సందర్భంగా వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు**

**ములుగు ప్రతినిధి :** భారత రాష్ట్ర సమితి పని చేసే అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని మంగపేట మండలంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో మంగపేట మండలంలోని కస్తూరిబా వృద్ధాశ్రమంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమాజ సేవే నిజమైన రాజకీయాల లక్ష్యమనే భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా కుడుముల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, కేటీఆర్ ప్రజాసేవకు, యువత అభ్యున్నతికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న నాయకుడని అన్నారు. ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. "సేవే పరమో ధర్మః" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కోరం సంతోష్, మల్లూర్ దేవస్థాన మాజీ అధ్యక్షులు నూతిలకంటి ముకుందం, పార్టీ నాయకులు ఆనందం, మాటూరి ఏడుకొండలు, కొమరం బాలకృష్ణ, యువ నాయకులు ముప్పారాపు సందీప్, నాగవెంకట కృష్ణ, కేక్కం జగదీష్, సుంకోజు ప్రశాంత్, మూగల రాము, గణేష్, జాడి కృష్ణ, దేవా, గౌరి శంకర్, మహ్మద్ అజ్జు, శివ సోహెల్, ముజాహిన్, ఎం గోపి, సి.హెచ్ ప్రవీణ్, మండల మాజీ సాంఘిక మాధ్యమాల బాధ్యులు గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లందు :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే బానోత్.హరిప్రియ నాయక్ ఆదేశానుసారం ఇల్లందు నియోజకవర్గ కార్యాలయం నందు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిట్ విద్యార్థుల సమస్యను దృష్టిలో పెట్టుకొని వేడుకలను అట్టహాసం చేయకుండా సాదాసీదాగా నిర్వహించాలని వేడుకలకు దూరంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు దేవిలాల్ నాయక్, 18 వ వార్డు కౌన్సిలర్ పాబోలు.స్వాతి కిరణ్, మాజీ కౌన్సిలర్స్ తోట. లలిత శారద,కటకం.పద్మావతి, మాజీ ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ,పట్టణ నాయకులు,చాంద్ పాష, ధనాల. వాసు, పాష, బానొని రాములు, సైదులు,మద్ది మల్లేష్, రాయల శ్రీనివాస్, రఘువీరారెడ్డి,వార రమేష్, పాషా, సంజీవరావు, సాల్మన్, అద్దంకి రంజిత్, రాంబాబు, వీరస్వామి, యువజన నాయకులు సత్తాల. హరికృష్ణ, నీలం బిపిన్ నాయక్,రవికాంత్, మీర్జా బేగ్, శ్రీరామ్, కంకణాల. రాజేష్,మండల విభాగ నాయకులు తాండ్ర, నాగరాజు, చిన్నారి,పూదూరి లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు,. ప్రేమ్ కుమార్,. వెంకటేశ్వర్లు,మహిళా విభాగం సులోచనా, యాకుబ్బి, వాసం. లక్ష్మి, చింతల.పద్మ.నిమ్మల. పద్మ,కళ్యాణి, రాజకుమారి, స్వరూప, రాజమల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.




## బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థులకు ఉచిత సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్‌కు దళిత సంఘాల విజ్ఞప్తి.



**నల్లబెల్లి,జూలై 24 (నినాదం):**
నల్లబెల్లి మండల కేంద్రంలోని స్థానిక సబ్ పోస్టాఫీస్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా విజ్ఞాపన పత్రాన్ని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక, ఎంఆర్పీఎస్ నాయకులు పంపించారు.ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి, సామాజిక ఉద్యమ నేత బట్టు సాంబయ్య, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు దళితరత్న గ్రహీత పరికరత్నం మాదిగ మాట్లాడుతూ.. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటి నుంచి నాలుగో తరగతి వరకు డే స్కాలర్స్, ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖలు, ఐటీడీఏ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో ఎంపికైన బెస్ట్ అవైలబుల్ స్కీమ్ (బి ఏ ఎస్) విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రొసీడింగ్స్ ప్రకారం బెల్టులు, టైలు, షూస్, యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర అవసరమైన సామగ్రిని ఆయా ప్రైవేట్ పాఠశాలలే అందించాల్సి ఉందన్నారు.అయితే ప్రభుత్వ నిబంధనలను పక్కనబెట్టి కొన్ని ప్రైవేట్ పాఠశాలలయాజమాన్యాలు ఈ సామగ్రి కోసం విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. దీంతో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అన్ని ప్రైవేట్ పాఠశాలలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ఎంపికైన విద్యార్థులకు ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేలా, తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్, రవీందర్, మధు, రాజేందర్, స్థానిక ఎస్పీఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

### కాంగ్రెస్ వైఖరికి బీజేపీ నిరసన

**నల్లబెల్లి,జూలై 24 (నినాదం):**
కాంగ్రెస్ పార్టీ కుట్ర రాజకీయాలకు నిరసనగా నల్లబెల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లబెల్లి క్రాస్‌రోడ్డు వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ మాట్లాడుతూ..విద్యార్థులు, యువత భవిష్యత్తును రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు. నీట్ అంశంపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రజా సమస్యలపై సభలో చర్చించకుండా రోడ్లపై నిరసనల పేరుతో రాజకీయాలు చేయడం బాధ్యతారాహిత్యమని ఆరోపించారు.కాంగ్రెస్ పాలనలో పలు నియామక, ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలు చోటుచేసుకున్నాయని, అప్పుడు విద్యార్థుల భవిష్యత్తుపై స్పందించని నాయకులు ఇప్పుడు నీట్ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తున్నారనివిమర్శించారు. దేశ వ్యతిరేక భావజాలాన్ని ప్రోత్సహించే శక్తులతో కాంగ్రెస్ కలిసి దేశంలో అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దేశ ప్రయోజనాల పరిరక్షణలో భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, సింగిరెడ్డి యాదగిరి, భూక్యా మైభూ, మండల కార్యదర్శి ఓదెల అశోక్, యువమోర్చా నాయకులు సుధాగాని ప్రమోద్, తిమ్మాపురం శివ, ఓబీసీ మోర్చా నాయకుడు ములుక రాజేష్, ఎస్టీ మోర్చా నాయకులు బానోతు వీరన్న, జన్ను మధు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# రాహుల్ గాంధీ అరెస్టుపై కాంగ్రెస్ ఆందోళన

### నల్లబెల్లిలో మోదీ దిష్టిబొమ్మ శవయాత్ర.. రుద్రగూడెంలో ధర్నా.



**నల్లబెల్లి,జూలై 24 (నినాదం):**
లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రుద్రగూడెం బస్టాండ్ ఆవరణలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపడుతున్న శాంతియుత ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన నిరసనకు మద్దతు తెలిపిన రాహుల్ గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పేపర్ లీకేజీ వంటి అంశాలపై సమాధానం చెప్పకుండా, ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ ప్రతిపక్షాల గొంతును వినాలని, విద్యార్థుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ అరెస్టును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణతోనే ప్రమాదాల నివారణ

### నల్లబెల్లి, దుగ్గొండి గీత కార్మికులకు 'కాటమయ్య రక్షణ కవచం' కిట్లపై అవగాహన.



**నల్లబెల్లి,జూలై 24 (నినాదం):**
గీత కార్మికులు తాటి, ఈత చెట్లను ఎక్కే సమయంలో ఎదురయ్యే ప్రమాదాల నుంచి రక్షణ పొందేందుకు ప్రభుత్వం అందిస్తున్న భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని గౌడ జనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి మండల కేంద్రంలోని రేణుక-ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో బీసీ కార్పొరేషన్, అబ్కారీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నల్లబెల్లి, దుగ్గొండి మండలాలకు చెందిన గీత కార్మికులకు 'కాటమయ్య రక్షణ కవచం' (సేఫ్టీ కిట్లు) వినియోగంపై శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ, గీత కార్మికుల ప్రాణ రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమాలు, రక్షణ కవచం కిట్లను అందిస్తోందన్నారు. చెట్లు ఎక్కే సమయంలో భద్రతా పరికరాలను సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి గీత కార్మికుడు సద్వినియోగం చేసుకొని తమ ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. శిక్షణలో నిపుణులు కిట్ల వినియోగ విధానం, చెట్లను సురక్షితంగా ఎక్కే పద్ధతులు, ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన భద్రతా నియమాలను ప్రదర్శనతో వివరించారు. గీత వృత్తిలో భద్రతా ప్రమాణాలపై కార్మికులకు అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కందాల శంకరయ్య గౌడ్, అబ్కారీ శాఖ సీఐ నరేష్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి భాస్కర్, మోకుదెబ్బ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి కందుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల దేవేందర్ గౌడ్, దుగ్గొండి, నాగరాజుపల్లి గౌడ సంఘాల అధ్యక్షులు గైని భాస్కర్ గౌడ్, ఊటుకూరి రమేష్ గౌడ్, జక్కి రాములు గౌడ్, ముత్యాల సాంబయ్య గౌడ్, చుక్క సాంబయ్య గౌడ్, అంబాల సదయ్య గౌడ్, బోడిగె రమేష్ గౌడ్, ఊటుకూరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## పరిశుభ్రమైన పరిసరాలే సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట

### - మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్

**పెబ్బేరు, జూలై 24(నినాదం):**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 5వ వార్డులో నిర్వహించిన 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, స్థానిక కౌన్సిలర్ భాగ్యలక్ష్మి శివతో కలిసి ఇంటింటికీ వెళ్లి పారిశుధ్యంపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... వర్షాకాలంలో పరిసరాల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వేగంగా వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి కుటుంబం తమ ఇల్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి తొట్లు, డ్రమ్ములు, కూలర్లలో నిల్వ ఉన్న నీటిని ప్రతి శుక్రవారం తప్పనిసరిగా మార్చాలని సూచించారు. 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమాన్ని ప్రజలందరూ అలవాటుగా పాటిస్తే దోమల వ్యాప్తిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, పారిశుధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలను మరింత వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు వైద్యురాలు డాక్టర్ సుధారాణి, వార్డు అధికారి ప్రీతి, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



శనివారం । తెలంగాణ
25 జూలై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## ఆర్థిక సాయం అందించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మ వెంకన్న**

**మునుగోడు, జులై 24 (నినాదం)**

మునుగోడు నియోజకవర్గం,చండూరు మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన కల్లెట్ల నరసింహా అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా తక్షణ ఖర్చుల నిమిత్తం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మరియు 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మా వెంకన్న , కలిసి 10,000 రూ॥ ఆర్థిక సాయం చేశారు. వీరితోపాటు వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, వార్డు కౌన్సిలర్లు కటకం రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె ఖలీల్,మోగుదాల వెంకన్న, షరీఫ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సరికొండ వెంకన్న, పున్న సైదులు, కన్నబోయిన నాగరాజు, గజ్జల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధల మధ్య శ్రీకృష్ణ కాలచక్రం విశ్వశాంతి మహాయాగం

- చండీ హోమంలో పాల్గొన్న వైశ్య సంఘం నాయకులు రమేష్ బాబు

**కల్వకుర్తి జులై 24 (నినాదం)**

కల్వకుర్తిలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళ శాసనాల మేరకు నిర్వహిస్తున్న ఆయుధ చండీ, అతిరుద్ర మహాయాగంలో భాగంగా పలు విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు విశేష చండీ హోమం మరియు నక్షత్ర శుక్ర గ్రహ హోమము లో బక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది అని నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు అన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు, హోమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. సాయంత్రం 5 గంటలకు కోటి కుంకుమ అర్చన లక్ష గాజుల అర్చన కోటి పుష్పార్చన వెండి పుష్పార్చన లో భక్తులు పాల్గొని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని విశ్వశాంతి, లోకక్షేమం, కుటుంబ సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. ఈ మహాయాగ మహోత్సవాలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్,ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ, పాపి శెట్టి శ్రీనివాసులు,గోవింద కృష్ణయ్య, మనోహర్, రామస్వామి, దారమోని గణేష్,సురేష్, సంతోష్,మధు, ఆర్య వైశ్య సంఘం నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పల్లెల సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**భిక్కనూరు, జులై 24 (నినాదం):**

భిక్కనూరు మండలం భాగీరథిపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ పల్లెల్ల సంతోష్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు పల్లెల్ల సంతోష్ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పల్లెల్ల సంతోష్ ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్న నాయకులు, ఆయన మృతి పార్టీతో పాటు గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయం లో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## చారిత్రక రావిచెట్టును పరిరక్షించి రచ్చకట్ట పునర్నిర్మించాలి

**గద్వాల ప్రతినిధి జులై 24 (నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దతాండ్రపాడు గ్రామంలో సర్పంచ్ సుబ్బారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో గ్రామ చారిత్రక వారసత్వ పరిరక్షణ అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. గ్రామంలోని సుమారు 70 ఏళ్లకు పైబడిన చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం కలిగిన రావిచెట్టును పరిరక్షించాలని, చెట్టు చుట్టూ అక్రమంగా నిర్మించిన షాపులు, కాంపౌండ్ వాల్‌ను తొలగించి పూర్వ వైభవాన్ని ప్రతిబింబించే రచ్చకట్ట (కలిగేరి కట్ట/మీశాల కట్ట)ను పునర్నిర్మించాలని గ్రామస్తులు అధికారులను ఏకగ్రీవంగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంపీఓ, ఎస్ఐ, పంచాయతీ కార్యదర్శి, విఆర్వోలకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. అనంతరం అధికారుల సమక్షంలో గ్రామ ప్రజల సంతకాలను సేకరించి వారి ఏకాభిప్రాయాన్ని నమోదు చేశారు. రావిచెట్టు గ్రామ చరిత్రకు, సామాజిక ఐక్యతకు, పూర్వీకుల జ్ఞాపకాలకు ప్రతీకగా నిలిచిందని గ్రామస్తులు పేర్కొంటూ దానిని శాశ్వతంగా పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మైనర్ల చేతిలో ట్రాక్టర్ స్టీరింగ్

- నిబంధనలకు తూట్లు పొడుస్తున్న ఇసుక రవాణా
- నియంత్రణలో విఫలమవుతున్న వ్యవస్థ పై ప్రజల్లో ఆగ్రహం





**పెబ్బేరు జూలై 24 (నినాదం) :**

పెబ్బేరు పట్టణం, పరిసర ప్రాంతాల్లో ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల ఆగడాలకు అడ్డుకట్ట పడడం లేదు. నెంబర్ ప్లేట్లు లేకుండా యథేచ్ఛగా రోడ్లపై సంచరిస్తున్న ట్రాక్టర్లను మైనర్ బాలురే నడుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ అతివేగంగా దూసుకెళ్తున్న ఈ ట్రాక్టర్లు ప్రజల ప్రాణాలకు పెను ముప్పుగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ట్రాక్టర్ల కారణంగా వరుస ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోయినా, సంబంధిత అధికారుల్లో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడల్లా కొన్ని రోజులు తనిఖీలు నిర్వహించి, అనంతరం పరిస్థితిని యథాతథంగా వదిలేయడం వల్ల అక్రమాలు మరింత పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, పాఠశాలల సమీపంలో కూడా ట్రాక్టర్లు అత్యంత వేగంగా దూసుకెళు తుండటంతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు రోడ్డు దాటేందుకు భయపడే పరిస్థితి నెలకొంది. ట్రాక్టర్లకు, ట్రాలీలాకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం వల్ల ప్రమాదం జరిగినా వాటిని గుర్తించడం కష్టమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోటారు వాహన చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లకు వాహనాలు అప్పగించడం నేరమైనప్పటికీ, కొంతమంది యజమానులు నిబంధనలను పట్టించుకోకుండా మైనర్ బాలురతోనే ఇసుక రవాణా చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని ప్రజలు చెబుతున్నారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా, కఠిన చర్యలు కనిపించడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖలు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవాలని, మైనర్లతో వాహనాలు నడిపిస్తున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందస్తు చర్యలు తీసుకుని అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, నెంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లపై అతివేగంగా దూసుకెళ్లే వాహనాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. మరో ప్రాణం పోయిన తర్వాత చర్యలు కాదు. ఇప్పుడే కఠిన చర్యలు తీసుకోవాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- సల్వాజీ వెంకటరమణ
- తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) వైరా--మధిర డివిజన్ సర్వసభ్య సమావేశం



**వైరా జూలై 24 (నినాదం):**

నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) నిరంతరం కృషి చేస్తోందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సల్వాజీ వెంకటరమణ తెలిపారు. ఖమ్మం జిల్లా వైరాలోని కేవీకే ఆడిటోరియంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) ఆధ్వర్యంలో వైరా--మధిర డివిజన్ స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి సల్వాజీ వెంకటరమణతో పాటు యూనియన్ గౌరవ సలహాదారు తక్కెళ్లపల్లి శేషగిరిరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ, విద్యుత్ ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి అంకితభా వంతో పనిచేయాలని పిలుపుని చ్చారు.

ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సేవా సమస్యల పరిష్కారంలో యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. విధి నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధా న్యత ఇవ్వాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని ఉద్యోగులకు సూచించారు. అనంతరం వైరా, మధిర డివిజన్లకు నూతన కమిటీలను ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎస్. రాజరత్నం, ప్రధాన కార్యదర్శిగా వై. జార్జ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా టీ వెంకటేశ్వరరావు, అదనపు కార్యదర్శిగా వై వెంకట్రామిరెడ్డి, కోశాధికారిగా కే. శ్రీకాంత్, మధిర డివిజన్ కమిటీ అధ్యక్షునిగా కర్ల కంటి శ్రీనివాసరావు, కార్యదర్శిగా శాఖమూరి కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వినుకొండ కృష్ణ, అదనపు కార్యదర్శిగా వెంపటి దీపక్, కోశాధికారిగా పిడియాల నాగరాజు, కృష్ణ ప్రసాద్‌తో పాటు పలువురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి పూజా రమేష్ తో పాటు యూనియన్ నాయకులు, విద్యుత్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మణుగూరు ఓసి టు ఓపెన్ క్యాస్ట్ డిప్పు విషయంలో

# ముఖం చాటేసిన ఉపముఖ్యమంత్రి

**సింగరేణి అధికారిక యూనియన్ ఏఐటీయూసీ ఆరోపణ**




**మణుగూరు జూలై 24 (నినాదం):**

మణుగూరు సింగరేణి కాలరీస్ ఓసి టు గనిలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఓసి టు డిప్ మైన్స్ విషయంలో ముఖం చాటేసి కార్మికుల నుంచి వై తొలగినట్లు మణుగూరు సింగరేణి కాలరీస్ అధికారిక యూనియన్ ఏఐటీయూసీ నాయకులు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ నాయకులు రాంగోపాల్ మాట్లాడుతూ సింగరేణి ఓసి టు గని డిప్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వము మణుగూరు సింగరేణి కాలరీస్ సంస్థకు కార్మికులకు ,స్థానికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని రాంగోపాల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తి ఆందోళన చేశారు. ఓసి టు గనిలో పర్యటించిన ఉపముఖ్యమంత్రి కార్మికుల సమక్షంలో ఏర్పాటు చేసిన సభ మందిరానికి రాకుండా గనిలో నుంచే దొడ్డిదారిలో తప్పించుకోవడం కార్మిక ద్రోహం అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గని పై భాగంలో సమావేశాన్ని మందిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులు సమావేశాల్లో పాల్గొనకుండానే దొడ్డిదారిలో నుంచి వెళ్లిపోవడం దేనికి సంకేతం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సేవ్ మణుగూరు సేవ్ సింగరేణి అంటూ జెండాలు చేత భూమి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గని పై భాగంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశానికి రాకుండా గనిలో నుంచే దొడ్డిదారిలో వెళ్లిపోవడం ఈ మణుగూరు ప్రాంతానికి తీవ్ర ద్రోహం చేసినట్టేనని ఆయన ఆరోపించారు. ఓసి టు డిప్పును ప్రైవేటు కాంట్రాక్టులకు అప్పజెప్పి రాష్ట్ర ప్రభుత్వము సింగరేణి కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణిలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలు సమావేశాలు నిర్వహించిన సందర్భంలో, విషయం తెలుసుకున్న ఉపముఖ్యమంత్రి దొడ్డిదారిలో పారిపోవడం ఏంటని వారు విమర్శించారు. దొడ్డిదారిలో పారిపోయే నాయకులు మాటలు సింగరేణి కాలరీస్ లో కార్మికులు నమ్మేకాలం పోయిందని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి ఓసి టు డిప్పుతో మణుగూరు ప్రాంతంలో మరో 40 సంవత్సరాలు బొగ్గు ఉత్పత్తికి ఆటంకం లేకుండా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఇటువంటి గనిని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టి కార్మికులకు ద్రోహం చేస్తున్నట్లు వారు ఆరోపించారు.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి




**తొర్రూరు, నినాదం న్యూస్:**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మూడు అంచల ఉద్యమ కార్యచరణ భాగంగా మానుకోట జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆగస్టు 1వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలైన పిఆర్సి ని 51శాతంతో ప్రకటించాలని, పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, సిపిఎస్ ని రద్దుచేసి ఓపీఎస్ ను అమలు, 2003 డీఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయునులకు టైం స్కేల్ వర్తింపజేయాలని, ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు అందజేయాలని అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 2008 డీఎస్సీ ద్వారా కాంటాక్ట్ పద్ధతిలో నియామకమైన ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాలి బాలాజి మొదలగు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య పరిరక్షణ సభను విజయవంతం చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్**

**లక్ష్మీదేవిపల్లి, జూలై 24 (నినాదం):**

26వ తారీఖున జరగబోయే భద్రాది కొత్తగూడెం జిల్లా విస్తృతస్థాయి సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల పరుశురాములు, డబ్బేటా రమేష్ పాల్గొని మాట్లాడుతూ... కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ నందు 26 వ తారీకు రోజున నిర్వహిస్తున్న భద్రాది కొత్తగూడెం జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ నిర్మాణ సదస్సుకి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు, మానుకొండూరు శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ విచ్చేస్తున్నారని, జిల్లాలోని ప్రతి దళిత బిడ్డ ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి విస్తృతస్థాయి నిర్మాణ సదస్సుకి వెంకట నరసయ్యల రాష్ట్ర వైస్ చైర్మన్, కూసపాటి శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి, గడ్డం రాజశేఖర్ రాష్ట్ర వైస్ చైర్మన్, శేషం కిరణ్ రాష్ట్ర కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలి

**విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేసిన ఏఐఎస్ఎఫ్**

**వేములపల్లి, జులై 24(నినాదం):**

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జూలై 20న శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్‌ని ఖండిస్తూ, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్‌ను ఏఐఎస్ఎఫ్ మిర్యాలగూడ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యశ్వంత్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. టెట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీలు కేంద్ర విద్యాశాఖ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొంటూ, ఈ ఘటనల వల్ల తీవ్ర మనస్తాపానికి గురై పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులకు కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రఫీ, అనిల్, సంతోష్, మణి, సోహైల్‌తో పాటు మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 10వ తరగతిలో 100% ఫలితాలు సాధించాలి: విద్యా సంచాలకులు సోమిరెడ్డి

**రాజేంద్రనగర్, జులై 24 (నినాదం):**

ఈ విద్యాసంవత్సరం 10వ తరగతి విద్యార్థులలో 100% ఉత్తీర్ణత (రిజల్ట్) తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని విద్యా సంచాలకులు సోమిరెడ్డి విద్యాశాఖాధికారులను, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. స్థానిక బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ లో 14 మండలాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో విద్యా సంచాలకులు తెలిపిన వివరాలు: పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంపు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను (ఎన్రోల్మెంట్) గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. తల్లిదండ్రుల సమావేశాలు: ప్రతి నెలా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి, విద్యార్థుల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు వారికి వివరించాలి. గ్రంథాలయాలు ఒ రీడింగ్ కార్నర్లు: ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా లైబ్రరీ ఉండేలా చూడటంతో పాటు 'రీడింగ్ కార్నర్'లను ఏర్పాటు చేయాలి. దినపత్రికల్లో వచ్చే వార్తలు, కొత్త అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. ఉత్తమ మార్కులే లక్ష్యం: విద్యార్థులు 600 మార్కులకు గాను 600 మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే 100% ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు కే. వెంకటేశం, సునీల్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్లు భీమ్లా నాయక్, రవీందర్, గోవర్ధన్, లక్ష్మణమూర్తి, నరసింహులు, వివిధ మండలాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ఎస్వోలు, ఎంఐఎస్ రాఘవేందర్, సీఆర్పీ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా త్రాగునీటి అవసరాలకు గోదావరి జలాలు

- రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్
- ఎన్ఎస్పి కెనాలను పరిశీలిన చేసిన డిప్యూటీ సీఎం

**తల్లాడ,జూలై 24(నినాదం )**

రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కోకుండా ప్రజా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. తల్లాడ లో రెడ్డి గూడెం వద్ద ఎన్ఎస్పి కెనాల్ వద్ద పనుల పరిశీలించారు. ఏనుకూరు కెనాల్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు భద్రాచలం వద్ద సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తాగునీటి అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అందిస్తోందని ఆయన అన్నారు. రెండు రోజులుగా నీటిని తరలిస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం భట్టి శుక్రవారం సాయంత్రం ఏన్కూర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ రెడ్డిగూడెం వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం దిశానిర్దేశం చేశారు. ఏన్కూర్ రెగ్యులేటర్ వద్ద నాగార్జునసాగర్ (చీరా) కాలువలోకి సీతారామ ఎత్తిపోతల పథకం నీటి పంపిణీ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. సీతారామ ప్రాజెక్టు నుంచి సుమారు 1,500 క్యూసెక్కుల గోదావరి నీటిని ఏన్కూర్ రెగ్యులేటర్ వద్దకు తీసుకువచ్చి, అక్కడి నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పలు చెరువులకు, ప్రాజెక్టులకు నీటిని తరలింపు జరుగుతోంది. ఏన్కూర్ రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా దిగువ వైపునకు 1,000 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. ఈ నీరు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న లంకా సాగర్ ప్రాజెక్టు వరకు వెళుతుంది. రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పైభాగంలో ఉన్న ప్రాంతాలకు 500 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నారు. ఇందులో 250 క్యూసెక్కుల నీటిని వైరా రిజర్వాయర్‌కు మళ్లించడం జరుగుతోంది. మిగిలిన 250 క్యూసెక్కుల నీటిని పరిధిలోని చెరువులకు విడుదల చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు కాప సుధాకర్ మల్లారం సర్పంచ్ కటికి కిరణ్, రెడ్డిగూడెం కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి రవి,రెడ్డి గూడెం సర్పంచ్ తిరుమల రావు తల్లాడ, ఏనుకూరు ఎస్సైలు వెంకట క్రిష్ణ, నారబోయిన సంధ్య అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.